


www.voodayam.com

Estd :1999

# ఉదయం




బుధవారం, నవంబర్ 25 , 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 276 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal



## నూతన సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

**సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్) సోమవారం ప్రమాణం చేశారు. ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ పదవీకాలం ఆదివారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. దీంతో సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా రికార్డు సృష్టించారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు.**

**ఢిల్లీ :**

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిస్సార్ జిల్లా లో జన్మించారు. 1981లో డిగ్రీ పూర్తి చేశారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అదే సంవత్సరం హిస్సార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా సాధన ప్రారంభించారు. 1985లో పంజాబ్, హరి యాణా హైకోర్టుకు మారారు.2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందా రు. 2004 జనవరి 9న పంజాబ్, హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రెండు దశాబ్దాలుగా వివిధ ధర్మాసనాల్లో పని చేసిన జస్టిస్ సూర్య కాంత్ పలు కీలక తీర్పుల్లో భాగమయ్యారు.

# ఆయుధాలు వదిలేస్తాం

## ఫిబ్రవరి వరకు సమయమివ్వండి: మావోయిస్టుల లేఖ!

- భద్రత బలగాలు కార్యకలాపాలు నిలిపివేయాలి
- పీఎల్ జీఏ వారోత్సవాన్ని నిర్వహించబోం



**ఆయుధాలను వీడటంపై మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆ మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ (ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది.'**

**ఉదయం బ్యూరో, చర్ల :**

ఆయుధాలను వీడటంపై మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆ మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ (ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది."దేశం, ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను అంచనా వేస్తూ ఆయుధాలు త్యజించడం ద్వారా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని మేం సమర్థిస్తున్నాం. కేంద్ర కమిటీ సభ్యులు సతీశ్ దాదా, చంద్రన్న ఇటీవల ఈ నిర్ణయాన్ని సమర్థించారు. ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ సైతం తుపాకులను వదిలేయాలని భావిస్తోంది. అయితే మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు మాకు ఫిబ్రవరి 15 వరకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాం.ప్రజాస్వామ్య కేంద్రీకరణ సూత్రాలకు మా పార్టీ కట్టుబడి ఉన్నందున ఈ నిర్ణయాన్ని సమష్టిగా చేరుకునేందుకు మాకు కొంత సమయం పడుతుంది. మా సహచరులను సంప్రదించి పద్ధతి ప్రకారం వారికి ఈ సందేశాలు తెలియజేసేందుకు సమయం కావాలి. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. త్వరగా కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. భద్రతా బలగాలు తమ కార్యకలాపాలు నిలిపివేయాలి. పీఎల్‌జీఏ వారోత్సవాన్ని నిర్వహించబోం. మా అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తామని హామీ ఇస్తున్నాం"అని లేఖలో పేర్కొన్నారు.

# తెలుగుదేశంతోనే గుర్తింపు

## అధికారం ఉందని నిర్లక్ష్యం వద్దు : హోంమంత్రి అనిత



**ఉదయం, నక్కపల్లి:**

'తెలుగుదేశం పార్టీ ఉంటేనే నాయకులుగా మనలాంటి వారికి గుర్తింపు ఉంటుందని' హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలోని తన క్యాంపు కార్యాలయం వద్ద పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన వివిధ తెదేపా కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. తొలుత జిల్లా అధ్య క్షుడు తాతయ్యబాబుతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, పార్టీ జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ''గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదుర్కొన్న కార్యకర్తలు, నాయ కుల సమష్టి కృషితో ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారం వచ్చింది కదా అని ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు. పార్టీతోనే గుర్తింపు ఉంటుందన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు భాగస్వాములవ్వాలి

- డ్రగ్స్ వినియోగంపై ప్రభుత్వం కఠిన చర్యలు
- నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలి
- డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా పిలుపు




సైకిల్ ర్యాలీలో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, సీపీ రాజశేఖరబాబు, ఈగల్ చీఫ్ రవికృష్ణ, పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులు

**ఉదయం, విజయవాడ :**

మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడలోని అజిత్‌సింగ్‌నగర్ డాబా కొట్లు సెంటర్ నుంచి నున్న వరకు ఈగల్ విభాగం ఆధ్వర్యంలో 'డ్రగ్స్ వద్దు బ్రో – సైకిల్ తొక్కు బ్రో' నినాదంతో ర్యాలీ నిర్వహించారు. డీజీపీ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ఈగల్ వ్యవస్థను ఏర్పాటుచేసి, గంజాయి సాగును నియంత్రణలోకి తెచ్చిందని పేర్కొన్నారు. డ్రగ్స్‌పై ఏదైనా సమాచారం ఉంటే 1972 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్‌చేసి తెలియజేయాలని సూచించారు. ఈగల్ చీఫ్ ఐజీ రవికృష్ణ మాట్లాడుతూ ఆపరేషన్ చైతన్య, గరుడ, సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమాల ద్వారా గంజాయి, డ్రగ్స్‌ను అణచివేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 869 హాట్‌స్పాట్‌లు గుర్తించి, నిఘా పెంచినట్లు వివరించారు. 10 కి.మీ. సాగిన ఈ ర్యాలీలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ సీపీ ఎస్.వి.రాజశేఖరబాబు, కలెక్టర్ లక్ష్మీశ, డీసీపీ సరిత, రెడ్‌క్రాస్, రోటరీ క్లబ్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ సవరణ జరిగితేనే నిజమైన సామాజిక న్యాయం

టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణుడు



రిజర్వేషన్ల పరిమితి 50 శాతం దాటరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున బలహీన వర్గాల కోసం రాజ్యాంగ సవరణ జరగాలని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అన్నారు. అప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని చెప్పారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రాన్ని కోరాలని విజ్ఞప్తి చేశారు. అసమానతలను తగ్గించడానికి ప్రభుత్వాలు విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇవి మానవ వనరులను అభివృద్ధి చేసి, ఆర్థిక, విద్య, ఆరోగ్య అసమానతలను తగ్గిస్తాయన్నారు.

- అమరావతి



# మానవాళికి అందుబాటులోకి రావాలి

## భద్రతా మండలి సంస్కరణలు తప్పనిసరి అవి ఎంతమాత్రం ఐచ్ఛికం కావు

## ఐబీఎస్ఏ నేతల సమావేశంలో మోదీ స్పష్టీకరణ

## అందరికీ అందుబాటులో నూతన సాంకేతికతలు.. జీ20 సదస్సులో భారత ప్రధాని

**జొహన్నెస్‌బర్గ్**

ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో సంస్కరణలు తీసుకురావడం ఇక ఎంతమాత్రం ఐచ్ఛికం (ఆప్షన్) కాదని, అది తప్పనిసరి అని భారత ప్రధాని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. కృత్రిమ మేధ సహా అధునాతన సాంకేతికతలు, నవ్యావిష్కరణలు ఆయా దేశాలకే పరిమితం కావడం సబబుకాదని.. అవి ప్రపంచ మానవాళికి అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో ఆదివారం జరిగిన జీ20 దేశాల శిఖరాగ్ర సదస్సులో ఆయన ప్రసంగించారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసాతో చర్చలు జరిపారు. భారత్– బ్రెజిల్– దక్షిణాఫ్రికా (ఐబీఎస్ఏ) నేతల శిఖరాగ్ర సదస్సునుద్దేశించి మాట్లాడారు. ఈ మూడింటిలో వివిధ అంశాలను ప్రస్తావించారు. మూడు దేశాల మధ్య భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడానికి జాతీయ భద్రతా సలహాదారుల (ఎన్ఎస్ఏ) స్థాయి సమావేశాన్ని వ్యవస్థాగతం చేయాలని చెప్పారు. మనది హృదయపూర్వక బంధం "ఉగ్రవాదంపై పోరాటంలో సమన్వయంతో ముందుకు సాగాలి. దీనిలో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు. మనిషి కేంద్రంగా జరిగే అభివృద్ధిలో సాంకేతికతకు కీలక పాత్ర ఉంది. భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా మధ్య యూపీఐ, కొవిన్ వంటి సాంకేతిక చొరవలను, సైబర్ భద్రతను పంచుకోవడానికి ఏర్పాటు చేయాలి. వాతావరణ మార్పుల్ని తట్టుకుని నిలిచే వ్యవసాయానికి కూడా ఐబీఎస్ఏ సహాయ హస్తం అందించాలి. ఐబీఎస్ఏ అనేది కేవలం మూడు దేశాల కూటమి కాదు.. మూడు ఖండాలను కలుపుతున్న ముఖ్యమైన వేదిక. ప్రజలు కేంద్రంగా నిలిచేలా విశ్వసనీయ, సురక్షిత ఏఐ నిబంధనల రూపకల్పనకు ఈ కూటమి తనవంతు చేయూత అందించగలదు. దక్షిణార్ధగోళ దేశాల గొంతును, ఆకాంక్షల్ని బలోపేతం చేయడానికి మనం హృదయపూర్వకంగా కట్టుబడి ఉన్నాం" అని మోదీ చెప్పారు. ఏఐ దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలని, డీప్‌ఫేక్, ఉగ్రచర్యలకు దానిని వాడుకోవడాన్ని నిలువరించాలని పిలుపునిచ్చారు. ఏఐని నేటి ఉద్యోగాలుగా కాకుండా రేపటి సామర్థ్యాలుగా చూడాలన్నారు. దేశాధినేతలతో చర్చలు జపాన్ ప్రధాని సనాయె తకాయిచి, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, కెనడా ప్రధాని మార్క్ కార్నే, జమైకా ప్రధాని ఆండ్రూ హెల్నెస్, నెదర్లాండ్స్ ప్రధాని డిక్ స్కోఫ్‌లతో మోదీ చర్చలు జరిపారు. రక్షణ రంగంలో సహకార విస్తృతి గురించి కార్నేతో చర్చించినట్లు ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు.

## నెల్లూరు మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం నోటీసు



**నెల్లూరు:**


నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతిపై కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఈ మేరకు జేసీ వెంకటేశ్వర్లుకు 40 మంది కార్పొరేటర్లు నోటీసు అందజేశారు.మేయర్ దంపతులు అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. వారి అవినీతితో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని చెబుతున్నారు. మేయర్ దంపతుల చేతివాటంతో దస్త్రాలు కదలడం లేదని వాపోతున్నారు. ఈమేరకు మంత్రి నారాయణకు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సోమవారం మేయర్‌పై అవిశ్వాస తీర్మా నం నోటీసు ఇచ్చారు. నాలుగేళ్ల క్రితం జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో నగరంలోని 54 డివిజన్లను వైకాపా కైవసం చేసుకుంది. సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాకు జిల్లాలో చావుదెబ్బ తగలడంతో మేయర్ తటస్థం గా ఉంటున్నారు. నగరాభివృద్ధిపై ఆమె దృష్టి పెట్టలేదన్న విమర్శలున్నాయి.

## ఏలూరులో లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించిన పవన్ కల్యాణ్



# పాక్ అణు శాస్త్రవేత్తను 'మృత్యు వ్యాపారి'తో పోల్చారు

- సీఐఏ మాజీ అధికారి సంచలన వ్యాఖ్యలు
- అణుశాస్త్రవేత్త వద్ద జీతగాళ్లుగా పాక్ జనరల్స్



**ఇస్లామాబాద్ :**

పాకిస్థాన్ అణు బాంబు పితామహుడిగా పేరొందిన అబ్దుల్ ఖాదిర్ ఖాన్ (ఏక్యూ ఖాన్) న్యూక్లియర్ స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను అమెరికా కొన్ని దశాబ్దాల కింద నిర్వీర్యం చేసింది. నాటి ఆపరేషన్‌లో కీలకంగా వ్యవహరించిన సీఐఏ మాజీ అధికారి జేమ్స్ లాలెర్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏక్యూ ఖాన్ అణు టెక్నాలజీని అమ్మకానికి పెట్టాడన్న జేమ్స్.. పాక్ అణు శాస్త్రవేత్తను 'మృత్యు వ్యాపారి'తో పోల్చారు. అంతేకాదు.. ఖాన్ వద్ద పాక్ జనరల్స్, ఆ దేశ నేతలు జీతగాళ్లుగా మారారని దుయ్యబట్టారు. అమెరికా నిఘా సంస్థ సీఐఏలోని అణువ్యాప్తి నిరోధక విభాగానికి అధిపతిగా పని చేసిన జేమ్స్ లాలెర్ జాతీయ మీడియా సంస్థ 'ఏఎన్ఐ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు బయటపెట్టారు. "పాకిస్థాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్‌లో ఏక్యూ ఖాన్ పనితీరును అమెరికా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉంది. అతడు కేవలం పాక్‌కు అణు సాంకేతికతను సమకూర్చుకుంటాడని అనుకున్నాం. కానీ, ఖాన్ స్మగ్లింగ్ కార్యకలాపాలను గుర్తించడానికి మాకు చాలా సమయం పట్టింది. అణు టెక్నాలజీని ఖాన్ విక్రయిస్తాడని మేం ఊహించలేకపోయాం. కేవలం సెంట్రిఫ్యూజ్ సాంకేతికతను మాత్రమే కాదు.. బాలిస్టిక్ క్షిపణుల డిజైన్, చైనీస్ అణుబాంబు బ్లూప్రింట్‌ను కూడా అతడు సప్లయ్ చేశాడు. అతడు ఇచ్చిన సాంకేతికతతోనే ఇరాన్ అణ్వాయుధాన్ని తయారు చేసుకొంది" అని సీఐఏ మాజీ అధికారి వెల్లడించారు.

## 28 న కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులకు శంకుస్థాపన

ముఖ్యఅతిథిగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రాక



## శ్రీశైలం భక్తులకు అలర్ట్

- నకిలీ వెబ్‌సైట్ల కలకలం

# రైతన్నా.. మీకోసం పంచసూత్రాలతో రైతులకు మేలు

- ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్
- ఘంటసాలలో రైతన్నా.. మీకోసం కార్యక్రమం ప్రారంభం
- పంచాయతీ వద్ద రైతులతో ముఖాముఖి
- కృషి విజ్ఞాన కేంద్రంలో రైతన్నా.. మీకోసం సభ
- ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల పరిశీలించిన రాష్ట్ర మంత్రి



ఘంటసాల నవంబర్24 (వుదయం ప్రతినిధి):రైతుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం నూతనంగా రైతన్నా.. మీకోసం పేరుతో పంచసూత్రాలు ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతన్నా.. మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు రాష్ట్రంలో తొలిసారిగా ఘంటసాల గ్రామంలో ప్రారంభించారు. సోమవారం ఘంటసాల వచ్చిన ఆయన గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రైతులతో ముఖాముఖి నిర్వహించి రైతన్నా.. మీకోసం కార్యక్రమ ప్రాముఖ్యత వివరించారు. రైతులతో వారి మొబైల్ ఫోన్లలో ఏపీ ఎయిమ్స్ యాప్ డౌన్లోడ్ చేయించి రైతన్నా.. మీకోసం నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పంచ సూత్రాలు రైతులకు వివరించారు. అనంతరం ఘంటసాలలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఏర్పాటుచేసిన రైతన్నా.. మీకోసం సభలో మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 64శాతం మంది ఆధారపడి ఉన్న వ్యవసాయ రంగం ప్రభుత్వానికి ఆదాయ వనరు కావటంతో ఈ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి ఉన్న 1,100 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం అభివృద్ధి పరంగా అనుకూలంగా ఉన్నప్పటికీ, తీరప్రాంత గ్రామాల్లో ప్రతి ఏటా ఎదురయ్యే ప్రకృతి విపత్తులతో రైతులకు నిత్యం నష్టం కలుగుతుందన్నారు. రైతులకు ఎదురయ్యే సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే ముఖ్య ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రైతన్నా.. మీకోసం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రధానంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ఇలా ఐదు అంశాల్లో ప్రభుత్వం బాధ్యత వహిస్తుందన్నారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం విస్తృత కృషి చేస్తుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్, అగ్రికల్చర్ రంగాలను విస్మరించి, వ్యవసాయాన్ని గాలికి వదిలి, రైతులను రోడ్డున పడేసిన జగన్ విమర్శలు చేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సమస్యలు ఇబ్బందులు అధిగమిస్తూ రైతు పక్షపాత విధానాలతో ముందుకు సాగుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఈ పదహారు నెలల్లో రైతులకు ఏ పంటకు నష్టం వచ్చినా తక్షణమే ఆదుకునేందుకు మార్క్ ఫెడ్ ద్వారా రూ.వెయ్యి కోట్లు ఖర్చు పెడితే, వైసీపీ ఐదేళ్లలో పెట్టిన ఖర్చు కేవలం రూ.900 కోట్లు మాత్రమే అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు రూ.500 కోట్లతో ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. స్వంత మీడియా ద్వారా కూటమి ప్రభుత్వంపై అబద్దపు ప్రచారాలు చేస్తున్న జగన్మోహనరెడ్డి దమ్ముంటే అసెంబ్లీకి రావాలని, వస్తే లెక్కలు అన్నీ చెబుతామని మంత్రి స్పష్టం చేశారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ పాలకులు ధాన్యం సొమ్ము ఆరు ఏడు నెలలకు కూడా ఇవ్వలేదని, ఐదేళ్ల చివరిలో రూ.1600 కోట్లు రైతులకు ధాన్యం సొమ్ము బకాయి పెడితే తమ కూటమి ప్రభుత్వంలో తీర్చామన్నారు. రైతులకు ధాన్యం సొమ్ము 48 గంటల్లో చెల్లించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. వైసిపి హయాంలో ఐదేళ్లు జల వనరుల శాఖ పూర్తిగా నిర్లక్ష్యానికి గురి కావటంతో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తూటికాడ, గుర్రపుడెక్క తొలగించామన్నారు. నియోజకవర్గంలోని అన్ని కాలువల లాకులకు నూతన గేట్లు ఏర్పాటు చేశామన్నారు. రైతులను ఆఫ్లైన్ ఆన్లైన్ పేరిట నానా ఇబ్బందులు పెట్టిన వైసీపీ పాలకులు ధాన్యం సొమ్ము సమయానికి చెల్లించకుండా నానా ఇబ్బంది పెట్టారన్నారు. ప్రకృతి విపత్తులతో ఇబ్బంది పడే తీరప్రాంత రైతులకు భరోసా ఇస్తూ, రైతులు ఎదుర్కొనే ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నంలో భాగంగా కూటమి ప్రభుత్వం రైతన్నా మీ కోసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం శుభ పరిణామం అన్నారు. రైతులు ఈ కార్యక్రమం ఉద్దేశాలు గమనించి, క్షేత్రస్థాయిలో రైతుల ఇళ్లకు వచ్చే సిబ్బందికి సహకరించి ప్రభుత్వం చేపట్టిన



ప్రయత్నాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఘంటసాలలో ఉన్న వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని, ప్రస్తుతం ఉన్న కళాశాల భవనానికి మరమ్మత్తులు చేయించాలని, నాగాయలంక మండలం భావదేవరపల్లి గ్రామంలో ఉన్న మత్స్య పాలిటెక్నిక్ ను కళాశాలగా అప్ గ్రేడ్ చేసి ఫాకల్టీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించారు. విద్యార్థులతో, సిబ్బందితో మాట్లాడి కళాశాల అభివృద్ధికి నూతన భవనాల నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ మంజూర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్లు తోట కనకదుర్గ, కొల్లూరి వెంకటేశ్వరరావు, దోనేపూడి సీతారామయ్య, కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధారాణి, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, టిడిపి మండల అధ్యక్షుడు తుమ్మల చౌదరి బాబు, డీసీ చైర్మన్ అయినంపూడి భాను ప్రకాష్, వైస్ చైర్మన్ పరిశే చలపతిరావు, వ్యవసాయ, అనుబంధ శాఖల జిల్లా, డివిజన్, మండల అధికారులు, సొసైటీ చైర్మన్లు, నియోజకవర్గంలోని ఆరు మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంకల్పానికి విరుద్ధంగా వల్లూరు సచివాలయం

- ♦ సమయపాలన లేక సేవలు దెబ్బతింటున్నాయి
- ♦ ప్రభుత్వ ముంగిట మంచి పేరు కానీ కొందరు సిబ్బంది వల్ల చెడ్డ పేరు
- ♦ డిజిటల్ అసిస్టెంట్ పై గతంలో హెచ్చరికలు వచ్చిన మార్పు లేదు
- ♦ విచారణ వద్దు తక్షణం సస్పెండ్ చేయాలి....గ్రామ ప్రజల డిమాండ్

వల్లూరు, నవంబర్ 24,(వుదయం ప్రతినిధి): ప్రజల వద్దకే పాలనను అందించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న సంకల్పంతో రాష్ట్ర సచివాలయ వ్యవస్థ ప్రజలకు దగ్గర చేస్తూ ప్రభుత్వం మంచి పేరు తెచ్చుకుంటున్న తరుణంలో, వల్లూరు సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ భాగ్యవతి ప్రవర్తనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వం పారదర్శక సేవలు అందించాలని ఎంత శ్రమిస్తున్నా, ఉన్నతాధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ కఠినం చేస్తున్నా, ఇక్కడ మాత్రం ఒక ఉద్యోగి ప్రవర్తన వల్ల ప్రభుత్వానికే చెడ్డపేరు వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ప్రజల ఆరోపణల ప్రకారం, డిజిటల్ అసిస్టెంట్ భాగ్యవతి సచివాలయానికి సమయానికి హాజరు కాకపోవడం, ప్రజలతో దురుసుగా మాట్లాడడం, ముఖ్యమైన పత్రాల కోసం గంటల తరబడి వేచి ఉన్నా కూడా పనులు చేయకపోవడం, నేను చేస్తేనే మీ పని జరుగుతుంది, ఇది మీ ఇల్లు కాదు, ఎవరికైనా చెప్పుకోండి, నాకు ఎలాంటి భయం లేదు అంటూ ప్రజలపై విరుచుకుపడే పరిస్థితులు తరచుగా వల్లూరు సచివాలయంలో జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు, ఇక ప్రజలకు అత్యవసరమైన ఇన్కమ్, కాస్ట్, రేషన్ వన్‌బి, స్టడీ సర్టిఫికెట్, ఎన్ఓసి వంటి సేవల కోసం సచివాలయంపై పూర్తిగా ఆధారపడాల్సి ఉంటున్నా, అక్కడ చేరుకున్న ప్రజలు ఒక రూపంలో అవమానానికి గురవుతున్నామంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఒక పత్రం కోసం కూలీలు, ప్రైవేట్ ఉద్యోగస్తులు రోజంతా పని మానుకుని వేచిచూడాల్సిన పరిస్థితి వచ్చిందని, రోజు వచ్చి రోజు చెప్పులు అరిగే వరకు తిరగాల్సిన దుస్థితి నెలకొన్నదని స్పష్టంగా చెబుతున్నారు, గ్రామస్థుల వాదన ప్రకారం ఇది ఒక్కరోజు సమస్య




కాదు, గతంలో కూడా రెండు మూడు సార్లు భాగ్యవతి ప్రవర్తనపై కంప్లైంట్లు మండల ఉన్నత అధికారులకు చేరాయని, అప్పుడు అధికారులే ఆమెను మందలించి, సరిగా పని చేయాలని హెచ్చరించారని, ఆమె కూడా క్షమాపణలు చెప్పినట్టు ప్రజలు పేర్కొంటున్నారు, అయితే హెచ్చరికల తర్వాత కూడా ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఇక విచారణలు, హెచ్చరికలు ఉపయోగం లేదని, నేరుగా చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా కోరుతున్నారు, ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు మన సీఎం గారు, మన ప్రభుత్వం ప్రజల కోసం ఇన్ని పథకాలు తెచ్చింది, ఉన్నతాధికారులు పర్యవేక్షణలో ఎంతో కఠినంగా వ్యవహరిస్తున్నారు, ప్రభుత్వం మంచి కోసం పని చేస్తోంది, కానీ సచివాలయంలో ఒకరి దురుసు ప్రవర్తన, ప్రజలను అవమానించే తీరు, పనులు ఆలస్యం చేయడం వంటివి ప్రభుత్వానికే చెడ్డపేరు తెస్తున్నాయి ఇది ఇక భరించలేము అంటూ, ఇంకా ప్రజలు మరో విషయం చెబుతున్నారు ఇలాంటి ప్రవర్తనకు సచివాలయంలో మరికొందరు సిబ్బందే సపోర్ట్ చేస్తున్నారు, అందుకే భాగ్యవతికి మరింత ధైర్యం వస్తోంది, ఈ వ్యవహారం వెంటనే ఆగాలంటే ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలి, తక్షణం సస్పెండ్ చేస్తేనే భవిష్యత్తులో ఇలాంటి తప్పులు మళ్లీ పునరావృతం కావు అంటూ ప్రజలు చెప్పుకొచ్చారు, మొత్తం మీద వల్లూరు ప్రజల ఏకగ్రీవ అభిప్రాయం ఒకటే ప్రభుత్వం ప్రజల కోసం శ్రమిస్తోంది, మంచి పేరు తెచ్చుకుంటోంది, కానీ కొంతమంది ఉద్యోగుల నిర్లక్ష్యం, అహంకారం, దురుసు ప్రవర్తన వల్ల ప్రజలకే ఇబ్బంది, ప్రభుత్వానికే చెడ్డపేరు వస్తోంది, అందుకే వెంటనే చర్యలు అవసరం డిజిటల్ అసిస్టెంట్ పై కఠినమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలంటూ ప్రజలు చెప్పుకొచ్చారు, ప్రజలు ఏవైనా పనుల పైన గవర్నమెంట్ ఆఫీసులు సచివాలయాలకు వెళితే గౌరవం ఇచ్చి కుర్చీ వేసి కూర్చోబెట్టి మీకు ఏం కావాలి మీ సమస్య ఏంటి మేము ఏం చేయాలి అంటూ అడిగి తెలుసుకుని ప్రజల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత ఉందంటూ ప్రభుత్వం చెప్పుకొస్తుంది కానీ వల్లూరు గ్రామ సచివాలయంలో ప్రభుత్వానికి విరుద్ధంగా ప్రజలకు సేవలు అందించమంటుంది ఒక ఉద్యోగి డిజిటల్ అసిస్టెంట్, ఈ డిజిటల్ అసిస్టెంట్ పైన చర్యలు తీసుకుంటే మరొక సాట మరొక సచివాలయంలో ఎక్కడైనా కూడా రాష్ట్రంలో ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు జరగకుండా పనిచేసేటట్లు అధికారులు ఉండేటట్లు ఈమె పైన చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు చెప్పుకొచ్చారు, ప్రజల వలన ప్రభుత్వం నుంచి జీతాలు అందుకుంటున్న ఇలాంటి సిబ్బంది పైన కఠినమైన చర్యలు తీసుకోవాలంటున్నారు వల్లూరు గ్రామ ప్రజలు, ఉన్నతాధికారులు డిజిటల్ అసిస్టెంట్ పైన ఏం చర్యలు తీసుకుంటారో చూడాలంటున్న గ్రామ ప్రజలు, ఉన్నతాధికారులు పట్టించుకోని ఇలాంటి వారిని సస్పెండ్ చేయాలంటూ కోరుతున్నారు.

## పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో క్రీడలు, ఆటలు, సాంస్కృతిక మరియు సాహిత్య పోటీలు ఘనంగా ప్రారంభం

పులివెందుల, నవంబర్ 24, (వుదయం ప్రతినిధి): పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటి దశ "అంతర కళాశాలల క్రీడలు, ఆటలు, సాంస్కృతిక మరియు సాహిత్య పోటీలు" నవంబరు 24 నుండి 26 వరకు మూడు రోజులపాటు జరిగే ఈ పోటీల కార్యక్రమం 24 సోమవారం ఘనంగా ప్రారంభమయ్యింది. ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19 కళాశాలల విద్యార్థి జట్లు పాల్గొన్నారు. బాస్కెట్ బాల్, వాలీ బాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ వంటి క్రీడలు కళాశాల క్రీడా మైదానాలలో నిర్వహిస్తున్నారు. తొలిరోజు వివిధ కళాశాలల విద్యార్థి జట్ల మధ్య జరిగిన ఈ క్రీడలు మరియు ఆటలు పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈ పోటీల నిర్వహణను అధ్యక్షులు డాక్టర్ జి. రామచంద్ర రావు, విద్యార్థి వ్యవహారాల డీన్, ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి, గౌరవ అతిథి అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ ఏ. మణి విచ్చేశారు. ప్రత్యేక అతిథిగా కడప జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ షేక్ గౌస్ భాషా




హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక-మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాక నాయకత్వ గుణాలు పెంపొందిస్తాయని, విశ్వవిద్యాలయ అభివృద్ధిలో క్రీడాకారుల పాత్ర కూడా ఉందని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి షేక్ గౌస్ భాషా మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం అవసరమైన క్రీడా సదుపాయాలను అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. సభాధ్యక్షులు విద్యార్థి వ్యవహారాల డీన్ జి. రామచంద్ర రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, సమర్థవంతంగా ఆడాలని అన్నారు. ఈ పోటీల సమన్వయాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, యూనివర్సిటీ క్రీడా పరిశీలకుడు డాక్టర్ రవికాంత్ రెడ్డి, కళాశాల పీడి డాక్టర్ రాజశేఖర్ నిర్వహిస్తున్నారు. అదనంగా అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 19 కళాశాలలకు చెందిన స్టూడెంట్ యాక్టివిటీ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, సహాయక సిబ్బంది హాజరయ్యారు.

## ముగిసిన 69వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ అండర్ 14 పోటీలు



పులివెందుల, నవంబర్ 24,(వుదయం ప్రతినిధి): పులివెందుల పట్టణంలోని 69వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో బాలుర విభాగంలో ప్రథమ స్థానం వైఎస్ఆర్ కడప జిల్లా జట్టు ద్వితీయ స్థానం ఈస్ట్ గోదావరి జిల్లా జట్టు తృతీయ స్థానం ప్రకాశం జిల్లా జట్టు సాధించాయి. బాలికల విభాగంలో ప్రథమ స్థానం వైఎస్ఆర్ కడప జిల్లా జట్టు, ద్వితీయ స్థానం ఈస్ట్ గోదావరి జిల్లా జట్టు, తృతీయ స్థానం విజయనగరం జిల్లా జట్టు సాధించాయి. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి పులివెందుల ఎంఈఓ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా డిఎస్ డి ఓ గౌస్ బాషా పులివెందుల ఎంఈఓ 2 రామానాయుడు వేముల ఎంఈఓ రామచంద్ర రెడ్డి టోర్నమెంట్ అబ్జర్వర్ రామకృష్ణ , రిటైర్డ్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు విజయ ప్రసాద్ రెడ్డి రిటైర్డ్ సీనియర్ ఉపాధ్యాయుడు మరియు మానవతా చైర్మన్ కొండారెడ్డి కడప జిల్లా కార్యదర్శి విక్టర్ పాల్గొన్నారు. గవర్నమెంట్ కు ఆర్థిక సహాయం అందించినటువంటి యంగ్ మెన్స్ లిటరరీ అండ్ కల్చరల్ క్లబ్, సరస్వతి విలాస మందిరం క్లబ్ వారికి స్కూల్ గేమ్స్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. చివరగా అబ్జర్వర్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న బాల,బాలికల జట్లను ప్రకటించారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం



తొండూరు, నవంబర్ 24, (వుదయం ప్రతినిధి): రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా తొండూరు మండలంలో 24 - 11- 2025నుండి 03- 12- 2025 వరకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తొండూరు మండలం స్పెషల్ ఆఫీసర్ జి సతీష్ రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా బూచుపల్లి గ్రామం నీ సందర్శించి ఈ సర్వేలో పాల్గొన్న సిబ్బందికి పలు సూచనలు చేస్తూ రైతు యొక్క సమస్యలను రైతు సేవ కేంద్రం సిబ్బందికి లేదా రైతన్న మీకోసం ప్రోగ్రాం లో ఉండే సచివాలయ సిబ్బందికి మీ యొక్క సమస్యలను చెప్పాలని రైతులకు తెలియజేశారు. అలాగే ఈ ప్రభుత్వం రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజుగా చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేపట్టింది 1. నీటి భద్రత 2. డిమాండ్ ఆధారిత పంటలు 3. అగ్రిటెక్ 4. ఫుడ్ ప్రాసెసింగ్ 5. ప్రభుత్వం నుండి మద్దతు ఇవే కాకుండా పాడి రైతులకు అండ మరియు పెట్టుబడులు పరిశ్రమలు ఈ అంశాల మీద రైతన్న మీకోసం ( సిబ్బంది) రైతులకు తెలియజేసి రైతుల నుండి సమస్యలను రికార్డ్ ఒక రికార్డు మైంటైన్ చేయాలని మండల వ్యవసాయ అధికారి కే రాజుగారు తెలియజేశారు ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్, డిప్యూటీ మండల అభివృద్ధి అధికారిని రమాదేవి మరియు ఏపీవో, వీఆర్వో, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, ఏపీ సియన్ ఎఫ్ సిబ్బంది, మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన కేశం రెడ్డి శివకుమార్ దంపతులు



పులివెందుల, నవంబర్ 24, (వుదయం ప్రతినిధి): పులివెందుల పట్టణంలోని మిట్ట మల్లేశ్వర స్వామి శివాలయంలో పార్నపల్లి రోడ్డు నందు ఉన్న లక్ష్మీ చెన్నకేశవ స్వామి పెయింట్ షాప్ కేశం రెడ్డి శివ కుమార్ రెడ్డి దంపతులు మధ్యాహ్నం బిక్ష అయ్యప్ప స్వామికి ఏర్పాటు చేశారు శివాలయంలోని అయ్యప్ప స్వామి గుడి దగ్గర గురు స్వామి టైలర్ శివారెడ్డి ఆధ్వర్యంలో శివకుమార్ రెడ్డి దంపతులను శాలువా తొ సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.

## రాష్ట్రంలో మళ్లీ రైతులకి మంచి రోజులు వచ్చాయి

- ♦ టిడిపి ఇన్‌ఛార్జ్ రితేష్ కుమార్ రెడ్డి
- ♦ ప్రభలవీడులో'అన్నదాత సుఖీభవ రైతన్న మీకోసంకార్యక్రమం



బి కోడూరు, నవంబర్ 24, (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో మళ్లీ రైతులకి మంచి రోజులు వచ్చాయిఅని టిడిపి ఇన్‌ఛార్జ్ రితేష్ కుమార్ రెడ్డి తెలిపారు. బద్వేల్ నియోజకవర్గంలోని బి.కోడూరు మండలం ప్రభలవీడు పంచాయతీ, ప్రభలవీడు గ్రామంలో అన్నదాత సుఖీభవ, రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా టిడిపి ఇన్‌ఛార్జ్ శ్రీ రితేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోనిఇంటింటికీ వెళ్లి రైతులను కలుసుకొని నేరుగా వారితో మాట్లాడి, అన్నదాత సుఖీభవ నిధులు సకాలంలో మంజూరయ్యాయ లేక ఏవైనా సాంకేతిక సమస్యలు కానీ పరిపాలన సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. రైతుల సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా చూస్తోంది అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో మళ్లీ రైతులకి మంచి రోజులు వచ్చాయి, అని రితేష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, బి.కోడూరు మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మండల సొసైటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, శేషారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి, రవీంద్రారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కడప, నవంబర్ 24, (వుదయం ప్రతినిధి): యు.పి.హెచ్.సి పాత కడప సచివాలయం మాసాపేట పరిధిలో గల హరిజనవాడలో ఫీవర్,లార్వా,షుగర్,బీపీ,లెప్రసీ సర్వేలో భాగంగా నీరు నిల్వలేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు.దోమలు వృద్ధిచెందకుండా వారానికి ఒకసారి నీరు నిల్వ ఉన్న తొట్లు, బానలు,కుండలు,ట్యాంకులు, కూలర్లు,ఫ్రిజ్ తదితరాల వాటిలో నీటిని తొలగించి అరబెట్టాలన్నారు.అలా చేయడం వలన గ్రుడ్డు లార్వా దశలోనే దోమలు వృద్ధిచెందకుండా అంటువ్యాదులైన డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లు ప్రభలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మోహన్,ఏఎన్ఎం ప్రసన్నకుమారి,ఆశా కార్యకర్త గుడిమె పుష్పలత,స్థానికులు జయరాజు,మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కర్మకాండల నిమిత్తం యాభైవేలరూపాయల నగదు దాతృత్వం



ఆత్మకూరు నవంబరు 24 (వుదయం ప్రతినిధి): ఆత్మకూరు పట్టణంలో శ్రీ నిత్యన్నదాత, శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆత్మకూరు పట్టణంలో ఐదు కుటుంబాలకు కర్మకాండలో దహన సంస్కారాల నిమిత్తం 50 వేల రూపాయలు అందజేసి ఆయన దాతృత్వం చాటుకున్నారు . ఆయన నగదు అందజేసిన వారిలో 01 వ వార్డు పరిధిలోని, మేకల సుబ్బరామయ్య, 71 సంవత్సరాలు. 01 వ వార్డు పరిధిలోని కరేటి అంకయ్య, 73 సంవత్సరాలు. 13 వ కొండా చిన్న కొండమ్మ , 70 సంవత్సరాలు. 22 వ వార్డు పరిధిలోని దావా పరంధామయ్య, 54 సంవత్సరాలు. 23 వ వార్డు పరిధిలోని నంబూరు లక్ష్మమ్మ, 62 సంవత్సరాలు ఇటీవల కాలంలో మృతి చెందారు. ఈ కుటుంబాలను ప్రత్యక్షంగా పరామర్శించిన నిత్యాన్నదాత, శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఒక్కొక్కరికి %=ం%.10,000/- వంతున మొత్తం %=ం%.50,000/- దాతృత్వం చేశారు. ఈ సందర్భంగా శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి మీ కుటుంబాలకు నేనెప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించాడు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈనాడు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎందరో మాలాంటి పేదవారి ఆకలిని తీరుస్తూ బస్టాండ్, నెల్లూరు పాలెం మరియు హాస్పిటల్ ఎదురుగా మంచినీరు మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తిని తీరుస్తూ ఈనాడు మా కుటుంబ సభ్యులు మరణిస్తే మాకు %=ం%.10000/- దాతృత్వం చేసిన నిత్యన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి గారికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆత్మకూరు పేద ప్రజల కష్టాలు తీర్చడానికి నేనున్నాను అంటూ మీరు మాకు అండగా నిలుస్తున్నారు మీలాంటి గొప్ప వ్యక్తి ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆ దేవుని ఆశీస్సులు మీకు, మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ టైక్వాండో అకాడమీ సెమినార్ లో పాల్గొన్న విద్యార్థులు

ప్రొద్దుటూరు, నవంబర్ 24, (వుదయం ప్రతినిధి): కడప జిల్లా ప్రొద్దుటూరు గాంధీ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ అటోనమస్ కళాశాల లో ఎస్వీ టైక్వాండో అకాడమీ గ్రాండ్ మాస్టర్ అలిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యములో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆఫ్ అటానమస్ కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ సహకారంతో కర్ణాటక నుండి వచ్చిన అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్, కుకివోన్ సభ్యుడు వి.నారాయణ స్వామి, తిరుపతి జిల్లా నుంచి వచ్చిన గ్రాండ్ మాస్టర్ ఎ.నారాయణమూర్తి ఎస్వీ టైక్వాండో అకాడమీ విద్యార్థులకి ప్రత్యేక టైక్వాండో రెఫరీ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్



మాస్టర్ అలిశెట్టి శ్రీనివాసులు, అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్ మరియు కుక్కివాన్ సభ్యుడు వి.నారాయణస్వామి, గ్రాండ్ మాస్టర్ ఎ.నారాయణమూర్తి, అరకటవేముల పృధ్వీ నారాయణ, పర్లపాడు గౌరీ శంకర్, అంతర్జాతీయ ఛాంపియన్లు బెన్హార్ వరప్రసాద్, కల్లూరు రుద్ర సేన రెడ్డి, టైక్వాండో విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుంటే సమ్మె చేస్తాం



కర్నూలు నవంబర్ 24 వుదయం న్యూస్ ప్రతినిధి :ఎమ్మిగనూరు మున్సిపల్ పారిశుద్ధ విభాగంలో పనిచేస్తున్నటువంటి ఒప్పంద కార్మికులు విధులు నిర్వహిస్తూ చనిపోయిన 13 మంది కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని నేడు కర్నూల్ లోని ప్రజా ఫిర్యాదుల వేదికలో జిల్లా కలెక్టర్ డాక్టర్ .సిరి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ము నెప్ప, నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరులో ఫారిసిద్ధ విభాగంలో పనిచేస్తూ చనిపోయిన 13 మంది కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రధాన డిమాండ్ల పరిష్కారం కొరకు ఏఐటియుసి, ఐఎఫ్టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు ఇచ్చి 10 రోజులుగా నిరసనలు, ఆందోళన లు,7 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వలేదని 15 రోజుల లోపు ఈ సమస్య పరిష్కారం చేయకపోతే కార్మిక కుటుంబాలకు మద్దతుగా మున్సిపల్ కార్మికులంతా విధులు బహిష్కరించి సమ్మె చేస్తామని వారు కలెక్టర్ తెలియజేశారు . గత 5 సంవత్సరాల నుండి మున్సిపల్ అధికారులు ఈ సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మె చేయవలసి వస్తుందని సమ్మె జరిగితే ఎమ్మిగనూరు ప్రజలకు తలెత్తేటువంటి అపరిశుభ్ర పరిస్థితులు వలన ప్రజలు కలిగేటువంటి ఇబ్బందులు వచ్చే రోగాలకు మున్సిపల్ అధికారులే బాధ్యత వహించాలని లేదంటే తక్షణమే మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని కార్మికులకు ఉద్యోగాలు ఇచ్చి ఈ సమస్యను పరిష్కరించి ఈ ఉద్యమాన్ని నిలిపివేయలని వారు కలెక్టర్ తెలియజేశారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రభుత్వం విరమించుకోవాలి

> ➤ వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్



చీరాల నవంబర్ 24( వుదయం పత్రికా ప్రతినిధి ): రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక రూరల్ మండలం (చీరాల నగర్) పాత చీరాల పంచాయతీ పరిధిలో కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వెంకటేష్ మాట్లాడారు. ప్రజలకు వైద్య సహాయం అందించే మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే నాణ్యమైన వైద్యం అందించలేమని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతామని చెప్పారు. కార్యక్రమాన్ని స్థానికంగా ఉన్నటువంటి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఏర్పాటు చేశారు. ఇదే సందర్భంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైసిపి కోటి సంతకాల కార్యక్రమం మరియు రచ్చబండ నిర్వహించడం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో వెంకటేష్ బాబు తోపాటు మండల పార్టీ అధ్యక్షుడు అద్దంకి రెడ్డి, రైతు విభాగం నాయకులు రమణారెడ్డి, నాయకులు అంకాల రెడ్డి, శ్రీనివాసరావు నియోజకవర్గ పరిధిలోని వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కమిటీ నియామకాల సన్నాహక సమావేశం

> ➤ సమావేశంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రొద్దుటూరు, నవంబర్ 24, (వుదయం ప్రతినిధి): ఎంపీ అవినాష్ రెడ్డి ఆదివారం పట్టణంలోని వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఇంటి వద్ద వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కమిటీ నియామకాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కడప జిల్లా ఎంపీ వై.యస్ అవినాష్ రెడ్డి విచ్చేశారు.

వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.గ్రామ వార్డు కమిటీల ఏర్పాటు గురించి జిల్లాలో ఏనియోజకవర్గానికి వెళ్లినా తాము పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తామని, కానీ ప్రొద్దుటూరు లో మాత్రం ఏ అవసరం లేదన్నారు. ఇక్కడ పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ముందుగానే దిశా నిర్దేశం చేశారని వివరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 90 వేలు దాటడం అభినందనీయమని ప్రశంసించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రామ, వార్డు కమిటీల ఏర్పాటు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. పార్టీ ఇన్ని రోజులు వైఎస్ఆర్ ఆశీస్సులు, జగన్ ప్రజా ఆదరణ, కార్యకర్తల కష్టం తోనే నిలబడిందని వివరించారు. కమిటీల ఏర్పాటు సన్నాహక సమావేశం తొలుత ప్రొద్దుటూరు లో జరగడం శుభపరిణామ మన్నారు. గ్రామ, వార్డు కమిటీలు, సబ్ కమిటీల ద్వారా ప్రతి వార్డు నుండి దాదాపు 100 మంది జగనన్న సైన్యంలో వుంటారని, వీరంతా కేవలం కరుడు గట్టిన వైసీపీ అభిమానులే అయి వుండాలని వివరించారు. ఈ కమిటీలలో వున్న సభ్యులకు గుర్తింపు, గౌరవం తో పాటు పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత, ప్రయోజనం వుంటుందని స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో దాదాపు 120 కమిటీల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. గతంలో సరైన వేదిక, సైన్యం లేక తాము చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోయామని, జగనన్న సైన్యం రాకతో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్ట వచ్చని తెలిపారు. జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ. వైసీపీ అధినేత జగన్ దేశంలోని అన్ని పార్టీలను పరిశీలించి వైసీపీ భవిష్యత్తు కోసం ఒక మోడల్ రూపొందించారని, దీని ద్వారా ప్రతి నియోజకవర్గంలో జగనన్న సైన్యం ఏర్పాటు కానుందని వివరించారు. ఈ సైన్యంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, అనంతరం సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ విజయం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. వైసీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ జగనన్న సైన్యంలో అధికంగా ప్రజా సమస్యలపై పోరాడే వారు, కేవలం 100 శాతం వైసీపీ అభిమానులే వుంటారని స్పష్టం చేశారు. సోషల్ మీడియా విభాగం వారు పటిష్టంగా కత్తికి రెండు వైపులా పదును వుండేలా సమస్యలపై స్పందించాలన్నారు. వైసీపీ గెలుపు కోసం వీరు అహర్నిశలు కృషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. 2024 ఎన్నికలలో ప్రొద్దుటూరు లో వైసీపీ కి దాదాపు 84000 ఓట్లు వచ్చాయని, ఓడిన చోటే గెలవాలని ఇందుకోసం ప్రస్తుత గ్రామ, వార్డు కమిటీల సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కమిటీలలో నియోజకవర్గం నుండి 10 నుండి 14 వేల మంది సభ్యులు వుంటారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో, భవిష్యత్తులో పార్టీ అధికారం లోకి రాగానే పార్టీ పదవులు వీరికే అందుతాయని వివరించారు. ప్రజాస్వామ్య యుతంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందుతామని తెలిపారు. జనవరి 15న ఈ కమిటీల సభ్యులకు ఐడీ కార్డులు అందిస్తామని, వారందరికీ తానున్న పెద్ద కొడుకులా తోడుంటానని తెలిపారు. ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ......

రాచమల్లు జగన్ ను ఒప్పించి చాలా అభివృద్ధి పనులు చేశారు అని అన్నారు. ఒక్క సారి వైయస్ రాజశేఖర్ రెడ్డిని గుర్తుకు చేసుకోండి అని అన్నారు. ప్రజలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి పథకాలు చాల అమలు చేశారు అంటూ తర్వాత జగన్ నవరత్నాలు తెచ్చి నెరవేర్చారు అని హర్షాన్ని వ్యక్తపరిచారు. చంద్రబాబు నాయుడు పథకాలు ఇస్తాము అని ఇవ్వకుండా మాట మీద నిలబడలేదు అని మండిపడ్డారు. ఏ ఒక్క పథకం అమలు చేయకుండా చేశాం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పుడు ఒక్క బటన్ నొక్కలేదు కూటమి ప్రభుత్వం నొక్కలేదు అని

మళ్ళీ టిడిపి ప్రభుత్వం రాదు అని ఇప్పుడు ఎక్కడ పడితే అక్కడ దోపిడి చేస్తున్నారు అని ధ్వజమెత్తారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం అధివృద్ధి రాచమల్లు చేశారు అని అన్నారు. సెంట్రల్ ఎగ్జిక్యూట్ మెంబర్ డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మన కోసం మన భవిష్యత్ కోసం మనం నిర్మించుకోవలసిన అవసరం తప్పకుండ ఉంది అన్నారు. ప్రతి గుండె లో జగన్ జగన్ అని గుండె లబ్ డబ్ లబ్ డబ్ వినిపిస్తుంది అన్నారు. కోరికలను నిజం చేసుకొనే విధంగా మనం ఉండాలి అని చంద్రబాబు నాయుడు దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృధి చేసిన పరిస్తితి లేదు అని అన్నారు. పనికిమాలిన పనులు తప్ప ఏమి లేవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సిఈసి మెంబర్ సుధీర్ రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గ అబ్జర్వర్ శ్రీనివాసుల రెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, ఎంపిపి శేఖర్ యాదవ్, జమ్మలమడుగు వైసీపీ ఇంచార్జ్ రామ సుబ్బారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్ ఛైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, సి.ఎస్. ఖాజామోహిద్దీన్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, మహిళా పట్టణ వైసీపీ అధ్యక్షురాలు దానమ్మ, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

◊ అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలి


◊ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, నవంబర్ 24,(వుదయం ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభాభవన్ సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా, రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.

# కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి కి బైపాస్ సర్జరీ

**- ఆరోగ్యం నిలకడగా ఉందని సమాచారం**



కావలి, నవంబర్ 24 (వుదయం ప్రతినిధి): కావలి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి హార్ట్ బైపాస్ సర్జరీ జరిగినట్లు వారి కార్యాలయం నుంచి సమాచారం అందింది. సోమవారం ఒక ప్రకటనలో కార్యకర్తలకు నాయకులకు మరియు అభిమానులకు అందరికీ సమాచారం తెలియజేస్తూ, ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోమవారం గుండెకు సంబంధించిన బైపాస్ సర్జరీ జరిగినది అని, ప్రస్తుతం ఆరోగ్యం స్థిరముగా ఉన్నదనీ, నా ఆరోగ్యం గురించి ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు అని తెలిపారు. వైద్యుల సలహా మేరకు రెండు రోజుల విశ్రాంతి తీసుకొనవలసి ఉన్నదని, విశ్రాంతి అనంతరం వెంటనే ప్రతి ఒక్కరిని వీడియో కాల్ ద్వారా పలకరిస్తాను అని, దయచేసి ఎవ్వరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు అని తెలియపరిచారు.

# సివిల్ పంచాయతీలో కిడ్నాపర్లుగా మారిన ప్రొద్దుటూరు పోలీసులు

> ➤ తనికంటి జూలర్స్ యజమాని తనికంటి శ్రీనివాసులు మీడియా ఎదుట కన్నీటి పర్యంతం

ప్రొద్దుటూరు, నవంబర్ 24, (వుదయం ప్రతినిధి): స్థానిక ప్రొద్దుటూరు పట్టణం నందు శుక్రవారం రాత్రి శివాలయం సెంటర్ లో తనికంటి జూలర్స్ యజమాని తనికంటి శ్రీనివాసులును పోలీసులు కిడ్నాప్ చేసిన విషయం అందరికీ తెలిసినదే.... అయితే శనివారం రాత్రి ప్రొద్దుటూరు పట్టణం తన నివాసానికి తనికంటి శ్రీనివాసులును పోలీసులు తీసుకొని వచ్చారు. తన గృహంలో పోలీసులు కిడ్నాప్ చేసిన తనికంటి జూలర్స్ యజమాని తనికంటి శ్రీనివాసులు మీడియా ఎదుట మాట్లాడుతూ కన్నీటి పర్యంతం అయ్యారు. కొద్దిసేపటి క్రితం ప్రొద్దుటూరు ఓ సిఐ ,విజయవాడ నుంచి వచ్చిన పోలీస్ అధికారి శ్రీనివాసులు ఇంటికి తీసుకొచ్చారు అని తెలియజేశారు. తన తమ్ముడు వెంకట స్వామితో తనకు ఎలాంటి సంబంధం లేదని రాతపూర్వకంగా చాలా ఏళ్ల క్రితవే విడిపోయాము అని అన్నారు. తమ్ముడు చేసిన అప్పులను తనను కట్టమంటూ



పోలీసులు నన్ను కిడ్నాప్ చేసి నిర్బంధించారు అని అన్నారు. పోలీసులు డబ్బులు కట్టమని ఇస్తున్న పేర్లు ఇప్పటివరకు తాను వినలేదు. నా తమ్ముడు వెంకటస్వామి గతంలో ఐపి దాఖలు చేశారు అని అన్నారు. 2021 వ సంవత్సరంలో అనంతపురం జిల్లాలో పెట్టారని పోలీసులకు తన తమ్ముడు వెంకటస్వామి తెలిపారు. అంతేకాకుండా నన్ను ఇష్టం వచ్చినట్టు చితకబాదారని కాకుండా గుండెల మీద తుపాకి పెట్టి కాలుస్తామని బెదిరించారన్నారు. అయినా కూడా నా ప్రాణం పోయినా నేను అబద్ధం చెప్పనని పోలీసులకు కన్నీటితో వివరించారు.

# ఏ,బీ,సీ క్యాంపుల్లోనే హైకోర్టు బెంచ్

> ➤ వెనుకబడ్డ కర్నూలు జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధికి కృషి
>
> ➤ నగరంలో ట్రాఫిక్ సమస్యలు తీరుస్తాం
>
> ➤ పరిశ్రమలు , వాణిజ్యం , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత

కర్నూలు , నవంబర్ 24 వుదయం న్యూస్ ప్రతినిధి :- కర్నూలు ఏ బీ సీ క్యాంపుల్లోనే హైకోర్టు బెంచ్ వస్తుందని , వెనుకబడ్డ కర్నూలు జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నామని , కర్నూలు నగరంలో ట్రాఫిక్ సమస్యలు తీరుస్తామని బుధవార్ పేట లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు.

సోమవారం సాయంకాలం బుధవార పేట దగ్గర మెడికల్ కాలేజ్ నుండి షాషా మసీదు వరకు రూపాయలు 34.68 లక్షలు ఖర్చు తో బిటి రోడ్డు వేయుట , సి సి డ్రయిన్స్ నిర్మించుట , పైపులైను మరమ్మత్తులు మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు సంబంధించి భూమి పూజ చేసి పైలాన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ... ఈ ప్రదేశంలో గత రెండు దశాబ్దాల నుండి రోడ్డు ఇరుకుగా ఉండి పలు ప్రమాదాలు జరిగి పలువురు మరణించడం జరిగిందని దానిని దృష్టిలో పెట్టుకుని మసీదు కమిటీ వారితో చర్చలు జరిపి అవసరం మేరకు నిర్మాణాలను తొలగించడం జరిగిందని దీనివలన ఇప్పుడు ట్రాఫిక్ కు అంతరాయం ఉండదని తెలియజేశారు. కర్నూలు నగరంలోని



ఏ , బి , సి క్యాంపు ల లోనే హైకోర్టు బెంచ్ ను ఏర్పాటు చేస్తామని, ఈ విషయంపై రాష్ట్ర గవర్నర్ గౌ “ అబ్దుల్ నజీర్ , రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ “ నారా చంద్రబాబు నాయుడు వారి సూచనలు మేరకు ఏర్పాట్లు ఉంటాయని తెలియజేశారు. కర్నూలు ఓల్డ్ టౌన్ లో కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమాలు కూడా అందరి ఆమోదంతో చేస్తామని , అలాగే కళ్యాణ్ జ్యువెలర్స్ నుండి బుధవారం పేటకు హంద్రీ నదిపై వంతెన కూడా నిర్మించే ఆలోచనలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ మధ్య కర్నూలు లో చేపట్టిన జాబ్ మేళాలో 900 మందికి ఉద్యోగాలు వచ్చాయని వచ్చే నెల 8 న కూడా జాబ్ మేళా నిర్వహిస్తామని అందులో కూడా యువతకు ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. ఈమధ్య జరిగిన వైజాగ్ పారిశ్రామిక సదస్సులో 13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయని తెలియజేశారు. కర్నూలు జిల్లా కు 23 వేల కోట్ల రూపాయల సెమీ కండక్టర్ పరిశ్రమ రానున్నదని ఇప్పటికే 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు వీటన్నిటి వల్ల రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు వస్తాయని రాష్ట్రము అభివృద్ధి దిశగా పయనిస్తుందని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజు మాట్లాడుతూ...మెడికల్ కాలేజ్ దగ్గర రోడ్డు విస్తరణ విజయవంతం కావడం మంచి శుభ పరిణామం అని , కొంతమంది ఈ విషయాన్ని రాజకీయం చేయాలని చూశారని కానీ మంత్రి , అధికారులు చాకచక్యంగా సమస్యను పరిష్కరించారని వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు , కూడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ , మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహా పర్వీన్ , మున్సిపల్ ఇంజనీర్ శేష సాయి, స్థానిక నాయకులు మన్సూర్ , అబ్బాస్ , రామాంజనేయులు , స్వామి రెడ్డి , పరమేశ్వర యాదవ్ , మస్జిద్ కమిటీ సభ్యులు , ముత్తవల్లీలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బిల్లుల ఆమోదంలో గవర్నర్ ఆలస్యం న్యాయమేనా?

భారత రాజ్యాంగం సమాఖ్య వ్యవస్థను బలపరిచే ప్రధాన స్తంభాలలో ఒకటి రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్ నిర్ణయం. ఈ ప్రక్రియ ప్రజాస్వామ్య సంకల్పానికి కీలకమైన దశ. అయితే గత కొన్నేళ్లుగా కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు బిల్లులను నిరవధికంగా పెండింగ్‌లో ఉంచడం, స్పష్టమైన కారణాలు లేకుండా ఆలస్యం చేయడం వంటి రాజ్యాంగపరంగా వివాదాస్పద పరిస్థితులు పెరిగాయి. దీంతో కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, సమాఖ్య స్ఫూర్తి, ప్రజల సార్వభౌమాధికారంపై తీవ్ర ప్రశ్నలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో గవర్నర్, రాష్ట్రపతి బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి కాలపరిమితిని విధించేందుకు న్యాయ స్థానాలకు అధికారం ఉందా అని తెలుసుకునేందుకు ఆర్టికల్ 143 కింద భారత రాష్ట్రపతి కోరిన సుప్రీంకోర్టు సలహా తీర్పు ఒక చారిత్రక మలుపు అయింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయితో కూడిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం, నవంబర్ 20న ఈ రిఫరెన్స్‌పై తన సలహా తీర్పును వెలువరించింది. ఈ తీర్పు, రాజ్యాంగంలోని అధికారాల విభజన సిద్ధాంతాన్ని గౌరవిస్తూ, బిల్లులకు ఆమోదం విషయంలో గవర్నర్లకు లేదా రాష్ట్రపతికి నిర్దిష్ట సలహా ఇచ్చింది. ఈ సలహా తీర్పు ఆర్టికల్ 200 కింద గవర్నర్ అధికార పరిధికి, ఆయన విధులను సకాలంలో నిర్వహించాల్సిన రాజ్యాంగ బాధ్యతకు మరింత స్పష్టమైన సరిహద్దును నిర్దేశించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 200, రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లుపై గవర్నర్‌కు మూడు నిర్దిష్టమైన మార్గాలను మాత్రమే నిర్దేశించింది. ఆ మూడు మార్గాలు.. ఒకటి. బిల్లును చట్టంగా మార్చడానికి తక్షణ ఆమోదం ఇవ్వడం. రెండు బిల్లును పునఃపరిశీలన కోసం సందేశంతో సహా శాసన సభకు తిరిగి పంపడం. అయితే, శాసనసభ దాన్ని మార్పులతో లేదా మార్పులు లేకుండా తిరిగి ఆమోదిస్తే, గవర్నర్ తప్పనిసరిగా ఆమోదం తెలపాలి (లేదా ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతికి రిజర్వ్ చేయాలి, ఇది అరుదైన సందర్భం). మూడు, రాష్ట్ర హైకోర్టు అధికారాలకు విఘాతం కలిగించే అంశాలున్నప్పుడు లేదా రాజ్యాంగపరంగా తీవ్రమైన అంశాలు ఉన్నప్పుడు మాత్రమే రాష్ట్రపతి పరిశీలన కోసం బిల్లును రిజర్వ్ చేయడం. ఈ మూడింటిలో, బిల్లును కేవలం తన వద్ద నిలిపివేసి, శాశ్వతంగా పెండింగ్‌లో ఉంచే 'పాకెట్ వీటో' అధికారం లేదా తిరస్కరించడంపై ఎలాంటి సమాచారాన్ని అసెంబ్లీకి పంపకుండా 'పూర్తి వీటో' అధికారం గవర్నర్‌కు నాలుగో లేదా రహస్య అధికారంగా లేదు. అయితే, గవర్నర్ బిల్లుపై ఎటువంటి నిర్ణయం తీసు కోకుండా, నిరవధికంగా తన వద్దే ఉంచుకోవడాన్ని 'రాజ్యాంగ మౌనం'గా కొందరు వర్ణించడానికి ప్రయత్నించారు. కానీ, సుప్రీంకోర్టు ఈ వాదనను ఖండించింది. రాజ్యాంగంలో కాలపరిమితి నిర్దేశించబడనంత మాత్రాన, ఆ అధికారాన్ని నిరవధికంగా వినియోగించుకునే స్వేచ్ఛ గవర్నర్‌కు ఉందని అర్థం కాదు. మంత్రి మండలి సలహా మేరకు పనిచేయాల్సిన రాజ్యాంగ అధిపతి, బిల్లుపై నిర్ణయం తీసుకోకుండా మౌనం వహిస్తే అది రాజ్యాంగ మౌనం కాదు, రాజ్యాంగ వైఫల్యం. గవర్నర్ శాసన ప్రక్రియలో ఒక 'తటస్థ' భాగంగా మాత్రమే ఉండాలి. చట్టసభ చేసిన చట్టాన్ని అడ్డుకోవడానికి, తన రాజకీయ ఇష్టాయిష్టాలకు అనుగుణంగా వ్యవహరించడానికి ప్రయత్నించడం రాజ్యాంగ నైతికతకు పూర్తి విరుద్ధం. అలాగే బిల్లుల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి గానీ, గవర్నర్‌కు గానీ కాల పరిమితులను విధించే అధికారం న్యాయస్థానికి లేదు. ఇక కాలపరిమితి ముగిసిన తర్వాత 'ఆమోదం లభించినట్లుగా భావించడం అనే భావన, రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం, ఇది కార్యనిర్వాహక విధులను న్యాయ వ్యవస్థ దాదాపుగా స్వాధీనం చేసుకోవడమే అవుతుంది. సుప్రీం ఇచ్చిన ఈ తీర్పు అధికారాల విభజన సిద్ధాంతాన్ని బలంగా నిలబెట్టింది. అయినప్పటికీ, అంతకుముందు ఇచ్చిన తీర్పుల్లోని ప్రధాన సూత్రాన్ని ఇది ఏ మాత్రం బలహీనపరచలేదు. అదేంటంటే, గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోకుండా బిల్లును నిరవధికంగా తన వద్దే ఉంచుకోవడం రాజ్యాంగ విరుద్ధం, చట్టవిరుద్ధం. గవర్నర్ ఉద్దేశపూర్వకంగా, వివరణ లేని దీర్ఘకాలిక జాప్యం చేసి, శాసన ప్రక్రియను అడ్డుకుంటే, న్యాయస్థానం తన పరిమిత న్యాయ సమీక్షా అధికారాన్ని ఉపయోగించి, బిల్లు మెరిట్‌లపై వ్యాఖ్యానించకుండా, నిర్ణీత కాల పరిమితిలో నిర్ణయం తీసుకోవాలని గవర్నర్‌ను ఆదేశించవచ్చు. గవర్నర్ తప్పనిసరిగా 'వీలైనంత త్వరగా' బిల్లుపై నిర్ణయం తీసుకోవాలనే ఆర్టికల్ 200లోని పదబంధాన్ని న్యాయ స్థానం మరింత గట్టిగా నొక్కి చెప్పింది. గవర్నర్ బిల్లును తిప్పి పంపకుండా, రాష్ట్రపతికి రిజర్వ్ చేయకుండా, ఆమోదం తెలపకుండా నిలిపి ఉంచితే, అది ప్రజల సార్వభౌమాధికారాన్ని ధిక్కరించడమే అవుతుంది. ఈ వివరణ, గవర్నర్‌కు నాల్గవ అధికారం లేదనే విషయాన్ని నిశ్చయాత్మకంగా బలపరుస్తుంది. రాష్ట్ర బిల్లులపై గవర్నర్ తీసుకునే నిర్ణయాలు కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. గవర్నర్‌ను కేంద్ర ప్రభుత్వ ఏజెంట్‌గా పరిగణించడం, ఆయన ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును అడ్డుకోవడం అనేది సమాఖ్య వ్యవస్థ ప్రాథమిక సూత్రానికి విఘాతం కలిగిస్తుంది. న్యాయస్థానం గడువులను నిర్దేశించకపోయినా, రాజ్యాంగం విధించిన 'వీలైనంత త్వరగా' అనే ఆదేశాన్ని గౌరవించాల్సిన బాధ్యత గవర్నర్‌పై ఉంది. ఈ బాధ్యత, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాల నిర్ణయాలకు రాజ్యాంగ బద్ధమైన విలువను, వేగవంతమైన ఆచరణను అందించడం ద్వారా సమాఖ్య స్ఫూర్తికి జీవం పోస్తుంది. కానీ, సుప్రీంకోర్టు ఈ వాదనను ఖండించింది. రాజ్యాంగంలో కాలపరిమితి నిర్దేశించబడనంత మాత్రాన, ఆ అధికారాన్ని నిరవధికంగా వినియోగించుకునే స్వేచ్ఛ గవర్నర్‌కు ఉందని అర్థం కాదు. మంత్రి మండలి సలహా మేరకు పనిచేయాల్సిన రాజ్యాంగ అధిపతి, బిల్లుపై నిర్ణయం తీసుకోకుండా మౌనం వహిస్తే అది రాజ్యాంగ మౌనం కాదు, రాజ్యాంగ వైఫల్యం. గవర్నర్ శాసన ప్రక్రియలో ఒక 'తటస్థ' భాగంగా మాత్రమే ఉండాలి. చట్టసభ చేసిన చట్టాన్ని అడ్డుకోవడానికి, తన రాజకీయ ఇష్టాయిష్టాలకు అనుగుణంగా వ్యవహరించడానికి ప్రయత్నించడం రాజ్యాంగ నైతికతకు పూర్తి విరుద్ధం. అలాగే బిల్లుల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి గానీ, గవర్నర్‌కు గానీ కాల పరిమితులను విధించే అధికారం న్యాయస్థానికి లేదు. ఇక కాలపరిమితి ముగిసిన తర్వాత 'ఆమోదం లభించినట్లుగా భావించడం అనే భావన, రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం, ఇది కార్యనిర్వాహక విధులను న్యాయ వ్యవస్థ దాదాపుగా స్వాధీనం చేసుకోవడమే అవుతుంది. సుప్రీం ఇచ్చిన ఈ తీర్పు అధికారాల విభజన సిద్ధాంతాన్ని బలంగా నిలబెట్టింది. అయినప్పటికీ, అంతకుముందు ఇచ్చిన తీర్పుల్లోని ప్రధాన సూత్రాన్ని ఇది ఏ మాత్రం బలహీనపరచలేదు. అదేంటంటే, గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోకుండా బిల్లును నిరవధికంగా తన వద్దే ఉంచుకోవడం రాజ్యాంగ విరుద్ధం, చట్టవిరుద్ధం. గవర్నర్ ఉద్దేశపూర్వకంగా, వివరణ లేని దీర్ఘకాలిక జాప్యం చేసి, శాసన ప్రక్రియను అడ్డుకుంటే, న్యాయస్థానం తన పరిమిత న్యాయ సమీక్షా అధికారాన్ని ఉపయోగించి, బిల్లు మెరిట్‌లపై వ్యాఖ్యానించకుండా, నిర్ణీత కాల పరిమితిలో నిర్ణయం తీసుకోవాలని గవర్నర్‌ను ఆదేశించవచ్చు. గవర్నర్ తప్పనిసరిగా 'వీలైనంత త్వరగా' బిల్లుపై నిర్ణయం తీసుకోవాలనే ఆర్టికల్ 200లోని పదబంధాన్ని న్యాయ స్థానం మరింత గట్టిగా నొక్కి చెప్పింది.

# డిజిటల్ యుగంలోనూ మహిళా భద్రత గాల్లో దీపమేనా !




డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రకృతి సగం ఆమె. మానవ జనన కారణమూర్తి ఆమె. ఇంటికి దీపం ఆమె మనస్సు. ఆమె చేతి వంటే అమృతం. మహిమాన్విత శక్తి రూపం ఆమె. చదువుల తల్లి సరస్వతి, సంపదలు చేకూర్చే తల్లి లక్ష్మి, ధైర్యానికి చిరునామా దుర్గ మాత. ఈ మహాశక్తి స్వరూపాలు అతివలే. అబలలు కాదు, అష్టలక్ష్ములు మహిళామణులే. ఆమె లేనిదే పూటగడవదు, ముద్దదిగదు. అయినా ఆమె అంటే పురుషాధిక్య సమాజానికి చిన్న చూపు. నేడు ఆమె ఓ ఆట వస్తువు. ఆమెను చూస్తే మృగాళ్లలో రాక్షసుడు నిద్ర లేస్తాడు. ఆమె ద్వితీయ శ్రేణి పౌరురాలు. ఆవిడంటేనే పురుష పుంగవులకు చులకన. ఆమెపై లైంగిక దాడులు, అత్యాచారాలు, మానభంగాలు, అక్రమ రవాణాలు, భ్రూణహత్యలు, గృహ హింసలు, వేధింపులు నిత్యకృత్య దుశ్శాసన పర్వాలు గుర్తుకు వస్తాయి. కార్యసిద్ధిలో లేని మగతనం మగువను చూడగానే మృగతనమై రెచ్చిపోతుంది. బాల్య వివాహ బంధనాలు, బాలకార్మిక చేష్టల చిత్రాలు వాస్తవంలోకి వస్తాయి. మనతో చెల్లి, తల్లి, కూతురు ఉందని మరిచి ఆవిడపై అత్యాచారాలకు ఒడిగడుతున్న డిజిటల్ మృగ సమాజంలో లెక్కలేనన్ని దురాగతాలు జరుగుతున్నాయి. ఏరులై పారుతున్న మహిళల కన్నీళ్లను చూసి పౌర సమాజంలో ఇసుమంతైనా మానవత్వం కనిపించడం లేదు. ప్రపంచవ్యాప్తంగా 35 శాతం మహిళలు తమ జీవితకాలంలో ఏదో ఒక రకమైన లైంగిక వేధింపులకు గురికావడం, వీరిలో 40 శాతం అబలలు వేధింపుల నుంచి సహాయం కోరడం, 10 శాతం వరకు మాత్రమే న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కడం జరుగుతున్నది. మహిళపై అత్యాచారం జరిగినపుడు పౌర సమాజం ఉద్యమించడం, రెండు రోజులకే చల్లబడడం, పాత వేతలే తిరిగి జరగడం అనాదిగా జరుగుతోంది. ప్రతి రోజు అదో ఒక మూలన మానభంగ మహిళ మౌన రోధన గొంతు దాటడం లేదు. విని స్పందించడానికి బదులు ఎగతాళి, అవమానం చేయడమనే దురలవాటు మొలుస్తున్నది. ఐరాస అంచనాల ప్రకారం మానవ అక్రమరవాణా చట్రంలో 71 శాతం మంది మహిళలే ఉంటున్నారు. కేవలం 52 శాతం గృహిణులు మాత్రమే కొంత స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. ప్రపంచంలో అధిక రేపు కేసులు నమోదవుతున్న దేశాల జాబితాలో దక్షిణ ఆఫ్రికా, బోత్స్వానా, స్వీడెన్, గ్రనెడా, యూఎస్‌లు ముందు వరసలో ఉన్నాయి. అమెరికాలో 9 శాతం రెపిస్టులపై విచారణలు జరుగగా, అందులో 3 శాతం వరకు మాత్రమే శిక్షలు పడడం, 97 శాతం రేపిస్టులు స్వేచ్ఛగా బయట పడడం గమనిస్తున్నాం. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, వేధింపులు జరిగినా వాటిని బయట పెట్టడానికి స్త్రీ సమాజం వెనుకంజ వేయడంతో మగ మహా రాక్షసుల ఆగడాలకు అంతం కనుపించడం లేదు. ప్రపంచవ్యాప్త మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, హింసాత్మక ధారుణులను గమనించిన ఐరాస 2000 నుంచి ప్రతి ఏట 25 నవంబర్ రోజున "అంతర్జాతీయ మహిళా అత్యాచార వ్యతిరేక దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ మహిళా అత్యాచార వ్యతిరేక దినం-2025 ఇతివృత్తంగా "మహిళలు, బాలికలపై డిజిటల్ హింస అంతానికి అందరం ఏకమవుదాం" అనబడే అంశాన్ని తీసుకోవడం జరిగింది. మహిళా హింసకు "నో" చెప్పాలంటూ యునెస్కో 25 నవంబర్ నుంచి 10 డిసెంబర్ వరకు 16 రోజుల పాటు లింగ-ఆధార్ హింసలకు వ్యతిరేకంగా ప్రచారాలు నిర్వహిస్తున్నది. ప్రపంచ మానభంగాల రేటు ఆధార 120 దేశాల జాబితాలో భారత్‌కు 95వ స్థానం దక్కడం విచారకరం. భారత్‌లో తరుచుగా నిర్భయ, హత్రాస్ ఘటనలు ఎన్ని జరిగిన తాత్కాలిక చర్యలకు మాత్రమే ప్రభుత్వాలు పూనుకోవడం దురదృష్టకరం, ఆక్షేపణీయం. ఇండియాలో ప్రతి లక్ష మందిలో 4.2 శాతం రేపులు జరుగుతున్నాయని, రేపు కేసులు అధికంగా (20 నుంచి 10 శాతం) చండీఘడ్, రాజస్థాన్, ఢిల్లీ, కేరళ, హర్యానా, అస్సాం, హిమాచల్ ప్రాంతాల్లో నమోదు అవుతున్నాయి. రేప్ కేసులు అత్యల్పంగా (1 నుంచి 1.6 శాతం వరకు) గుజరాత్, కర్నాటక, తమిళనాడు, నాగాలాండ్ రాష్ట్రాల్లో నమోదు కావడం గమనించారు. తెలంగాణలో 4.7 శాతం, ఏపీలో 4.2 శాతం రేపు కేసులు బయటపడుతున్నాయి. గత దశాబ్ద కాలంగా రేపు కేసులు రెట్టింపు కావడాన్ని ప్రమాద హెచ్చరికగా భావించాలి. మానవ హక్కుల సంస్థ గణాంకాల ప్రకారం భారత్‌లో ప్రతి ఏట 7,200 మైనర్ బాలికలు (లక్షకు 1.6 శాతం) మానభంగాలకు గురి కావడం భరతజాతికే సిగ్గు చేటు. బాలికల అక్రమ రవాణా, ఆ చిన్నారులను వ్యభిచార నరక కూపాల్లో బంధించడం యద్ధేచ్ఛగా కొనసాగుతోంది. దేశ జనాగ్రహావేశాలను చలి చూసిన ఢిల్లీ నిర్భయ కేసులో నిందితులకు శిక్ష పడడానికి 6 ఏండ్ల కాలం పట్టింది. అధిక శాతం మానభంగాలు 15 - 24 ఏండ్ల యువతుల్లోనే కనిపించడం, 70 శాతం మానభంగ నిందితులు తెలిసిన వారే కావడం సోచనీయం. మానభంగాల తర్వాత అతివలను హత్య చేయడం కూడా సాధారణంగా జరుగుతున్న వేళ, ఈ దుశ్చర్యలకు చరమగీతం పాడడానికి ప్రభుత్వాలు, న్యాయ వ్యవస్థలు, పోలీసు యంత్రాంగాలు, పౌర సమాజం సమన్వయంతో కృషి చేసి మానవ మృగాలకు చుక్కలు చూపించడం, ఉరి తీసి నరకానికి పంపడం వెంటవెంటనే జరగాలి. విద్యాలయాల్లో రేపటి యువతకు విలువలతో కూడిన విద్యను బోధించాలి. యూనివర్సిటీ డిగ్రీల కన్న మానవీయ విలువలే మిన్నయని తెలియజేయాలి. భారత మాత ముద్దు బిడ్డలుగా అమ్మాయిలను రక్షించాలి. మహిళకు విద్య అనే ఆయుధమిచ్చి సబలగా శక్తివంతం చేయాలి. మానభంగాలు లేని ప్రపంచాన్ని చూడడానికి అందరం విలువలతో కూడి క్రమశిక్షణతో జీవించాలి. ఈ మహాయజ్ఞంలో మనందరం భాగస్వాములమై ప్రతి మహిళలో భరతమాతను దర్శిస్తూ ముందుకు సాగుదాం. భారతీయ వనిత కన్నీటి వరదల కట్టడికి ఆనకట్టలు కడదాం.

# మహిళల హక్కులపట్ల అవగాహన ఏదీ?

ఆధునిక సమాజంలో గృహహింసలు, స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు నానాటికీ అధికం అవుతున్నాయి. ఆత్మనూనతా భావానికి లోనై స్త్రీలు ఆత్మహత్యలు చేసుకోవడం కొనసాగుతూ ఉన్నాయి. వీటిన్నింటినీ అరికట్టే ప్రయత్నములో 1999 డిసెంబరు 17 వ తేదీన ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానాన్ని చేసి, ప్రతి ఏడు నవంబరు 25 న స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీ హింసా వ్యతిరేక దినముగా పాటించాలని ఈ తీర్మానించింది. అనాదినుండీ అబలలుగా ముద్ర వేయబడిన ఆడవారికి అడుగు వేస్తే ఆపద.. గడియ గడియకో గండం.. అనుక్షణం ఆందోళన.. మహిళలపై అణచివేతలు కొనసాగుతుండడం నిత్యకృత్యాలే అవుతున్నాయి. మహిళలకు రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించినా వాటిపై సరైన అవగాహన లేకపోవడం, కనీసం వాటి గురించి తెలియకపోవడంతో అతివలు మరింత అన్యాయాలకు గురవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి. పుట్టక ముందే భ్రూణహత్యలు, పుట్టిన తర్వాత వివక్షలు, మగువల జీవితాలను నరకప్రాయం చేస్తున్నాయి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కోవడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగా భారతీయ శిక్షస్మృతిలోని కొన్ని ప్రధాన సెక్షన్‌లు సెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్ష పడదు. 166(బి) సెక్షన్ ప్రకారం.. బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజమాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారా లైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించ కూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం- స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమాన పర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయవచ్చు. 376 సెక్షన్ కింద.. మహిళల అనుమతి లెకుండా సెక్సులో పాల్గొంటే అది అత్యాచారంగా భావించి అది చట్టరీత్యా నేరం అవుతుంది. ఒకవేళ మైనర్ బాలిక ఆమె ఇష్ట ప్రకారమే చేసినా పురుషుడికి POCSO చట్టం క్రింద సుమారు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష. భార్య ఉండగా.. మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల



జైలు శిక్ష పడుతుంది. 498(ఏ) సెక్షన్- ఓ వివాహితను ఆమె భర్త కానీ, భర్త బంధువులు కానీ అదనపు కట్నం కింద ధన, వస్తు, ఆభరణాలు అడిగితే ఈ సెక్షన్ ప్రకారం శిక్షార్హులు. గృహిణులను శారీర కంగా, మానసికంగా, హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహించినా గృహ హింసా చట్టం కింద కేసు వేయ వచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుంది. 509 సెక్షన్ - మహిళలతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువులను ప్రదర్శించినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలు పాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండా వారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశపూర్వకంగా ఎవరైనా మహిళను వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డీ) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముంది. పనిచేసే ప్రదేశాల్లోతోటి ఉద్యోగులు గానీ, బాస్ గానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బందిపెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయ వచ్చు.

ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బంది కరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలో సెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్షపడవచ్చు.

ఒక మహిళను దౌర్జన్యంగా, బలప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354 (బీ) ప్రకారం 3నుండి 7 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. 13/2013 సవరణల చట్టం ద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ, విద్యార్థినికి సంబంధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలు తీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సీ) సెక్షన్ కింద ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18 ఏళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతో పాటు జరిమానా విధిస్తారు. బాలికను వ్యభిచారానికి మారేందుకు ప్రోత్సహించినా, ప్రలోభ పెట్టినా సెక్షన్ 366(ఏ) కింద పదేళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా విధించ బడుతుంది. నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒక చర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్థుడిపై సెక్షన్ 316 ప్రకారం ప్రాణహరణం కింద, నేరం మోప బడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతి వ్యక్తి నేరానికి పాల్పడినట్లే పరిగణించబడుతుంది. సెక్షన్ 376-బీ కింద ప్రతి ఒక్కరికీ 20 ఏళ్లు తగ్గకుండా జీవితఖైదు శిక్ష విధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈ సెక్షన్ సవరించబడింది. స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే సెక్షన్ 366 కింద పదేళ్ల జైలుశిక్షతో పాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల ఎన్నో గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. సాటి మనుషులుగా మహిళలకు సామాజిక బాధ్యతగా సహకరించాలి.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# మరో మహోద్యమానికి బడుగులు సిద్ధం కావాలి!

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో బడుగు బలహీన వర్గాలలో బానిసత్వ విముక్తై పోరాటం మొదలైనది. ఇదే తెలంగాణలో బిసిల రిజర్వేషన్ ఉద్యమం. వాస్తవంగా దేశవ్యాప్తంగా ఎవరమెంతో వారికి అంత వాటా అనే సిద్ధాంతం బలపడుతున్నది. పలు సభల్లో, వేదికల దగ్గర 90 శాతం ఉన్న బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలు తమకు రావాల్సిన వాటాను డిమాండ్ చేస్తున్నారు. అన్ని రంగాల్లో అమలు కావాలని కోరుకుంటున్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చాక కొంత మేరకు సమానత్వానికి పెద్దపీట వేశారు. అయినప్పటికీ ఇంకా వివక్ష ఛాయలు కొనసాగుతున్నాయి. అన్నివర్గాలకు జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో ప్రాతినిధ్యం లేదు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంపుతో సామాజిక న్యాయం దిశగా అడుగులు వేసే ప్రయత్నం చేస్తుంది. బిసి రిజర్వేషన్ల బిల్లు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి గవర్నర్‌కు పంపారు. ఇప్పుడది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండడంతో చట్టరూపం దాల్చలేకపోయింది. తక్షణం బిసి రిజర్వేషన్ 42 శాతం అమలతో స్థానిక సంస్థల ఎలక్షన్ నిర్వహించడానికి జిఒ 9 తీసుకొచ్చారు. ఇదీ న్యాయ వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. అటు చట్టం, ఇటు జిఒ న్యాయస్థానాల్లో నిలవడం కష్టంగా మారింది. ఆ చట్టాన్ని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడమే పరిష్కారమని రాజ్యాంగ నిపుణులు అంటున్నారు. మరోవైపు బిసి సంఘాల సైతం ఇదే డిమాండ్ చేస్తున్నాయి. ఇది ఇలా ఉండగా తెలంగాణ రాష్ట్రం స్థానిక సంస్థల పోరుకు సిద్ధమవుతోంది. పాత పద్ధతిలో అన్ని వర్గాలకు కలిపి రిజర్వేషన్ 50 శాతానికి పరిమితం చేస్తూ ఇటీవల జిఒ 46 తీసుకొచ్చారు. ఈ క్రమంలో తొమ్మిదో షెడ్యూల్లో బిసి రిజర్వేషన్ చేర్చాలని నడుస్తున్న బిసి ఉద్యమంపై ప్రధాన బాధ్యత ఉంది. భారత రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్ అనేది ఆయా వర్గాల ప్రాతినిధ్యం. ఎలాంటి పరిమితి విధించలేదు. సుప్రీం కోర్టు ఇందిరా సాహ్ని కేసులో ప్రతిభకు అవకాశం కల్పించాలని అసంబద్ధమైన 50 శాతం పరిమితిని విధించింది. ఇప్పుడు దేశంలో తమిళనాడు తరహాలో పలు రాష్ట్రాలు విద్య, ఉద్యోగాల్లో ఆయా వర్గాల ప్రాతినిధ్యం కోసం రిజర్వేషన్లను పెంచాలని భావిస్తున్నాయి. కోర్టు విధించిన 50 శాతం పరిమితితో అమలుకు నోచుకోవడం లేదు. 2023 లో బీహార్ ప్రభుత్వం 65 శాతం రిజర్వేషన్ పెంపును పాట్నా హైకోర్టు కొట్టివేసింది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ పెంపుకుసైతం కోర్టు చిక్కులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్లను తమిళనాడు మాదిరిగా 9 వ షెడ్యూల్‌లో చేర్చాలని బిసి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో బిసి రిజర్వేషన్ల సాధన సమితి ఏర్పాటయ్యింది. ఇందులో బిసి, ఎస్‌సి, ఎస్‌టి జెఎసి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్, ఉమ్మడి ఎపి రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు ప్రధాన భూమిక పోషిస్తున్నారు. వీరి నాయకత్వంలోనే బిసి రిజర్వేషన్ల ఉద్యమం విజయవంతం కానుంది. వీరితోపాటు పలువురు బిసి, ఇతర కులసంఘ నాయకులు, మేధావులు కలిసి వస్తున్నారు. ఈ సమితి రాజకీయాలకతీతంగా నికార్సయిన నాయకత్వంతో బిసి కేటగిరీలకు 42 శాతం రిజర్వేషన్లను తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తుంది. ఇది బిసి రిజర్వేషన్లకు శాస్త్రీయ పరిష్కారం కానుంది. న్యాయపరమైన రక్షణ లభించనుంది. ఈ రిజర్వేషన్లను రాజకీయ, విద్య, ఉద్యోగాల్లోనూ అమలుకై పటిష్టమైన ఉద్యమానికి పిలుపునిస్తున్నారు. కావున ప్రభుత్వం సైతం బిసి రిజర్వేషన్లను రాజకీయ కోణం గా చూడకుండా సబ్బండవర్గాల అభివృద్ధిగా భావించాలి. అన్ని పార్టీలను కలుపుకొని అఖిలపక్షం ఆధ్వర్యంలో కేంద్రంపై ఒత్తిడి తేవాలి. కోర్టులు సైతం ప్రతిభ పేరుతో అవకాశాలను లాక్ చేయడం సరికాదు. కాలమాన పరిస్థితుల కనుగుణంగా సుప్రీం కోర్టు 50 శాతం రిజర్వేషన్ పరిమితిని పునస్సమీక్షించాలి. అభివృద్ధి జరగాలంటే ఉచిత పథకాలకు బదులు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని ఆర్థికవేత్తల భావన. ఇందుకై రిజర్వేషన్స్ పంపు దోహదపడనుంది. అధికార వికేంద్రీకరణకు కేంద్ర బిందువు అయిన స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగి గ్రామాభివృద్ధి జరగాలని భారత రాజ్యాంగం కోరుకుంటుంది. ఈ అధికార వికేంద్రీకరణలో అట్టడుగు వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం లభించాలంటే 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు కావాలి. లేదంటే ధనస్వామ్య ప్రజాస్వామ్యంలో జనరల్ స్థానంలో ఒక నిరుపేద బిడ్డ గెలిచే అవకాశం లేదు. బిసి రిజర్వేషన్ల కోసం ఉద్యమించకపోతే తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉంది. ఇప్పుడు బిసి రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో బలమైన బిసి ఉద్యమం నడుస్తుంది. ఇటీవల కామారెడ్డిలో బిసి ఆక్రోష సభ నిర్వహించారు. ఈ విధంగా రిజర్వేషన్ల సాధన సమితి వైవిధ్యమైన పోరాటం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చగా మారింది. ఈ ఉద్యమానికి బిసిలు మరింత తోడై రావాలి. లేదంటే బిసిలు మరోసారి మోసపోతారు. కొందరు బిసి నాయకులు రాజకీయ పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ బిసిల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తున్నారు. ఇది సరికాదు. ఇటీవల జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేగా సీటు గెలవగానే వెనుకబడిన వర్గాలకు పదవుల్లో ప్రాధాన్యమిచ్చే బిసి రిజర్వేషన్లపై పరిష్కారాన్ని పక్కన పెట్టారు. ఇది ఎటు తేలికముందే రాష్ట్రం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నది. కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమే ఈ సాధ్యం కానీ బిల్లులు, ప్రకటనలు చేస్తున్నారా అనిపిస్తుంది. రాజకీయ పార్టీలకు ఏమాత్రం నిబద్ధత లేదని స్పష్టంగా అర్థమవుతుంది. కేవలం ఓటు బ్యాంకు కోసం బిసి, ఎస్‌సి, ఎస్‌టి లను వాడుకుంటున్నారు. దేశం, రాష్ట్రాలు కులగణన రిజర్వేషన్ల పెంపు అనేవి సామాజిక న్యాయం, వనరుల సమాన పంపిణీకి విధాన రూపకల్పనగా చెప్పవచ్చు. ఎవరి వాటా ప్రకారం వారికి అవకాశాలు కల్పిస్తూ వనరుల పునః పంపిణీ జరగడమే. ఈ దేశ నిర్మాణంలో తన రక్తమాంసాలు ధార పోసిన ఈ వర్గాలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పించడమే సామాజిక న్యాయం. దీనికి రిజర్వేషన్ 42 శాతం రిజర్వేషన్లు ప్రాతిపదిక కానున్నాయి. కానీ ప్రభుత్వం స్థానిక పోరుకు వెళ్లడమంటే మరొకసారి సబ్బండవర్గాలను మోసం చేయడమే. దీనిపై బిసి, ఎస్‌సి, ఎస్‌టిలు ఏకమై మరో మండల కమిషన్ ఉద్యమంలా పోరాటం చేస్తే తప్ప సాధ్యమయ్యే పరిస్థితులు లేవు.

# శక్తి పీఠంలో నేటి నుండి గీత జ్ఞాన యజ్ఞం



నారాయణపేట నవంబర్ 24(వృదయం ప్రతినిధి): శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం – శక్తి పీఠంలో నవంబర్ 25 మంగళవారం నుండి డిసెంబర్ 1 సోమవారం వరకు గీతా జయంతి సందర్భంగా గీతా జ్ఞాన యజ్ఞం – భగవద్గీత సప్తాహ కార్యక్రమం కొనసాగనున్నట్టు శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఇట్టి గీతా జ్ఞాన యజ్ఞం ప్రతి రోజు రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు స్వామి శాంతానంద సభా మండపం ఏసీ హాల్ లో ఉంటుందని తెలిపారు. ఇట్టి భగవద్గీత సప్తాహ కార్యక్రమానికి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు దోమ సుధాకర్, నంది రాజశేఖర్, కర్నె గంగాధర్ రెడ్డి కోరారు.

# మహిళలకు చీరలు పంపిణీ చేసిన తహసిల్దార్ ఎంపీడీ



మరికల్ నవంబర్ 24( వృదయం ప్రతినిధి): మరికల్ మండల కేంద్రంలోని సోమవారం మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేసిన తహసిల్దార్ రామకోటి మరియు ఎంపీడీవో పృథ్వీరాజ్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఈ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా మహిళలకు ఆదుకుంటుందని మరియు నాణ్యమైన చీరలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అరులైన ప్రతి ఒక్కరికి సీరలు పంపించేస్తామని ఎవరు తొందరపడి ఇబ్బందులు పడకు వద్దని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రాష్ట్ర మంత్రి తుమ్మల ను మర్యాదపూర్వకంగా కలిసిన

- కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్



దమ్మపేట నవంబర్ 24 (వృదయం ప్రతినిధి):కల్లూరు ఏసీపీగా నియమితులై చార్జ్ తీసుకున్నె ఐపీఎస్ అధికారి వసుంధర యాదవ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిశారు దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో సోమవారం ఉదయం మంత్రి తుమ్మల ను కలిసి పుష్పగుచ్చం అందజేశారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏసిపి వసుంధర యాదవ్ గారితో పాటు కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కూడా కలిశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు

- తహసిల్దార్ ఎం శ్రీనివాస్



రాయపర్తి నవంబర్ 24(వృదయం ప్రతినిధి):మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం 40 పంచాయితీలలో నిర్వహించారు. మహిళ స్వయం శక్తి సంఘాల మహిళలతో పాల్గొని అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలను రాయపర్తి మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత గల చీరలు అందించిన ప్రజా ప్రభుత్వానికి మహిళా సాధికత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యమని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపీఎం రవీందర్, పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్ కుమార్, రాకేష్, సీసీలు యాదగిరి సమ్మయ్య, సీఏ లు శ్రీలత,ఎండీ.హసీనా,పుష్ప,మయూరి,అనిత,జలజ,సంధ్య, యాకయ్య,మాజీ ప్రజా ప్రతినిధులు, మరియు,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి సోడపు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమ్మద్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం.. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



మహబూబ్ నగర్ నవంబర్ 24 (వృదయం ప్రతినిధి): భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని దేవరకద్ర శాసన సభ్యులు జి. మధు సూదన్ రెడ్డి అన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం ఆయన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల శ్రేయస్సు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, వడ్డీ లేని రుణాలు, మహిళ సంఘాలకు అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణ, పెట్రోల్ బంకులు, ఐదు వందలకే గ్యాస్ సీలిండర్, మహిళ క్యాంటీన్లు, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు. ప్రజాపాలన రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున ఆడబిడ్డలకు చీర పెట్టి గౌరవించాలని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది ఆడ బిడ్డలకు కోటి చీరలు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, తెల్ల రేషన్ కార్డ్ ఉండి 18 ఏళ్లు పూర్తి అయిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి మహిళ సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలని సంకల్పించుకున్నారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలలో మొత్తం 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని , రాబోయే రోజుల్లో సంఘాలలో కోటి మందిని పెంచి వారిని కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించుకుందని తెలిపారు. అంతేకాక ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు 20వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించిందని గుర్తుకు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పోతే, మన ప్రజా ప్రభుత్వం అట్టి అప్పులకు 6000 వేల కోట్ల మిత్తి కట్టుకుంటూ, ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తుందన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయలేనిది దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని, చిన్న చింతకుంట మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని, దమగ్నాపూర్ 200 కోట్లతో అంతర్జాతీయ స్థాయి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, 45 కోట్లతో పల్లమరి వద్ద ఏటిసి కాలేజ్ నిర్మించుకోబోతున్నామని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో 35 కోట్లతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి, 110 కోట్లతో కురుమూర్తి దేవస్థానం వద్ద ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, త్వరలో పనులు పూర్తవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణను ప్రపంచంతోనే పోటీ పడేలా కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతుందని, మహిళలు సంతోషంగా ఉంటే వారి కుటుంబం తద్వారా రాష్ట్రం కూడా సంతోషంగా ఉంటుందని భావించి ముందుకు వెళ్తున్న మా ప్రభుత్వం పై మీ అండదండలు, ప్రేమ, ఆశీస్సులు ఉండాలని కోరారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహిళల పై భరోసా,నమ్మకంతో ప్రభుత్వం మహిళల ను భాగస్వామ్యులు చేస్తూ చేపట్టడం జరుగుతుందని అన్నారు. బ్యాంక్ లింకేజీ,స్త్రీ నిధి, జీవనోపాదుల కార్యక్రమం లతో పాటు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల మౌలిక వసతులు కల్పన రిపేర్ పనులు చేపట్టినట్లు తెలిపారు.మహిళలకు ఇంకా అవకాశాలు కల్పించేందుకు పెట్రోల్ బంక్ లు, సోలార్ ప్యానెల్ లు ఏర్పాటు,మినీ గోదాం లు తదితర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు మహిళల గౌరవం పెంచేలా స్వయం సహాయక సంఘాల మహిళలకు నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నట్లు,18 సం.లు నిండిన ప్రతి చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.మహిళలు పొదుపు సంఘాలను బాగా నిర్వహించి గ్రామం,మండలం,జిల్లాకు పేరు తేవాలని కోరారు. తదనంతరం యాసంగి సబ్సిడీ విత్తనాల పంపిణీ చేశారు.కార్యక్రమంలో మండల అధికారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు

# ఉప సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్స్ లో ఎస్సీలకు అన్యాయం

- ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ఉప అధ్యక్షులు గోళ్ళ రాయమల్లు




లక్షెట్టిపేట, నవంబర్ 24 (వృదయం ప్రతినిధి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ఏరియాల్లోని ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల రిజర్వేషన్స్ లో ఎస్సీలకు అన్యాయం చేస్తున్నాయని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గోళ్ళ రాయమల్లు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... 2011 జనాభా లెక్కల ప్రకారం ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీలకు వార్డ్ సభ్యుల రిజర్వేషన్స్ కేటాయించడం అనేది 2018 వరకు జరిగిందన్నారు కానీ 2018 నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీలో ఎస్సీ వార్డ్ సభ్యుల ఎన్నికకు రిజర్వేషన్స్ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలను మినహాయించి మిగతా అన్ని వర్గాల వారికి 2018 నుంచి నేటి ఎన్నికల వరకు నూతన జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్స్ కల్పిస్తున్నాయని వివరించారు. ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీలు జన్మించడమే తప్పా? అని ప్రశ్నించారు. ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీ వార్డ్స్ రిజర్వేషన్స్ తొలగించడం వలన ఉప సర్పంచ్ పదవి తమ వర్గాలకు అందకుండా పోతుందన్నారు.అనంతరం అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు చిప్పకుర్తి నారాయణ మాట్లాడుతూ జనాభాలో రెండున్నర శాతం ఉన్నటువంటి అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్స్ ఇచ్చి బీసీ,ఇతర బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేశారన్నారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నటువంటి ఎస్సీ పాలకులు ఈ వచ్చే ఎన్నికల్లో ఎస్సీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక మండల ప్రెసిడెంట్ చొప్పదండి రమేష్,మండల నాయకులు తోటపల్లి మహేందర్, లింగంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే దొంతి ఆశయం

- మహిళా సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ.
- మండల వ్యాప్తంగా 8968 చీరల పంపిణీ.
- నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్.



ఖానాపురం, నవంబర్ 24 (వృదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మహిళలను అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశయమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ సౌజన్య ఆధ్వర్యంలో చైతన్య మండల సమైక్య ఏపిఎం రమాదేవి సమక్షంలో కిందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ, మహిళలను అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి ఆశయమని తెలుపుతూ, స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగకు ముందే 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరను అందియాలనె సంకల్పంతో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా నేత కార్మికులు సకాలంలో రాష్ట్రంలో ఉన్న ఆడబిడ్డలకు సరిపోను చీరలను తయారు చేయడంలో ఆలస్యం అయినందువలన బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు చీరలను అందియులేకపోయామని ఆడబిడ్డలందరూ ప్రభుత్వాన్ని క్షమించాలని తెలుపుతూ, తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బతుకమ్మ పండుగకు ముందు ఇచ్చే చీరలను ప్రస్తుతం పంపిణీ చేస్తున్నట్లు తెలుపుతూ, మొదటి విడతలో మహిళా సంఘాల్లోని ఉన

# అధ్యక్షునిగా నియమితులైన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కి అభినందనలు



కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ను సన్మానించిన కాంగ్రెస్

హనుమకొండ, నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) : హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, పిసిసి సభ్యులు బత్తినీ శ్రీనివాస్ రావు, పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా రామకృష్ణ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వేంకటేశ్వర్లు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మొహమ్మద్ అబుబాకర్, నెక్కొండ కిషన్, బిళ్ళ రమణా రెడ్డి, నాయిని లక్ష్మా రెడ్డి, నవీన్ రావు తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి కోసమే ఇందిరమ్మ చీరలు

**రెండేళ్లకు ఇందిరమ్మ గుర్తుకు వచ్చిందా...?**
**జిల్లా కేంద్రంలో ఆసుపత్రి ఉండాల్సిందే**
**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఎంపీ డీకే అరుణ విమర్శ**



నారాయణపేట నవంబర్ 24(వృదయం ప్రతినిధి): వచ్చే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో లబ్ది పొందాలని ఇందిరమ్మ చీరలు ఇందిరమ్మ ఇళ్ల పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని పాలమూరు ఎంపి డి కె అరుణ విమర్శిం చారు.అధికారంలోకి వచ్చి రెండేళు గడిచాయి. ఇన్నాళ్లు ఇందిరమ్మ గుర్తుకు రాలేదా ఎన్నికలు వస్తున్నాయని గుర్తుకు వచ్చిందా అని ఆమె ప్రశ్నించారు.సోమవారం డికె. అరుణ నారాయణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ ఈ ప్రభుత్వాని కి చిత్తశుద్ధి లేదని ఉండివుంటే స్థానిక సంస్థల పదవి కాలం ముగిసిన వెంటనే నిర్వహిం చాల్సి ఉందన్నారు.కానీ రాష్ట్రం దివాళా తీయడంతో కేంద్రం నుంచి రావాల్సిన 3వేల కోట్లని

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఎంపీ మల్లు రవి ,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



వెల్దండ నవంబర్ 24 (వృ దయం ప్రతినిధి) అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని గుండాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు అనంతరం బండోన్ పల్లి, పలుగు తాండ గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని కాలయాపన చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంబడే పేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మించి వారిచేత గృహప్రవేశాలు చేస్తున్నట్లు ఇచ్చిన వాగ్దానాలు అన్ని నెరవేర్చుతున్నట్లు పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ యాదవ్, పర్వత రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, జంగయ్య యాదవ్ పుల్లయ్య, అలీ సాబ్, రషీద్, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# బిఆర్ అంబేద్కర్ సందేశం నేటి భారత సమాజానికి ఆదర్శం పైన వ్యాచారచన పోటీలు



రాయపర్తి నవంబర్ 24 (వృదయం ప్రతినిధి)::డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ .బాబు జగ్జీవన్ రామ్.మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు బి ఆర్ అంబేద్కర్ సందేశం నేటి భారత సమాజానికి ఆదర్శం అనే అంశంపై స్థానిక జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు . ఈ పోటీలో తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచిన స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పదవ తరగతి విద్యార్థి షకీరా ప్రథమ బహుమతి దక్కించుకోగా ద్వితీయ బహుమతి ఊకల్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి బి విష్ణు,తృతీయ బహుమతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని రతన్ జ్యోతి గెలుపొందారు. కన్సలేషన్ విద్యార్థులు మహాత్మా హై స్కూల్ శివకృష్ణ, సోషల్ వెల్ఫేర్ విద్యార్థిని షాలిన్ పాల్ , అను , ఊకల్ స్కూల్ నరేందర్ రాయపర్తి స్కూల్ రాహుల్ షఫీన్ వారికి నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాయపర్తి హైస్కూల్లో బహుమతి ప్రధానోత్సవం చేయనున్నారు. ఈ నిర్వహణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు దళిత రత్న అయిత మల్లేష్ ప్రకటనలో పేర్కొన్నారు.

వృదయం

బుధవారం, నవంబర్ 25 , 2025

# ప్రభుత్వ హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన CBM ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ



అచ్చంపేట , నవంబర్ 24 (వృదయం ప్రతినిధి): ఇరోజు అమ్రాబాద్ గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి అక్కడ ఉన్న సౌకర్యాలపై ఆరా తీసిన. TPCC ఉపాధ్యక్షులు, DCC అధ్యక్షులు అచ్చంపేట MLA డాక్టర్ వంశీకృష్ణ సతీమణి CBM ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ ఈ సందర్భంగావారుమాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. వైద్యులు స్టాఫ్ నర్సులు పారామెడికల్సిబ్బందిసమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వ దావఖనాల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్యులను ఆదేశించారు..

# సదర్ సయ్యాట 2 కు ఎస్పీని ఆహ్వానించిన యాదవ సంఘం నాయకులు



నారాయణపేట టౌన్ నవంబర్ 24(వృదయం ప్రతినిధి): సదర్ సయ్యాట సభ-2కు ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ జి వినీత్ ని నారాయణపేట యాదవ సంఘం నాయకులు హాజరుకావాలని వారు ఆహ్వానించారు. స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో జి వినీత్ ని కలిసి ఈ నెల 27 గురువారం సాయంత్రం పాత గంజిలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సదర్ సయ్యాటసభ-2 నకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని నిర్వహణ కమిటీ కన్వీనర్ రఘువీర్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా సహా కోశాధికారి డబ్బా దత్తు యాదవ్,పట్టణ అధ్యక్షుడు చిన్నయ్య యాదవ్,యువజన విభాగం అధ్యక్షుడు మనివర్ధన్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శాసనల బాలప్ప యాదవ్ కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి సూచిస్తూ తప్పకుండా వస్తానని హామీ ఇస్తూ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు.

# ఇందిరమ్మ చీరల కోసం వచ్చి వెనక్కి తిరిగి వెళుతున్నా మహిళలు

- ♦ బతుకమ్మ చీరలను ఇందిరమ్మ పేరు పెట్టి కొంత మందికి ఇచ్చి ఆడపడుచులను అవమానించిర్రు
- ♦ ఎవడబ్బ సొమ్మని ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు
- ♦ కేటి దొడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి వీరారెడ్డి




గద్వాల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండల కొండాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర సోమవారం రోజు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కృష్ణరెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ చీరలను ప్రతి ఆడపడుచుకు ఇవ్వడం జరిగింది కానీ ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడపడుచులను అవమానించడం బాధాకరగ ఉందని అన్నారు సగం మందికే ఇందిరమ్మ చీరలు ఇచ్చి ఆడపడుచులను అవమానిస్తున్నారని ప్రభుత్వా తీరును ప్రశ్నించారు ప్రతి ఆడపిల్లకు ఎంతో ఆశగా చీర ఇస్తారని ఆధార్ కార్డులు తీసుకొని వచ్చి నిరాశతో వెనక్కి తిరిగి వెళు తున్నా రని ఆయన మండిపడ్డారు ప్రభుత్వం ప్రజా పాలన సమానత్వం అంటూ కొంతమందికే చీరలను ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు

# భవన, నిర్మాణ కార్మికులకు పెరిగిన బీమా సౌకర్యం! కరపత్రాలు,గోడ పత్రి విడుదల



గద్వాల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ద్వారా అర్హులైన కార్మికులు బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పిలుపు నిచ్చారు. సంక్షేమ మండలి బీమా పెంపుపై అవగాహన సదస్సు కరపత్రాలు,గోడ పత్రి కలను సోమవారం కలెక్టర్ విడుదల చేశా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహజ మరణం పొందిన కార్మికులకు గతంలో రూ. 1 లక్ష బీమా ఉండగా ప్రస్తుతం దానిని రూ.2 లక్షలకు పెంచినట్లు తెలి పారు అలాగే, ప్రమాదవశాత్తు మరణించే వారి కుటుంబాలకు ఇచ్చే బీమాను రూ.6 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. కార్మికులు మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన పత్రాలను లేబర్ కార్డు ఆధార్ మరణ ధృవీ కరణ పత్రం బ్యాంకు పాస్ బుక్ కాపీ మొదలైనవి ప్రమాద మరణమైతే అదనంగా ఎఫ్ఎఆర్ పోస్టుమార్టం రిపోర్టు సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్, అబ్రహం పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

♦ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి




మహబూబ్ నగర్ 24 నవంబర్ (వృదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 112 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులను అప్రమత్తం చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు మూడు నెలలకు పైబడి పెండింగ్ ఉన్న వాటిని రేపటి లోగా పరిష్కరించాలని ఆదేశించారు. సి.ఎం. ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లో నున్న వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారం లో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశం లో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,ఆర్.డి.ఓ నవీన్, నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోజు రోజుకు పట్టు తగ్గుతున్న బి ఆర్ ఎస్.బలం పెంచుకుంటున్న కాంగ్రెస్

## పంచాయతీ ఎన్నికలు దగ్గరవుతున్న వేల కాంగ్రెస్ లో చేరికల జోరు



అలంపూర్ నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రం నుంచి మండల అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో పల్లె నిర్మల రాజు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేర దం జరిగింది వారికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ .ఏ సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి స్థానిక ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ పార్టీ అందరికీ స్వాగతం పలుకు తుంది అని గ్రామాల్ని అభివృద్ధి చేసుకో వడం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే మార్గం అని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణికి 141 ఫిర్యాదులు

## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు.



గద్వాల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలు మూలల నుండి వచ్చిన ప్రజలు సమర్పిం చిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 141 అర్జీల్లో, 106 అర్జీలు రెండు పడకల ఇండ్లకు సంబంధించగా మిగతా 35 అర్జీలు రెవె న్యూ ఇతర విభాగాలకు సంబంధించి స్వీకరించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరు లు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను కలిసి గద్వాల నూతన డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి



గద్వాల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన రాజీవ్ రెడ్డి సోమవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర పిసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ను తన కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ నూ తన డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డితో మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల గురించి కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థులను గెలిపించుటకై చర్చించారు. ఈ సందర్భంలో ఆయన వెంట హైకోర్టు అదనపు ప్రభుత్వ ప్లీడర్ ఆనంద్ వున్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ నవంబర్ 24 (వృ దయం ప్రతినిధి) రాష్ట్రంలోని పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి భరోసానిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారుమండల పరిధిలోని అంకమోనీకుంట గ్రామానికి చెందిన సంజయ్ రెడ్డి అనారోగ్యానికి గురై ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం గోలి శ్రీనివాస్ రెడ్డి గారి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి 37,500/- రూపాయల చెక్కును అందించారు. కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,కలకొండ మాజీ సర్పంచ్ పవన్ కుమార్,వెల్దండ మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,తలకొండపల్లి బారాస పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ సుభాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ కొత్త డ్రామా



గద్వాల నవంబర్24 (వృదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల నియోజకవర్గం బిఆర్ ఎస్ పార్టీ రీఛార్జ్ బాస్ హనుమంతు నాయుడు ఆయన నివాసంలో విలేకరులతో మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లుగా గుర్తుకు రాని మహిళలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేళ గుర్తు కు రావడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ సీనియర్ లీడర్ గద్వాల ఇన్చార్జ్ బాస్ హనుమంతు నాయుడు ఆరోపించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేళ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ ఓట్ల కోసం చీరల పంపిణీ చేపట్టిందని కానీ బీఆర్ఎస్ ప్రభు త్వం ప్రతి బతుకమ్మ పండుగకు ఆడపడు చులను గౌరవించి చీరెలు పంపిణీ చేశారని గుర్తుకు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంఅధి కారంలో ఉన్నప్పుడు 18 సంవత్సరాల నుంచి ప్రతి ఒక్క మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సంఘంలో ఉన్న మహిళలకు మాత్రమే ఇందిరమ్మ చీరలు అని మరోమారు మహిళలను మోసం చేసి కుట్ర చేస్తుందని తెలిపారు. మహిళలకు ప్రతి నెల రూ 2500 రూపాయలు ఆడ బిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం బాలిక విద్యార్థులకు స్కూటీలు అంటూ ఓట్లు పొందిన కాంగ్రెస్ మరోసారి స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నా యిన్ని మభ్యపెట్టి మళ్లీ మహిళలను మోసం చేస్తున్నారని మహిళ సంఘంలతో పాటు అన్ని వర్గాల మహి ళలకు చీరల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మట్ట చంద్ర శేఖర్ గౌడ్



వెల్దండ నవంబర్ 24 (వృదయం ప్రతినిధి): గ్రామ పాలన అధికారుల తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్ గౌడ్ ఎన్నికయ్యారు ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగినటువంటి తెలంగాణ గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎన్నికలో భాగంగా మండల కేంద్రానికి చెందిన గ్రామ పాలన ఆఫీసర్ మట్ట చంద్ర శేఖర్ గౌడ్ ను రాష్ట్ర ఉ పాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర గ్రామ పాలన ఆఫీసర్స్ యొక్క సమస్యలను సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ,డిప్యూటీ కలెక్టర్ లచ్చి రెడ్డి గారికి అలాగే హైదరాబాద్ ఆర్డీఓ రామకృష్ణ గారికి మరియు గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేందర్ రావు కి , రాష్ట్ర గ్రామ పాలన ఆఫీసర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి




మహబూబ్ నగర్ నవంబర్ 24(వృదయం ప్రతినిధి) :బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడు మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాస్ సాగర్ అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం మదనాపూర్ మండల కేంద్రంలో చాయ్ పే చర్చ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ జీవో 46 తీసుకొచ్చి రిజర్వేషన్లు తగ్గించి పాత రిజర్వేషన్ల తో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమౌతుందని, 42 శాతం చట్ట బద్ధంగా రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో బీసీల వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, దయానంద్ ముదిరాజ్,బీసీ కుల సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ జి.రాములు యాదవ్, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ ఆంజనేయులు, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ గంగాధర్ ముదిరాజ్, విజయ్ కుమార్ రజక, రామకృష్ణ యాదవ్, శివ శంకర్ యాదవ్, సోమశేఖర్ ముదిరాజ్, వినోద్, బలేమియా,అభి,రవికుమార్, దాసరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప మాల ధారణ చేపట్టడం పూర్వ జన్మ సుకృతం



నారాయణపేట టౌన్ నవంబర్ 24(వృదయం ప్రతినిధి): హరిహర పుత్రుడు శబరి కొండ శ్రీ అయ్యప్ప స్వామి మాలధారణ చేపట్టడం పూర్వజన్మ సుకృతం అని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి నారాయణపేట జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదనిఅన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని శబరి పీఠం సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు దాసరి భారతి కిష్టప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మలధారణం మోక్షానికి మార్గమని 41 రోజులపాటు మాలధారణచేసి శబరి యాత్ర చేయడం మానవ జన్మకు సార్థకమని అన్నారు. మాలధారణ స్వాములు దీక్ష నియమనిష్టలతో చేపట్టాలన్నారు. వేకువజామున చన్నీటి స్నానాలు ఆచరించడం ఉపవాస దీక్షలతో అయ్యప్ప స్వామిని స్మరించడంతోఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. అంతకుముందు శబరి పీఠం సన్నిధానంలో గణపతి అయ్యప్ప సుబ్రహ్మణ్య స్వామి చిత్ర పటాలకు పూజల తోపాటు అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తి విగ్రహానికి మహా అభిషేకం పుష్పాలంకరణనైవేద్యం మహాహారతి ఇచ్చారు. అనంతరం అయ్యప్ప స్వాములకు దాసరి భారతి కిష్టప్ప ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గురు స్వామి పోషల్ మోహన్, కన్నయ్య,మహేష్, భరత్,తిరుపతి, కోస్గి వెంకటేష్,కురువ సత్తి పాటు భక్తులు పోషల్ సంతోష్,రాజశేఖర్, బాలాజీ,కృష్ణ,బాలు,దాసరి బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు ఇనుగంటి గోపాలకృష్ణశర్మ

➢ అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం "వృద్ధులకు చీరల పంపిణీ"



తుంగతుర్తి (శాలిగౌరారం), నవంబర్ 24, (వృదయం ప్రతినిధి):క్రీస్తు శేషులు ఇనుగంటి గోపాలకృష్ణశర్మ-అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం శాలిగౌరారం మండల పరిధిలోని ఎన్జీ కొత్తపెల్లి గ్రామంలోని 80 మంది వృద్ధ మహిళలకు చీరలు, వృద్ధులకు చద్దర్లను" జాతీయ మానవ హక్కుల మండలి" చైర్మన్ డాక్టర్ పి సంపత్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సిహెచ్ వెంకటేశ్వర్లు సూచనల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ సభ్యుడు "వీపూరి పరాంశం" , శాలిగౌరారం ఎస్సై డి సైదులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. చీరలు, చద్దర్లు పంపిణీకి ఇనుగంటిగోపాలకృష్ణశర్మ- అన్నపూర్ణమ్మ కుమారులు జగదీశ్వర్ శర్మ, లక్ష్మీ నరసయ్య శర్మ, రామయ్య శర్మతో పాటు కూతురు వరలక్ష్మి, అల్లుడు ఉపేందర్ శర్మ ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ పోలీస్ అధికారి నజీరుద్దీన్,ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు బొల్లెపల్లి సైదులు, సిరిపంగి రఘు, సిరిపంగి కృష్ణ సాయి, నార్కెట్పల్లి పరమేశ, మాతంగి శ్రవణ్, బట్టు లతీఫ్ , కొమ్ము మల్లేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కోనాపురం తండాలో ఇందిరమ్మ చీరలు పంపిణీ



చెన్నరావుపెట నవంబర్ 24(వృదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండలం కోనాపురం కాల్ నాయక్ తండాలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం స్థానిక తండ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవిందు సీనియర్ కాంగ్రెస్ గుగులోతు నరసింహ నాయక్ నాయకుడు రాజకీయ. నాయకులు కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మహిళా సోదరీమణులకు పేద ప్రజలకు సన్న బియ్యం,ఉచిత విద్యుత్,ఉచిత బస్సు ప్రయాణం, సన్నవడ్లకు 500 బోనస్,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు క్రమం తప్పకుండా ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ఇందిరా మహిళా శక్తి చీరలు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళల పేరు మీద సంక్షేమ ఫలాలు అందిస్తూ నైపుణ్యం ఉన్న రంగాల్లో ఆర్థికంగా బలోపేతం కావాలని, కోటి మంది మహిళలను కోటేశ్వర్లను చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తుందని తెలిపారు.అలాగే గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమనీ నమ్ముకున్న ప్రభుత్వ సిద్ధాంతంలో వమ్ము చేయదని నిరూపించాం.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామంలో జనరల్ మహిళ కే రిజర్వ్ ఐన స్థానంలో సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పిటిసి అత్యధిక మెజార్టీతో కైవసం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగోతు గోవిందు లావుడియా తిరుపతి మాజీ వార్డు మెంబర్ రవి నరసింహ అంగోత్ నరసింహ బంగ్య రాములు ఇతర నాయకులు మాజీ వార్డు సభ్యులు. డ్వాక్రా మహిళా లీడర్లు సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికుల నిరసనకు మద్దతు తెలిపిన టీఆర్పి జిల్లా అధ్యక్షులు రవి పటేల్



భూపాలపల్లి,నవంబర్ 24 (వృదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట పారిశుద్ధ్య కార్మికుల నిరసనకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికుడు బొల్లి రాజయ్య పని సమయంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారని, పని ఒత్తిడి కారణమని కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలు అత్యంత గంభీరమని పేర్కొన్నారు. మృతుని కుటుంబానికి ?50 లక్షల ఎక్స్గ్రేషియా, కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులను ఉద్యోగాల నుండి తొలగించడంతో పాటు, కలెక్టర్, ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ బాధ్యత తీసుకొని కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. డిమాండ్లు నెరవేరనిచో పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతామని హెచ్చరించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ కార్మికులకు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఇందిరమ్మ/డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, అలాగే సేఫ్టీ కిట్లు, శానిటైజింగ్ సామగ్రి, యూనిఫామ్‌లు సకాలంలో అందించాలని, వేతనాలు పెండింగ్ కాకుండా విడుదల చేయాలని రవి పటేల్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నేతలు అనంతుల సంపత్, ఇనుగాల ప్రణీత్, గట్టు శ్రీకాంత్ పాల్గొన్నారు

## పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 24(వృదయం జిల్లా ప్రతినిధి): గోరి కొత్తపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 9వ, 10వ తరగతులను పరిశీలించి, విద్యార్థులతో పాఠాలు చదివించి అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని సూచించారు. తదుపరి తరగతుల్లో డిజిటల్ బోధన విధానాలు వినియోగిస్తున్న విధానంపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో డిజిటల్ పరికరాలను సమర్థంగా ఉపయోగించి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా గౌతమ్ అనే విద్యార్థి యూనిఫాం ధరించకపోవడాన్ని గమనించి యూనిఫాం ఎందుకు ధరించలేదని కలెక్టర్ అడగగా, ఈరోజు నా బర్త్‌డే సార్ అని విద్యార్థి చెప్పడంతో ఆ విద్యార్థికి జిల్లా కలెక్టర్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, అతనిని అభినందించి భవిష్యత్తులో మంచి విద్యార్థిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ తనిఖీ సందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపిడిఓ రాం ప్రసాద్, పాఠశాల హెచ్ ఎం తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం



జన్నారం, నవంబర్ 24(వృదయం విలేకరి) సర్పంచ్ రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం జరిగిందంటూ బీసీ సంఘ నాయకులు అన్నారు. జన్నారం మండలంలోని పలు గ్రామ పంచాయితీలకు సోమవారం రోజున ప్రకటించిన సర్పంచ్ రిజర్వేషన్లలో బీసీలకు కేవలం రెండు గ్రామాలలో రిజర్వేషన్లు కల్పించడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ సోమవారం రోజున జన్నారం మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉన్నాయని కనీసం 7 గ్రామ పంచాయతీలను బీసీలకు రిజర్వేషన్ కేటాయించవలసి ఉండగా కేవలం చింతలపల్లె, లింగయ్య పల్లె రెండు గ్రామాలను బీసీలకు రిజర్వేషన్ చేసారని అన్నారు.ఈ రిజర్వేషన్లలో జరిగిన అవకతవకలను సరిచేసి బీసీలకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ సోమవారం రోజున నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మణ్, బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోదూరి చంద్రయ్య, కో కన్వీనర్ కడార్ల నర్సయ్య, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపిటిసి కొంతం శంకరయ్య, బిసి మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్,మోకు దెబ్బ మంచిర్యాల డివిజన్ అధ్యక్షుడు ఒల్లాల నరస గౌడ్, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం,మండల బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి సంద గోపాల్, మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ సుతారి వినయ్, పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు లెక్కల మల్లయ్య, ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు గోపి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందరమ్మ చీరలను పంపిణీ చేసిన

➢ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి



దమ్మపేట నవంబర్ 24 (వృదయం ప్రతి నిధి):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం శ్రీరాంపురం మరియు మొండివర్రె గ్రామపంచాయతీల్లో, గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. అశ్వారావుపేట శాసనసభ్యులు శ్రీ జారె ఆదినారాయణ ఆదేశానుసారం, గ్రామ ఆడపడుచులకు ఇందిరమ్మ చీర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కానుకగా అందజేయడం జరిగింది. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ చొరవ ప్రజల్లో ఆనందం నింపింది.ఈ కార్యక్రమంలో మండల అధికారుల గ్రామ అధికారులు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.మహిళల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తరించాలని, ప్రతి గ్రామంలో అభివృద్ధి వెలుగులు చేరాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన అంబటిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 24(వృదయం జిల్లా ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల క్రీడాకారుడు పట్టి ప్రణితిబాబు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని వ్యాయామ ఉపాధ్యాయుడు అన్వర్ పాషా సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు ఇటీవల వరంగల్ ఓసిటి గ్రౌండ్ లో నిర్వహించిన అండర్ 14 ఎస్జిఎఫ్ వాలీబాల్ సెలక్షన్లు సెలెక్ట్ కావడం జరిగిందని ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున తేదీ 26 నుండి 28 వరకు పెద్దపల్లి జిల్లా నంది మేడారంలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల్లో పాల్గొంటాడని తెలిపారు విద్యార్థి రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడంతో అంబటిపల్లి జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు జాటోత్ భజన్ నాయక్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం తోపాటు విద్యార్థిని విద్యార్థులు అభినందించడం జరిగిందని వెల్లడించారు.

## మంత్రి అడ్లూరి చొరవతో రాయ పట్నం జాతీయ రహదారిపై హైమాస్ లైటింగ్ ఏర్పాటు



ధర్మపురి నవంబర్ 24(వృదయం విలేకరి):రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూ రి.లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తో రాయపట్నం గ్రామంలోనీ జాతీ య రాష్ట్ర రహదారులు కలిసే ప్ర ధాన కూడలి వద్ద ఎస్డిఎఫ్ నిధుల నుండి సుమారు 1లక్ష 50వేల రూపాయల వ్యయంతో జాతీయ రహదారిపై ఎలాంటి రోడ్డు ప్రమా దాలు జరగకుండా హై మాస్ లైట్స్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో ధర్మపురి నియోజ కవర్గ యూ త్ కాంగ్రెస్ ఉపాధ్య క్షులు రాందేని మొగిలి,మండల కాంగ్రెస్ నాయకు లు చిలుక రామన్న,అంతర్పుల దేవవరం.డేవిడ్,పెరుమాండ్లు, ఎండి. కైసర్,నలిమేలా.మారుతీ, కటికే.సత్తన్న,బాలే. గురువయ్య పాల్గొన్నారు.

## ఇప్పలపల్లి ఇందిరమ్మ ఇళ్లపై ప్రజావాణిలో ఫిర్యాదు



పెద్దపల్లి,నవంబర్ 24:(వృదయం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా,కాల్వ శ్రీరాంపూర్ మండలం,ఇప్పలపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు ఉమ్మల్ల రాజేందర్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం సమర్పించారు.గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అక్రమాలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో,ప్రజావాణిని ఆశ్రయించినట్లు ఆయన పేర్కొన్నారు.ఇప్పలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ఏ విధంగా జరిగింది,ఏ ఆధారాలను అనుసరించి,ఏ తీర్మానం ప్రకారం ఎంపిక చేశారో తెలియజేయాలంటూ ఉమ్మల్ల రాజేందర్ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈ విషయంపై తక్షణమే విచారణ జరిపి,అసలైన అర్హులకు న్యాయం చేసే విధంగా గ్రామంలో రీ-సర్వే చేయించి,ఇళ్లు కేటాయించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పక్షాన రాజేందర్ డిమాండ్ చేశారు.

## విద్యార్థినిలపై గురుకుల పాఠశాల పిఈటి టీచర్ దాడి



రామకృష్ణాపూర్/నవంబర్ 24 (వృదయం ప్రతినిధి): రామకృష్ణాపూర్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కలకలం చోటు చేసుకుంది. పాఠశాల పీఈటీ టీచర్ ఆభరణం (బంగారం) పోయిందని భావించి, ఇద్దరు విద్యార్థులపై దాడి చేశారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.

ఇద్దరు విద్యార్థుల చేతులు, కాళ్లపై గాయాలు అయ్యాయి, మరో ఇద్దరు పిల్లలపై సైతం పిఈటి టీచర్ చేయి చేసుకున్నారు.ఈ ఘటనపై తల్లిదండ్రులు గురుకుల పాఠశాల ఎదుట తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటన పై జిల్లా కలెక్టర్ విచారణ జరపాలని విచారణ టీం ను సోమవారం పాఠశాలకు పంపారు. జోనల్ ఇన్చార్జి గిరిజా, జిల్లా ఇన్చార్జ్ అధికారి మహేశ్వరరావు ,జిల్లా కోఆర్డినేటర్ రమా కల్యాణి, పట్టణ ఇన్చార్జి ఎస్ఐ నూనె శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు విచారణలో పాల్గొన్నారు. అనంతరం జోనల్ ఇంచార్జ్ గిరిజ మాట్లాడారు. పిఈటి టీచర్ విద్యార్థులను కొట్టిన నేపథ్యంలో విచారణ చేపట్టామని తెలిపారు. విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ,పాఠశాల ప్రిన్సిపాల్ ను విచారణ జరిపామని అన్నారు. విచారణలో తయారు చేసిన నివేదికను జిల్లా కలెక్టర్ కు అందిస్తామని తెలిపారు. నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకుంటారని తెలియజేశారు.

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలలో బుద్ధి చెప్పాలి

- ♦ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చినటువంటి 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలు ఎక్కడ.
- ♦ జీవో 46ను వెంటనే రద్దు పరచాలి.
- ♦ ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి.



ఖానాపురం, నవంబర్ 24 (వృదయం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కామారెడ్డిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని డిక్లరేషన్ ను ప్రకటించి అమలు చేయకపోవడంపై డిసెంబర్ లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మండల వ్యాప్తంగా తగిన గుణపాఠం చెప్పాలని ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య మండల బిసిలకు ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్ ఇంటి వద్ద మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్ అధ్యక్షతన మండల బీసీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య అతిథులుగా బీసీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి మరోసారి బీసీలను మోసం చేసిందని తెలుపుతూ, ఎన్నికలలో గెలవడం కోసమే బీసీలకు 42 శాతం డిక్లరేషన్ను కామారెడ్డిలో ప్రకటిస్తున్నట్లు గొప్పలు చెప్పుకొని నేటి వరకు డిక్లరేషన్ అమలు చేయడంలో విఫలమైనారని తెలిపారు. తక్షణమే 46 జీవోను రద్దు పరచాలని పార్టీ తరఫున బీసీల పక్షుల డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. పాత పద్ధతిలో ప్రభుత్వం ఎన్నికలకు పోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రస్తుతం డిసెంబర్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వల్లెపు శ్రీనివాస్, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రాము, గ్రామ పా

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

♦ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 24(వృదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ప్రజలు రక రకాల సమస్యలపై దరఖాస్తులు ఇస్తున్నారని స్వీకరించిన దరఖాస్తులు పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నామని తెలిపారు. తదుపరి ప్రజావాణి వరకు జీరో పెండింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సోమవారం ప్రజావాణి అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి, దరఖాస్తుల పరిష్కార స్థితిపై సమీక్షిస్తానని తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణికి 61 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



అశ్వరావుపేట నవంబర్ 24 (వృదయం ప్రతినిధి):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోనిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలం అన్నపురెడ్డిపల్లి, తొట్టిపంపు, మర్రిగూడెం, అబ్బుగూడెం, పెంట్లం గ్రామపంచాయతీల్లో కొత్తగా ఏర్పాటు చేసిన హైమస్ట్ లైట్లను గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాత్రివేళ గ్రామాల్లో చీకటి ఉండకూడదనే ఉద్దేశంతో ప్రజలు భయ పడకుండా పిల్లలు వృద్ధులు సురక్షితంగా తిరగడానికి హైమస్ట్ లైట్లు ఉపయోగపడతాయన్నారు అందుకే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వెలుగులు నింపే ఆలోచనతో ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు హైమస్ట్ లైట్ల ఏర్పాటు తో గ్రామాలు రాత్రిపూట వెలుగులతో మెరిసిపోవడమే గాక రాకపోకలకు ఇబ్బంది ఉండదన్నారు దొంగతనాలు దోపిడీలు ప్రమాదాలు తగ్గుతాయన్నారు పండుగలు వేడుకలు నిర్వహించడానికి సౌకర్యవంతంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్థానిక నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేసిన డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి



నారాయణపేట నవంబర్ 24(వృదయం ప్రతినిధి) : నారాయణపేట జిల్లా కేంద్రం శ్రీ కృష్ణ గోఖులం పాఠశాలలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ వారు నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ ప్రధానిత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి విచ్చేసి కరాటేలో నాలుగు నెలల పాటు శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్ట్ లు సర్టిఫికెట్ లు ప్రధానం చేసి అభినందించారు.మదివాల్ రాజేశ్వరి కి బ్రౌన్ 1 బెల్ట్, ప్రశస్త కు బ్రౌన్ 1 బెల్ట్,యం. అఖిల్ కు బ్రౌన్ 1 బెల్ట్, భావేశ్ నాయుడు కు బ్రౌన్ 1 బెల్ట్,శివ శంకర్ కు బ్రౌన్ బెల్ట్, బృంద నాయుడు కు మెరూన్ బెల్ట్, ముకుంద కు మెరూన్ బెల్ట్, అభిరామ్ కు బ్రౌన్ 1 బెల్ట్, యం.అమూల్య కు బ్రౌన్ 3 బెల్ట్,స్రవంతి మెరూన్ బెల్ట్. నరసింహ కు బ్లు బెల్ట్. రాజన్ కు యెల్లో బెల్ట్. లను ప్రధానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరాటే అనేది దేహ దారుఢ్యానికి సంబందించినది అని నేటి ఆధునిక కాలంలో పతి ఒక్క విద్యార్థి,విద్యార్థిని కరాటే తప్పని సరిగా నేర్చుకోవాలని, ప్రతి రోజు వ్యాయామం చేస్తుండాలని, అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రతి ఒక్కరు బ్లాక్ బెల్ట్ వరకు శిక్షణ పొంది మాస్టర్ అశోక్ లాగే అందరికీ ఉచిత శిక్షణ అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అశోక్ మాస్టర్, మాస్టర్ అనురాధ,షి, టీమ్ పోలీస్ బాలరాజు,బ్లాక్ బెల్ట్ విద్యార్థులు అక్షర,మహేశ్వరి,మహేష్,అభిలాష్, రాకేష్,పూజా, పేరెంట్స్, అశోక్,నారాయణ,రఘు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిజినెస్



## 5 ఏళ్లకే లక్షకు రూ. 51 లక్షలు..
### ఇప్పుడు 1 షేరుకు 5 షేర్లు ఇస్తోన్న కంపెనీ



స్మాల్ క్యాప్ కేటగిరిలోని చెందిన జెమ్స్ అండ్ జ్యూవెలరీ సర్వీసెస్ సెక్టార్ కంపెనీ మినీ డైమండ్స్ ఇండియా లిమిటెడ్ తమ వాటాదారులకు శుభవార్త చెప్పింది. ఈ కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ఇటీవలే సమావేశమై స్టాక్ స్ప్లిట్ చేయడానికి ఆమోదం తెలుపినట్లు కంపెనీ వెల్లడించింది. ఇక తాజాగా ఈ స్టాక్ స్ప్లిట్ రికార్డు డేట్ డిసెంబర్ 2గా నిర్ణయించినట్లు కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ద్వారా వెల్లడించింది. మరోవైపు ఈ కంపెనీ షేరు గత 5 ఏళ్ల కాలంలో ఏకంగా 5187 శాతం లాభాన్ని అందించి మల్టీబ్యాగర్ స్టాక్స్‌లో ఒకటిగా నిలిచింది. అలాగే స్టాక్ స్ప్లిట్ తర్వాత ప్రస్తుతం రూ. 140 వద్ద ఉన్న షేర్ ధర రూ. 28 స్థాయికి దిగిరానుంది. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. నవంబర్ 13వ తేదీన జరిగిన కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో కంపెనీల చట్టం 2013 లోని సెక్షన్ 61 కి అనుగుణంగా 1:5 రేషియోలో స్టాక్ స్ప్లిట్ చేయడానికి ఆమోదం లభించింది. దీని అర్థం రూ. 10 ఫేస్ వ్యాల్యూ ఉన్న 1 ఈక్విటీ షేరుని రూ. 2 ఫేస్ వ్యాల్యూ ఉండేలా 5 ఈక్విటీ షేర్లుగా విభజిస్తారు. అయితే తాజాగా ఈ స్టాక్ స్ప్లిట్‌కి అర్హులైన షేర్ హోల్డర్లను నిర్ణయించే రికార్డు తేదీని డిసెంబర్ 2, 2025గా డైరెక్టర్స్ బోర్డు నిర్ణయించినట్లు కంపెనీ తెలిపింది.

## జియో యూజర్లకు గుడ్‌న్యూస్..

గత కొద్దిరోజుల కిందట భారతీయ టెలికం రెగ్యులేటరీ అథారిటీ అన్ని టెలికాం కంపెనీలను కాలింగ్, ఎస్ఎంఎస్‌తో మాత్రమే చౌక రీఛార్జ్ ప్లాన్లను తీసుకురావాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రముఖ ప్రైవేట్ టెలికం సంస్థ రిలయన్స్ జియో కాలింగ్, ఎస్ఎంఎస్‌తో రెండు తక్కువ ధర రీఛార్జ్ ప్లాన్స్‌ను ప్రవేశపెట్టింది. జియో తన వెబ్‌సైట్‌లో రెండు కొత్త వాయిస్ ఓన్లీ ప్లాన్‌లను జాబితా చేసింది. ఇందులో యూజర్లకు 365 రోజుల వరకు వ్యాలిడిటీని పొందు తారు. డేటా ఉపయోగించని వారికి ఈ ప్లాన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. జియో ఈ ప్లాన్ ముఖ్యంగా కాలింగ్, ఎస్ఎంఎస్ మాత్రమే ఉపయోగించే వారి కోసం తీసుకువచ్చింది. ఇందులో డేటా మాత్రం అందుబాటులో ఉండదు. ఈ రెండు ప్లాన్స్ రూ.458కి 84 రోజుల వ్యాలిడిటీ, రూ.1958కి 365 రోజుల చెల్లుబాటు ఉంటుంది. జియో కొత్త రూ.458 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌లో యూజర్లు అపరిమిత కాలింగ్, వెయ్యి ఉచిత ఎస్ఎంఎస్‌లు పొందు తారు. దాంతో పాటు వినియోగదారులు జియో సినిమా, జియో టీవీ వంటి యాప్‌లకు కూడా ఉచిత యాక్సెస్ పొందుతారు. ఈ ప్లాన్ ప్రత్యేకంగా కాలింగ్, ఎస్ఎంఎస్ మాత్రమే ఉపయోగించే యూజర్ల కోసం మాత్రమే తీసుకువచ్చింది. ఈ ప్లాన్‌లో భారతదేశం అంతటా ఏ నెట్‌వర్క్‌లోనైనా అపరిమిత కాల్స్, ఉచిత నేషనల్ రోమింగ్ సర్వీస్ ఆఫర్ చేస్తున్నది. జియో కొత్త రూ.1958 ప్రీపెయిడ్ ప్లాన్ 365 రోజుల దీర్ఘకాలిక వ్యాలిడిటీతో వస్తుంది.

## అమెరికా కొత్త ఆంక్షలతో రష్యా చమురు దిగుమతులపై భారం

సమీప భవిష్యత్‌లో రష్యా నుంచి మన దేశ చమురు దిగుమతులు గణనీయంగా తగ్గొచ్చని, అయితే పూర్తిగా ఆగిపోవని విశ్లేషకులు అంటున్నారు. రష్యా చమురు సంస్థలపై అమెరికా కొత్త ఆంక్షలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయని తెలిపారు. రష్యా సంస్థలు రాస్‌నెఫ్ట్, లుకోయిల్.. వాటి అనుబంధ సంస్థలపై అమెరికా ఆంక్షలు నవంబరు 21 నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో ఈ సంస్థలతో అనుబంధ కలిగిన కంపెనీలపైనా ప్రభావం పడింది. ఈ ఏడాది రష్యా నుంచి మన దేశ ముడిచమురు దిగుమతులు రోజుకు సగటున 1.7 మిలియన్ బ్యారెళ్లుగా ఉన్నాయి. రిఫైనరీ సంస్థలు రాయితీ



కొనుగోళ్లను అధికం చేయడంతో గత నెలలో ఇవి రోజుకు 1.8– 1.9 మిలియన్ బ్యారెళ్లుగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అయితే డిసెంబరు, జనవరిలో మాత్రం దిగుమతులు గణనీయంగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. సమీపకాలంలో రోజుకు 4 లక్షల బ్యారెళ్లకు పరిమితం కావొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సాధారణంగా ముడిచమురు కోసం మన దేశం ఎక్కువగా పశ్చిమాసియాపై ఆధారపడుతుంది. అయితే 2022ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పైయుద్ధం ప్రారంభమైన తర్వాత, రష్యాపై అమెరికా, ఐరోపా దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో రాయితీధరలకే చమురును ఇస్తున్న కారణంగా తక్కువసమయంలోనే రష్యా నుంచి మన చమురు దిగుమతులు 1 శాతం నుంచి 40శాతానికి పెరిగాయి. నవంబరుకుభారత్‌కుఅతి పెద్దచమురు సరఫరాదారుగా రష్యా కొనసాగుతోంది.

### ఎగుమతి ప్రోత్సాహక మిషన్ అమలుకు మార్గదర్శకాలు



రూ.25,060 కోట్ల ఎగుమతి ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం) అమలు కోసం మార్గదర్శకాలు ఈ వారంలో విడుదలయ్యే అవకాశం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. అమెరికా విధించిన అధిక సుంకాలను ఎదుర్కొనేందుకు ఎగుమతిదార్లకు సాయం అందించడానికి, 2025–26 నుంచి ప్రారంభమయ్యే 6 ఆర్థిక సంవత్సరాలకు రూ.25,060 కోట్లతో ఈపీఎంను ప్రభుత్వం నవంబరు 12న ఆమోదించిన సంగతి విదితమే. ఈ మిషన్ నిర్యత్ ప్రోత్సాహన్ (రూ.10,401 కోట్లు), నిర్యత్ దిశ (రూ.14,659 కోట్లు) అనే రెండు ఉప పథకాల ద్వారా అమలు కానుంది. 'ఎగుమతి ప్రోత్సాహక మిషన్ కోసం మార్గదర్శకాలు త్వరలో విడుదలవుతాయి. పరిశ్రమకు ప్రయోజనా లు అందించేందుకు వాటితో ఎలా ప్రయోజనం పొందగలదో ఆ వివరాలు వచ్చే వారం విడుదల అవుతాయని నేను భావిస్తున్నాను' అని మంత్రి వెల్లడించారు. ఈ మిషన్ కింద అధిక సుంకాలతో ప్రభావితమైన వస్త్రాలు, తోలు, రత్నాలు, ఆభరణాలు, ఇంజినీరింగ్ వస్తువులు, సముద్ర ఉత్పత్తు లు వంటి రంగాలకు ప్రాధాన్యత మద్దతు ఉంటుంది. ఈ రంగాలు అమెరికా మార్కెట్లో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. అధిక సుంకాల కారణంగా, అక్టోబరులో అమెరికాకు భారత్ నుంచి ఎగుమతులు 8.58 శాతం తగ్గి 6.3 బిలియన్ డాలర్ల (సుమారు రూ.56,000 కోట్ల)కు చేరాయి.

## జొమాటో, స్విగ్గీకి పోటీగా.. ఫుడ్ డెలివరీలోకి మ్యాజిక్‌పిన్-రాపిడో

దేశంలో ప్రస్తుతం ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ లో జొమాటో, స్విగ్గీలదే ఆధిపత్యం. ఈ రెండు సంస్థల్లోనే నిత్యం లక్షల మంది ఫుడ్ ఆర్డర్ చేస్తుంటారు. అయితే, ఈ ఆధిపత్యాన్ని అధిగమించేందుకు మరో సంస్థ రానుంది.అందుకోసం మ్యాజిక్ పిన్, రాపిడో సంస్థలు జట్టు కట్టాయి. మూడో అతిపెద్ద ఫుడ్ డెలివరీ యాప్ అయిన మ్యాజిక్ పిన్ తన రెస్టారెంట్ నెట్‌వర్క్‌ను రాపిడో కు చెందిన ఓన్లీ ప్లాట్ ఫాంతో అనుసంధానం చేయనున్నట్లు తెలుస్తోంది. ఫుడ్ డెలివరీలో జొమాటో, స్విగ్గీల ఆధిపత్యం తగ్గించడమే లక్ష్యంగా ఈ భాగస్వామ్యం ఏర్పడినట్లు



తెలుస్తోంది.ఆగస్టు నెలలోనే బెంగళూరు కేంద్రంగా ప్రారంభమైన ఓన్లీ ఇతర నగరాలకు విస్తరించే ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇందులో భాగంగానే ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరినట్లు సమాచారం. ఆన్‌బోర్డింగ్ పూర్తయ్యే నాటికి దేశవ్యాప్తంగా 80 వేల కంటే ఎక్కువ రెస్టారెంట్లను రాపిడో ఓన్లీ యాక్సెస్ చేసుకోవాలనే ప్రణాళికలో ఉందట. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో రాపిడో డెలివరీ ఫ్లీట్‌ను వినియోగించుకునే అవకాశం మ్యాజిక్ పిన్‌కు లభించనుంది.'మర్చంట్ టీమ్ ద్వారా రెస్టారెంట్లను నేరుగా ఆన్ బోర్డ్ చేసుకోవడమే రాబిడో ప్రధాన విధానం. కొన్ని సిటీల్లో మ్యాజిక్ పిన్ తో లాజిస్టిక్స్ పార్ట్నర్లుగా సైతం కలిసి పని చేయనున్నాం. మా కెప్టెన్ ఫ్లీట్ చివరి దశ డెలివరీలను నిర్వహించనుంది. వ్యాపారుల కోసం నమ్మకంగా, చవకైన, డెలివరీ పరిష్కారాలను అందించాలనేదే మా లక్ష్యం' అని రాపిడో అధికార ప్రతినిధి ఈ–మెయిల్ ద్వారా వెల్లడించారు. అయితే, మ్యాజిక్ పిన్ నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఓ జాతీయ మీడియా పేర్కొంది. మ్యాజిక్ పిన్, రాపిడో కలయికతో ఈ రంగంలో కొంత చలనం తెచ్చే అవకాశం ఉన్నా ఫుడ్ డెలివరీలో నెగ్గడం అంత ఈజీ కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.రైడర్ల పారితోషికాలు, డెలివరీ ఖర్చులు, కస్టమర్లకు ఆఫర్ల మధ్య బ్యాలెన్స్ చేసుకోవడం వంటివి ఉంటాయి. బ్రాండ్లు, రెస్టారెంట్లతో సంబంధాల బలోపేతం సైతం ఒక సవాలేనని అంటున్నారు. అన్నింటికన్నా వినియోగదారుల విశ్వాసాన్ని గెలుచుకోవడం అనేది పెద్ద పరీక్షగా చెబుతున్నారు. ఏళ్ల తరబడి విశ్వసనీయత, వేగం ఆధారంగా జొమాటో, స్విగ్గీలు ఈ రంగంలో బలమైన పునాదులు వేసుకున్నాయని అంటున్నారు.

## కొంపముంచిన ముత్తుస్వామి... భారత్‌కు కష్టమేనా

గువహటి వేదికగా భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 489 పరుగులకు ఆలౌటైంది. 247/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆట ప్రారంభించిన ప్రొటీస్.. భారత బౌలర్లను విసిగించాడు. అసలైన టెస్ట్ ఆటతీరుతో దక్షిణాఫ్రికా బ్యాటింగ్‌ను ముందుకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలోనే తన కెరీర్‌లో తొలి టెస్ట్ సెంచరీ సాధించాడు. ఏడో వికెట్‌కు వెర్రైన్‌తో కలిసి 236 బంతుల్లో 88 పరుగులు






జోడించిన ముత్తుస్వామి.. ఆ తర్వాత జాన్సెన్‌తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. 106 బంతుల్లోనే 97 పరుగులు జోడించి.. జట్టు స్కోరును 400 పరుగుల మార్కు దాటించాడు. మొత్తంగా 206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 109 పరుగులు చేసి, ఔట్ అయ్యాడు. ఇక తొమ్మిదో స్థానంలో వచ్చిన మార్కో జాన్సెన్ వన్డే తరహాలో బ్యాటింగ్ చేశాడు. ఓ దశలో సెంచరీ చేసేలా కనిపించిన అతడు.. 91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్స్‌లతో 93 పరుగులు చేసి.. చివరి వికెట్‌గా వెనుదిరిగాడు. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్ (49), టెంబా బవుమా (41), మార్‌క్రమ్ (38), రికెల్టన్ (35), వెరైన్ (45) రాణించారు. దీంతో దక్షిణాఫ్రికా 489 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ అత్యధితంగా 4 వికెట్లుతీశాడు. రవీంద్రజడేజా, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా రెండేసి వికెట్లు తీశారు. ఇక రెండో రోజు ఆటముగిసే సమయానికి భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 9 పరుగులు చేసింది. వెలుతురు లేమి కారణంగా అంపైర్లు ఆటను కాస్త ముందుగానే ముగించారు. ప్రస్తుతం భారత్ 6.1 ఓవర్లలో 9/0తో నిలిచింది. క్రీజు లో కేఎల్ రాహుల్ (2), జైశ్వాల్ (7) ఉన్నారు. ఈ మ్యాచ్‌లో భారత్ గెలవాలంటే వేగంగా పరుగులు చేయడంతో పాటు.. రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికాను తక్కువ స్కోరుకే ఆలౌట్ చేయాలి.

ముత్తుస్వామి, మార్కో జాన్సెన్ రాణించడంతో భారీ స్కోరు చేసింది. ఏకంగా 151.1 ఓవర్లు బ్యాటింగ్ చేసి.. 489 పరుగులు చేసింది. దీంతో టెస్ట్‌లో తిరుగులేని స్థితిలో నిలిచింది. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 4 వికెట్లు తీయగా, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా రెండేసి వికెట్లు తీశారు. సొంతగడ్డపై ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగిన భారత్‌కు.. సౌతాఫ్రికా బ్యాటర్లు సవాల్ విసిరారు. రెండో రోజు మరో 50–100 పరుగుల లోపే ఆ జట్టును ఆలౌట్ చేయాలనే ప్లాన్‌తో టీమిండియా బౌలర్లు బరిలోకి దిగారు. కానీ దక్షిణాఫ్రికా బ్యాటర్లు మాత్రం గొప్పగా బ్యాటింగ్ చేశారు. ఏడో స్థానంలో బ్యాటిం గ్‌కు వచ్చిన సెనురాన్ ముత్తుస్వామి


## స్మృతి మంధాన పెళ్లి వాయిదా

టీమిండియా మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్ వివాహం అకస్మాత్తుగా వాయిదా పడింది. ముహూర్తం ప్రకారం నవంబర్ 23 ఆదివారం అంటే ఈరోజు స్మృతి మంధాన పెళ్లి జరగాల్సి ఉంది.మహారాష్ట్రలోని సాంగ్లిలో ఈ పెళ్లి కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. హల్దీ వేడుక కూడా ఘనంగా జరిగింది. అయితే ముహూర్తానికి కొన్ని గంటల ముందు స్మృతి మంధాన తండ్రి శ్రీనివాస్ హార్ట్ ఎటాక్‌కు గురయ్యారు! ఆయనను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. దీంతో స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్‌ల పెళ్లి వాయిదా పడింది. మహారాష్ట్రలోని సాంగ్లిలో ఉన్న స్మృతి మంధాన కొత్త ఇంట్లో కొన్ని రోజుల క్రితమే పెళ్లి వేడుకలు ప్రారంభమయ్యాయి. మహిళల వన్డే ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యురాలిగా ఉన్న



స్మృతి మంధాన.. ఆ సంతోషం మర్చిపోకముందే పెళ్లికి రెడీ అయింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చకచకా జరిగిపోయాయి. ఈ వేడుకకు టీమిండియా మహిళా క్రికెటర్లు సైతం హాజరయ్యారు. హల్దీ ఫంక్షన్‌లో డ్యాన్స్‌లు చేస్తూ హంగామా చేశారు. ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు వివాహం జరగాల్సిందని సమాచారం. కానీ స్మృతి మంధాన తండ్రి శ్రీనివాస్ అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యారు. ఆయనకు గుండెపోటు వచ్చింది! ఊహించని ఈ పరిణామానికి కుటుంబ సభ్యులతో పాటు పెళ్లికి వచ్చిన అతిథులు కూడా షాక్ అయ్యారు. దీంతో కాసేపట్లో పెళ్లి జరగాల్సి ఉండగా.. వేడుకల వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. స్మృతి మంధాన తండ్రిని వెంటనే ఆంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. దీంతో ప్రస్తుతానికి పెళ్లి వాయిదా వేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. ఈ విషయాన్ని స్మృతి మంధాన మేనేజర్ తుహిన్ మిశ్రా వెల్లడించారు. 'శ్రీనివాస్ మంధాన ఈ రోజు ఉదయం టిఫిన్ చేసే సమయంలో అస్వస్థతకు గురయ్యారు. ఆయన కోలుకుంటారని అనుకున్నాం. కానీ ఆ తర్వాత పరిస్థితి మరింత దిగజారింది. దీంతో ఆయనను ఆసుపత్రికి తరలించాం. తన తండ్రి పూర్తిగా కోలుకునే వరకు పెళ్లి చేసుకోకూడదని ఆమె నిర్ణయించుకుంది' అని తుహిన్ మిశ్రా చెప్పారు. కాగా ప్రస్తుతం శ్రీనివాస్ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఆయన కొన్ని రోజులు ఆసుపత్రిలోనే ఉండాల్సి ఉంటుందని.. సమాచారం.

## సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు భారత జట్టు ప్రకటన.. తాత్కాలిక కెప్టెన్‌గా కేఎల్ రాహుల్



దక్షిణాఫ్రికాతో నవంబర్ 30 నుంచి జరగనున్న 3 వన్డేల సిరీస్ కోసం భారత సెలక్షన్ కమిటీ.. ఆదివారం జట్టును ప్రకటించింది. రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గాయాలతో దూరం కావడంతో కేఎల్ రాహుల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించింది. దీంతో రెండేళ్ల తర్వాత రాహుల్.. తిరిగి భారత జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌తో పోలిస్తే.. ఈ సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో పలు మార్పులు చేసింది బీసీసీఐ. ఆస్ట్రేలియాతో సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన.. తిలక్ వర్మ, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, రుతురాజ్ గైక్వాడ్‌ను సౌతాఫ్రికాతో సిరీస్‌కు ఎంపిక చేసింది. అక్షర్ పటేల్, మహమ్మద్ సిరాజ్‌లను జట్టు నుంచి తప్పించింది. పంత్ జట్టులోకి వచ్చినప్పటికీ ధ్రువ్ జురెల్ తన స్థానాన్ని నిలుపుకున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు స్పిన్నర్ కోటాలో చోటు దక్కించుకున్న అక్షర్ పటేల్.. రవీంద్ర జడేజా రీఎంట్రీతో జట్టులో చోటు కోల్పోయాడు. శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్‌ల స్థానంలో తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్‌లు ఎంపికయ్యారు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు బ్యాటింగ్ భారాన్ని మోయనున్నారు. ఈ సిరీస్ ద్వారా జైశ్వాల్.. వన్డేల్లోకి ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. హార్దిక్ పాండ్యా అందుబాటులో లేకపోవడంతో నితీశ్ కుమార్ రెడ్డికి స్థానం దక్కింది. రోహిత్ శర్మ, యశస్వి జైశ్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్, వికెట్ కీపర్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్, ధ్రువ్ జురెల్.

## మొట్టమొదటిసారిగా నిర్వహించిన మహిళల అంధుల టీ20 ప్రపంచకప్‌ను కైవసం



భారత మహిళల అంధుల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. మొట్టమొదటిసారిగా నిర్వహించిన మహిళల అంధుల టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుని సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కొలంబో వేదికగా జరిగిన ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. టోర్నమెంట్ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా టైటిల్‌ను ముద్దాడింది.ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు నేపాల్ బ్యాటర్లు తడబడ్డారు. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి నేపాల్ జట్టు 114 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం 115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు, కేవలం 12.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఖులా షరీర్ 27 బంతుల్లో 4 ఫోర్లతో అజేయంగా 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.నవంబర్ 11న ఢిల్లీలో ప్రారంభమైన ఈ టోర్నీలో భారత్, నేపాల్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, శ్రీలంక, అమెరికా జట్లు పాల్గొన్నాయి. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై 9 వికెట్ల తేడాతో గెలిచి భారత్ ఫైనల్‌కు చేరింది. ఈ చారిత్రక విజయం దేశంలో అంధుల క్రికెట్‌కు మరింత గుర్తింపు, ప్రోత్సాహం లభించడానికి మార్గం సుగమం చేస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

# చక్కని ఆరోగ్యం

## చలికాలంలో బరువు పెరిగే సమస్య.. ఈ ఫుడ్స్‌తో పరిష్కారం




వింటర్ సీజన్‌లో చలి వల్ల శరీరం మెటబాలిజం స్లో అవుతుంది, క్రేవింగ్స్ పెరుగుతాయి. అంతేకాదు, వరుస పండగలు, సెలవుల వల్ల ఎక్కువగా తినడం, దాని వల్ల బరువు పెరగడం సాధారణం. వింటర్ సీజన్‌లో చలి వల్ల శరీరం మెటబాలిజం స్లో అవుతుంది, క్రేవింగ్స్ పెరుగుతాయి. అంతేకాదు, వరుస పండగలు, సెలవుల వల్ల ఎక్కువగా తినడం, దాని వల్ల బరువు పెరగడం సాధారణం. అయితే వైద్యుల సలహాతో చిన్న చిన్న టిప్స్? ఫాలో అయితే ఈ సమస్యను పరిష్కరించవచ్చు. కొన్నిరకాల ఆహారపదార్థాలను చలికాలంలో తరచుగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దానివల్ల అధిక బరువు సమస్య ఏర్పడకుండా ముందే జాగ్రత్త పడవచ్చు. వారానికి 3–4 రోజులు ఉదయం పరగడపున తాగితే మంచి ఫలితం ఉంటుంది. ఒక గ్లాస్ నీటిలో 1/2 టీస్పూన్ జీలకర్ర, వాము వేసి 5–10 నిమిషాలు మరిగించి, వడకట్టి తాగాలి. ఇది జీర్ణరసాల ఉత్పత్తిని పెంచి ఉబ్బరం, వికారం తగ్గిస్తుంది. జీరాలోని క్యుమినాల్డెహైడ్ మెటబాలిజం 3% పెంచుతుంది. చలివల్ల శరీరంలో ఉండే వేడి తగ్గించ

జీర్ణక్రియ మందగించకుండా ఉంచేందుకు ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో ఒకటైన సజ్జలను రోటీ లేదా ఖిచ్డీలా చేసుకుని రోజూ తినాలి. 100 గ్రాముల సజ్జల్లో 11 గ్రాములు ఫైబర్, 11 గ్రాములు ప్రోటీన్ ఉంటాయి. ఇది బ్లడ్ షుగర్ స్థిరంగా ఉంచి, ఇన్సులిన్ స్పైక్‌లను అరికట్టుతుంది. వీటిని డైట్?లో చేర్చుకోవడం వల్ల వారానికి 0.5–1 కేజీ బరువు తగ్గవచ్చని పలు అధ్యయనాల్లో తేలింది. చలికాలంలో శరీరాన్ని వేడిగా ఉంచేందుకు ఇవి బాగా సహకరిస్తాయి. జొన్నలను రకరకాల రూపాల్లో తీసుకోవచ్చు. రొట్టె, అంబలి, ఉప్మా, దోశలు.. ఇలా రకరకాల వెరైటీలను చేసుకుని తినవచ్చు. జొన్నల లో–గ్లైసెమిక్ ఇండెక్స్ (55) వల్ల క్రేవింగ్స్ తగ్గుతాయి. ఫైబర్ ఎక్కువ కాబట్టి, కడుపు నిండుగా ఉన్న భావన కలుగుతుంది. హార్వర్డ్ స్టడీ ప్రకారం, జొవర్ లాంటి మిల్లెట్స్ ఊబకాయం రిస్క్‌ను 20% తగ్గిస్తాయి. వీటిలో ఐరన్, మెగ్నీషియం పుష్కలంగా ఉండటం వల్ల శరీరానికి కావలసిన శక్తి అందుతుంది. రాగి సంకటి, రాగి అంబలి, దోశలు, రొట్టెలు, ఇడ్లీలు అంటూ చాలా రకాల వెరైటీలు చేసుకోవచ్చు. రాగుల్లో కాల్షియం (344 మి.గ్రా/100గ్రా) ఎక్కువ కాబట్టి, థైరాయిడ్ పనితీరు మెరుగుపడుతుంది. మెటబాలిజం పెరుగుతుంది. యూనివర్సిటీ ఆఫ్ టొరొంటో అధ్యయనం ప్రకారం రాగి డైట్‌తో 4 వారాల్లో 2–3 కేజీల బరువు తగ్గవచ్చు. చలికాలంలో ఎముకల ఆరోగ్యానికి ఇవి మంచి ఔషధంగా పనిచేస్తాయి. రోజూ ఒక గుప్పెడు బాదం, వాల్‌నట్స్, చియా సీడ్స్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిలోని హెల్తీ ఫ్యాట్స్, ప్రోటీన్ వల్ల మెటబాలిక్ రేట్ 10% పెరుగుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ ప్రకారం, ఇవి వింటర్ క్రేవింగ్స్‌ను 30% తగ్గిస్తాయి. బాదంలోని విటమిన్ ఇ చలి వల్ల చర్మం పగలకుండా కాపాడుతుంది. క్యారెట్, బ్రోకలీ, పాలకూరతో చేసిన సూప్?లు తరుచుగా తాగాలి. లో–క్యాలరీ, హై–వాల్యూమ్ కాబట్టి కడుపు నిండుగా ఉంటుంది. సూప్ డైట్‌తో వారానికి కిలో బరువు తగ్గవచ్చని పలు అధ్యయనాలు చెబుతున్నాయి.

## అతిగా చమటలు పడుతున్నాయా..?

దానికి కూడా చెమటలు పట్టాలి. చెమటలు ఎక్కువగా రావడం వల్ల చర్మానికి సహజంగానే మెరుపు కూడా వస్తుంది. చెమటలు పట్టకపోయినా ఇబ్బందే. అలాగని మరీ ఎక్కువగా చెమటలు పట్టినా కాస్త అనుమానించాల్సిన విషయమే. కొంత మందికి ఫ్యాన్ తిరుగుతున్నా.. ఏసీలో ఉన్నా కూడా చెమటలు పడుతూ ఉంటాయి. శరీరాక శ్రమ లేకుండా చెమటలు పట్టడం ఆరోగ్యానికి అస్సలు మంచిది. దీని వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. శరీరంలో చెమటను తొలగించే గ్రంథులు అతిగా పని చేయడం వల్ల ఈ సమస్య వస్తుంది. విపరీతంగా చెమటలు: కొంత మందికి విపరీతంగా చెమటలు పడుతూ ఉంటాయి. వేసవి కాలంలో అందరికీ ఉక్క పోస్తుంది. శరీరానికి చెమటలు పట్టడం మంచిదే. శరీరంలో ఏమైనా మలినాలు, విష పదార్థాలు ఉంటే అవి చెమట ద్వారా బయటకు పోతాయి. శరీరంలో ఉండే వేడి తగ్గించడానికి కూడా చెమటలు పట్టాలి. చెమటలు ఎక్కువగా రావడం వల్ల చర్మానికి సహజంగానే మెరుపు కూడా వస్తుంది. చెమటలు పట్టకపోయినా ఇబ్బందే. అలాగని మరీ ఎక్కువగా చెమటలు పట్టినా కాస్త అనుమానించాల్సిన విషయమే.



ఈ వ్యాధి కారణం కావచ్చు: మీకు అధికంగా చెమట పడితే అది 'హైపర్ హైడ్రోసిస్' ఉందని చెప్పొచ్చు. దుర్వాసనతో కూడిన చెమట పడుతుంది. చెమట బాగా చెడు వాసన వస్తుంది. దీనికి తోడు బ్యాక్టీరియా తోడైతే.. మరింత దుర్గంధ భరితం అవుతుంది. కాబట్టి వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. ఏం చేయాలి: ఈ చెమట సమస్యను అధిగమించాలంటే.. ఎక్కువ సార్లు స్నానం చేస్తూ ఉండాలి. దీని వలన ఫ్రెష్‌గా ఉన్న ఫీలింగ్ వస్తుంది. వదులుగా ఉండే దుస్తులను ధరించాలి. అధిక చెమట సమస్యతో బాధ పడేవారు సాధారణ సబ్బులు కాకుండా మెడికేటెడ్ సబ్బులు వాడాలి. నీటిని ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి: అధికంగా చెమట సమస్యతో ఇబ్బంది పడేవారు నీటిని ఎక్కువగా తాగుతూ ఉండాలి. నీటిని ఎక్కువగా తాగడం వల్ల డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. బాడీ కూడా హైడ్రేట్‌గా ఉంటుంది. ధనియా వాటర్: అధిక చెమట తగ్గాలంటే.. ధనియాల నీరు ఎంతో చక్కగా పని చేస్తుంది. రాత్రంతా నీటిలో నానబెట్టి.. ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగాలి. ఇలా తాగడం వల్ల చెమట ఎక్కువా పట్టదు. ఖాళీ కడుపుతో ప్రతి రోజూ 5 నానబెట్టిన ఎండు ద్రాక్ష తిన్నా చెమట దుర్వాసన రాకుండా ఉండటమే కాకుండా చెమట ఎక్కువగా పట్టకుండా ఉంటుంది. తీపి ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకుంటే చెమట ఎక్కువగా పట్టదు.

## రోజూ పచ్చివెల్లుల్లి రెబ్బలు రెండు తింటే..

వందేళ్ల ఆయుష్షు మీ సొంతం! వెల్లుల్లి లేకుండా ఏ వంటకం కూడా పూర్తి కాదు. ఆహారంలో వెల్లుల్లిని జోడించడం వల్ల వంటకాలకు ప్రత్యేక రుచి, సువాసన ఇస్తుంది. ముఖ్యంగా వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. వెల్లుల్లి తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వెల్లుల్లి లేకుండా ఏ వంటకం కూడా పూర్తి కాదు. ఆహారంలో వెల్లుల్లిని జోడించడం వల్ల వంటకాలకు ప్రత్యేక రుచి, సువాసన ఇస్తుంది. ముఖ్యంగా వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. వెల్లుల్లి తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వెల్లుల్లి అనేక ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా పచ్చి వెల్లుల్లి తినడం వల్ల పలు ఆరోగ్య సమస్యలను చిటికెలో తరిమేయొచ్చు.

వెల్లుల్లిని అమ్మమ్మ కాలం నుంచి వంటకాల్లో ఉపయోగిస్తున్నారు. ఒంట్లో ఆరోగ్య సమస్యలు ఉంటే, వెల్లుల్లిని పచ్చిగా కూడా తినవచ్చు. ఇది శరీరంపై చికిత్సా ప్రభావాలను అందిస్తుంది. ప్రతిరోజూ పచ్చి వెల్లుల్లి తినడం చాలా ప్రయోజనకరం. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల గొప్ప ప్రయోజనాలు ఉన్నాయి. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో వెల్లుల్లి సహాయపడుతుంది. డయాబెటిస్ కోసం పచ్చి వెల్లుల్లి తప్పక తీసుకోవాలి. దీనితో పాటు పచ్చి వెల్లుల్లి తినడం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలనుకుంటే ప్రతిరోజూ పచ్చి వెల్లుల్లి రెబ్బలు 2 తినడం మంచిది.



## పోషకాల గని బెల్లం..

బెల్లం కాల్షియం, మెగ్నీషియం, విటమిన్లతో నిండిన సహజ స్వీటెనర్. ఇది శరీరానికి శక్తినిచ్చి, జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. రక్తహీనత, ఋతు సమస్యలు, మలబద్ధకం వంటి వాటికి సహాయపడుతుంది. నువ్వులు, పసుపు, నెయ్యి వంటి వాటితో కలిపి తీసుకుంటే రోగనిరోధక శక్తి, జుట్టు ఆరోగ్యం, ఎముకల బలం పెరుగుతాయి. అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన బెల్లం మన పూర్వీకుల గొప్ప కానుక. బెల్లం ఆరోగ్యానికి చాలా మంచిది. తియ్యటి బెల్లంలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలతో సమృద్ధిగా లభిస్తాయి. వీటితో పాటు, ఇందులో విటమిన్లు బి–కాంప్లెక్స్, సి, డి2, ఇ పుష్కలంగా ఉంటాయి. కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, బి–కాంప్లెక్స్, విటమిన్లు సి, డి2, ఇ లతో సమృద్ధిగా ఉంటుంది. దీన్ని తరచుగా తినడం వల్ల శరీరానికి చాలా మేలు జరుగుతుంది. ఇవి శరీరానికి త్వరగా శక్తిని అందించడంలో సహాయపడతాయి. జీర్ణ సమస్యలు, మలబద్ధకం, ఋతు నొప్పులు, రక్తహీనతకు పూర్వీకులు దీనిని ఉపయోగించారు. బెల్లం రక్తహీనత సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. రెట్టింపు ప్రయోజనాల కోసం బెల్లంను కొన్ని పదార్థాలతో కలిపి తీసుకోవచ్చని నిపుణులు అంటున్నారు. నువ్వులు, బెల్లం కలిపి తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు, జ్వరం సమస్యలు తగ్గుతాయి. పప్పు ధాన్యాలతో కలిపి తినడం వల్ల శరీర శక్తి పెరుగుతుంది. ఆకలిని అదుపులో ఉంచుతుంది. పసుపుతో కలిపి తింటే



రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మెంతుల పొడితో కలిపి తీసుకుంటే, శరీరంలో జ్వరం, మంట తగ్గుతుంది. మెంతులతో కలిపి తింటే.. ఇది జుట్టును ఆరోగ్యంగా ఉంచి బూడిద జుట్టును నివారించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. గోందుతో కలిపి తింటే, అది ఎముకల బలాన్ని పెంచుతుంది. పాలిచ్చే తల్లులలో పాల ఉత్పత్తిని పెంచుతుంది. ఆలివ్‌లతో కలిపి తీసుకోవడం వల్ల శరీరం ఫోలిక్ యాసిడ్, ఐరన్‌ను వేగంగా గ్రహించడంలో సహాయపడుతుంది. ఇది చర్మంపై పిగ్మెంటేషన్‌ను కూడా తగ్గిస్తుంది. బెల్లంను నెయ్యితో కలిపి తీసుకోవడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. ధనియాల పొడితో కలిపి తీసుకుంటే, అది ఋతుస్రావం సమయంలో వచ్చే అధిక రక్తస్రావం, నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే, బెల్లం సోంపుతో కలిపి తినడం వల్ల నోటి దుర్వాసన తొలగిపోయి దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.

## మార్నింగ్ లేవగానే చేతులు, కాళ్లల్లో తిమ్మిర్లు వస్తున్నాయా?

మద్యం సేవించడం వల్లఅతిగా మద్యం సేవించడం వల్ల కూడా నరాలు, కణజాలం దెబ్బతింటుంది. ఇందులోని విటమిన్ బి12, ఫోలేట్ వంటి ముఖ్యమైన పోషకాలు తగ్గిపోతాయి. ఇది నరాల మీద చాలా చెడు ప్రభావం చూపుతుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. ఆరోగ్యంగా తినడం, సమయానికి వ్యాయామం చేయడం వంటివి. కానీ కొన్నిసార్లు అలాంటి కొన్ని లక్షణాలు శరీరంలో కనిపించడం ప్రారంభిస్తాయి. అసలు కారణం అర్థం చేసుకోవడం కష్టంగా అనిపిస్తుంది. ఈ సమస్యలలో ఒకటి చేతులు, కాళ్ళలో జలదరింపు. తరచుగా ఈ సమస్య నిరంతరం కూర్చోవడం లేదా నిలబడి ఉండటం, శరీరంలోని ఏదైనా భాగంపై ఎక్కువ సేపు బరువు పెట్టడం వల్ల సంభవిస్తుంది. కానీ మీరు దీన్ని చేయకపోతే, ఇప్పటికీ ఈ సమస్య సంభవిస్తుంది. అప్పుడు మీరు దానికి కారణాన్ని తెలుసుకోవాలి. మధుమేహం వల్ల కాళ్లు, కాళ్లలో, కొన్నిసార్లు చేతులు, చేతుల్లో జలదరింపు ఉంటుంది. రక్తంలో చక్కెర అధిక మొత్తంలో నరాల నష్టం కలిగిస్తుంది. ఈ సమస్య వల్ల శరీరంలోని నరాలకు సరఫరా చేసే రక్తనాళాలు కూడా దెబ్బతింటాయి. నరాలకు తగినంత ఆక్సిజన్ లభించనప్పుడు. అవి సరిగ్గా పని చేయవు. చుట్టుపక్కల కణజాలాల నుండి సిరలపై ఎక్కువ ఒత్తిడి ఉన్నప్పుడు, సిరలు ఎండిపోవడం జరగవచ్చు. శరీరంలోని అనేక భాగాలలోని నరాలు కుదించబడి చేతులు లేదా పాదాలను ప్రభావితం చేస్తాయి. దీనివల్ల జల



దరింపు, తిమ్మిరి లేదా నొప్పి వస్తుంది. కిడ్నీలు శరీరానికి అనుగుణంగా సరిగా పనిచేయనప్పుడు కిడ్నీ ఫెయిల్యూర్ వస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు మూత్రపిండాల వైఫల్యానికి కారణమవుతాయి. మూత్రపిండాలు సరిగా పనిచేయనప్పుడు, ద్రవం, వ్యర్థ పదార్థాలు శరీరంలో పేరుకుపోతాయి. దీని వలన నరాల దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చేతులు, కాళ్ళలో జలదరింపు సమస్య వస్తుంది.

## ఓ స్పూన్ నానబెట్టి 15 రోజుల పాటు ఖాళీకడుపుతో తింటే..

మన ఇంటి వంట గదిలో ఉండే చాలా చిన్న చిన్న పదార్థాలు ఒంట్లో ఎన్నో రోగాలకు శాశ్వతంగా విరుగుడుగా పనిచేస్తాయి. అయితే ఆ విషయాలు, వాటి ఉపయోగాలు మనకు తెలియదు. అలాంటి వాటిలో ఒకటి మెంతులు.. ఉదయం ఖాళీ కడుపుతో మెంతి నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. మన ఇంటి వంట గదిలో ఉండే చాలా చిన్న చిన్న పదార్థాలు ఒంట్లో ఎన్నో రోగాలకు శాశ్వతంగా విరుగుడుగా పనిచేస్తాయి. అయితే ఆ విషయాలు, వాటి ఉపయోగాలు మనకు తెలియదు. అలాంటి వాటిలో ఒకటి మెంతులు.. ఉదయం ఖాళీ కడుపుతో మెంతి నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పురాతన కాలం నుంచి మెంతులు సుగంధ ద్రవ్యాలు, ఔషధ మూలికగా ఉపయోగించబడుతున్నాయి. మెంతి గింజలలో లభించే కరిగే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడుతుంది. ఇది శరీరం ఇన్సులిన్ సెన్సిటివిటీని నియంత్రించడంలో సహాయపడుతుంది. తద్వారా శరీరం కొవ్వుకు బదులుగా చక్కెరను శక్తిగా మార్చడాన్ని సులభతరం చేస్తుంది. మెంతులు శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ లాగా పనిచేసే సహజ సమ్మేళనాలను కలిగి ఉంటాయి. అవి హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడతాయి. మెంతి నీరు తాగడం వల్ల కడుపు శుభ్రపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ పేగుల్లో పేరుకుపోయిన విషాన్ని తొలగించడంలో, జీర్ణక్రియను సులభతరం చేయడంలో, ఆమ్లతను తగ్గించడంలో సహాయపడుతుంది. మెంతి నీటిలోని డీటాక్సిఫైయింగ్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. శరీరం నుంచి టాక్సిన్స్, అదనపు నూనెను తొలగించడంలో కీలకంగా పనిచేస్తాయి. తద్వారా మొటిమలు మాయమై చర్మం సహజంగా మెరుస్తుంది. ఒక టీస్పూన్ మెంతి గింజలను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టి, ఉదయం ఆ నీటిని వడకట్టి ఖాళీ కడుపుతో తాగాలి. విత్తనాలను కూడా తినవచ్చు.





# సినిమా



## హీరోతో మృణాల్ డేటింగ్..?



బాలీవుడ్ లో బాగా రాణిస్తున్నప్పటికీ, సీతా రామంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది మృణాల్ ఠాకూర్. ఈ సినిమాలో చీర కట్టుతో మెరిసిన మృణాల్ ఠాకూర్, ఆ తర్వాత వెనక్కి చూసుకోలేదు. వరుస అవకాశాలతో దక్కించుకుంటూ ముందుకు వెళ్తోంది. అయితే అలాంటి హీరోయిన్ మృణాల్ ఠాకూర్, పెళ్లయిన హీరోతో డేటింగ్ లో ఉన్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. హీరో ధనుష్ తో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ డేటింగ్ లో ఉన్నట్లు చాలా రోజుల నుంచి ప్రచారమైతే సాగుతోంది. దీనిపై ఈ ఇద్దరు ఎక్కడ స్పందించలేదు. అయితే వీళ్ళ డేటింగ్ గురించి మరో సంచలన విషయం బయటకు వచ్చింది. వీరిద్దరూ చాటింగ్ చేసుకున్న లిస్టు వైరల్ గా మారింది. హీరోయిన్ మృణాల్ ఠాకూర్ 'దో దివానే షెహర్ మే' సినిమా టీజర్ తాజాగా విడుదలైంది. అయితే ఈ టీజర్ ను ఇన్ స్టాలో మృణాల్ పోస్ట్ చేశారు. దీనిపై హీరో ధనుష్ రియాక్ట్ అయ్యారు. చాలా బాగుంది అని అర్థం వచ్చేలా ధనుష్ కామెంట్ చేశారు. ఈ నేపథ్యం లోనే లవ్ సింబల్ తో హీరోయిన్ మృణాల్ రిప్లై ఇచ్చారు. దీంతో ధనుష్, మృణాల్ డేటింగ్ నిజమేనని సోషల్ మీడియాలో రచ్చ జరుగుతుంది.

...న్నప్పటికీ కొంతమందికి మాత్రమే పాపులారిటీని దక్కుతుంది. అలాంటి వారిలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ఒకరు.

## అందుకే ఇంత పెద్ద సాహసం చేశా..



యంగ్ హీరోయిన్ ఆండ్రియా జెర్మియా వరుస చిత్రాలతో ఫుల్ ఫామ్‌లో ఉంది. ఇటీవల 'మాస్క్' చిత్రంతో వచ్చి ప్రేక్షకులను అలరించిన ఈ భామ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టస్ చేస్తుండటంతో పాటు నిర్మాతగానూ వ్యవహరిస్తుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆండ్రియా ఓ పెద్ద సాహసమే చేసినట్లు వెల్లడించింది. ఉనాకు ఒక స్టోరీ నచ్చడంతో నిర్మాత చొక్కలింగం తో కలిసి 'మాస్క్' నిర్మించాం. ఇందులో దర్శకుడు వెట్రిమారన్ భాగస్వామి కాదు. మా ప్రాజెక్ట్‌కు ఆయన ఒక మెంటర్ మాత్రమే.ఎన్నో సంవత్సరాలు శ్రమించి ఓ ఇల్లు నిర్మించుకున్నాను. ఆ ఇంటిపై రుణం తీసుకుని ఈ సినిమా తీశాను. ఈ విషయం తెలిసి నన్ను పిచ్చిదానిలా చూశారు. కానీ మూవీస్‌లో వచ్చిన సంపాదనతోనే ఇల్లు నిర్మించాను కాబట్టి నాకు నచ్చిన కథతో మూవీ చేయడం కోసం రుణం తీసుకోవడంలో తప్పులేదని భావించా. అందుకే ఇంత పెద్ద సాహసం చేశాను. నేను నటించిన మనుషి, పిశాచి–2తో మరో మూవీ విడుదల కాకపోవడంతో చాలా బాధపడుతున్నాను. ఇప్పుడు స్వయంగానే నేను ఈ మూడు సినిమాలను విడుదల చేయాలని నిర్ణయించుకున్నాను'' అని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. మొత్తానికి నిర్మాతగా మారిపోతానని క్లారిటీ ఇచ్చింది.

## పైరసీ చూసేవాళ్లను అరెస్ట్ చేయాలి



సినిమాల పైరసీపై ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇటీవలే 'ఐ బొమ్మ' రవి అరెస్టయిన నేపథ్యంలో.. సినిమాల పైరసీపై తెగ చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇలాంటి సమయంలో పైరసీ మూవీలపై రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆడియన్స్ ఎప్పుడూ తక్కువ ఖర్చులో ఏది దొరుకుతుందో అదే చూస్తారని, టెక్నాలజీ ఉన్నప్పుడు పైరసీని ఎవరూ ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. 'ఐ బొమ్మ' రవి వంటి వారిని అరెస్టు చేసి పైరసీకి అడ్డుకట్ట వేయాలని ఇండస్ట్రీ అంతా అనుకుంటున్న సమయంలో వర్మ కొన్ని సూచనలు చేశారు. పైరసీని ఆపితే ఇండస్ట్రీకి వచ్చే డబ్బు కొంచెం పెరుగుతుందంతే తప్ప పరిస్థితిలో భారీగా మార్పు ఏమీ ఉండదని వర్మ అభిప్రాయపడ్డాడు. 'ఐ బొమ్మ' రవి వంటి వాళ్లను హీరోల్లా చూస్తున్న వారిపై మండిపడిన ఆయన.. సినిమాలు పైరసీ చేసే వారితోపాటు చూసే వారిని కూడా నేరస్థులుగానే చూడాలని, ఒక వంద మంది వ్యూవర్స్‌ను అరెస్టు చేస్తే పైరసీ భూతం చాలా తగ్గుతుందని సలహా ఇచ్చారు. దీంతో తను కూడా పైరసీ చూస్తానని ఆర్జీవీ గతంలో ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తున్నారు. ఆ ఇంటర్వ్యూలో ''నాకు ఇంట్రస్ట్ ఉన్న సినిమాల కోసమే థియేటర్‌కి వెళ్తా. లేదంటే నేను కూడా పైరసీలోనే చూస్తా,'' అని ఆయన చెప్పుకొచ్చాడు. కాగా, అరెస్టయిన 'ఐ బొమ్మ' రవికి మద్దతుగా పలువురు సోషల్ మీడియాలో తెగ పోస్టులు పెడుతున్న సంగతి తెలిసిందే.

## నాగచైతన్య కొత్త మూవీ టైటిల్ వచ్చేసింది

అక్కి నేని నాగచైతన్య హీరోగా, 'విరూపాక్ష' ఫేమ్ దర్శకుడు కార్తీక్ దండు దర్శకత్వంలో రూపొందుతున్న కొత్త చిత్రానికి 'వృషకర్మ' అనే శక్తివంతమైన టైటిల్ ప్రకటించారు. ఈ టైటిల్‌ను సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రత్యేకంగా రివీల్ చేశారు. ఆయన ఎక్స్‌లో చైతన్యకు బర్త్ డే శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టర్ షేర్ చేశారు. ఆ పోస్టర్‌లో నాగచైతన్య యాంగ్రీ లుక్‌లో




కనిపిస్తూ అభిమానులను ఆకట్టుకున్నారు. ఈ సినిమా మైథలాజికల్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటోంది. నాగ చైతన్య ఇప్పటివరకు చేసిన పాత్రలతో పోలిస్తే ఇది పూర్తిగా భిన్నంగా ఉండబోతోందని చిత్రబృందం వెల్లడించింది. సినిమాలో మీనాక్షి చౌదరీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాత సితార ఎంటర్ టైన్‌మెంట్స్ ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. 'వృషకర్మ' టైటిల్ గంభీరంగా, శక్తివంతమైన అర్థాన్ని కలిగి ఉండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. టైటిల్ పోస్టర్‌లోని విజువల్స్, బ్యాక్‌డ్రాప్ చూస్తుంటే ఇది ఒక మిస్టరీతో కూడిన యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని స్పష్టంగా తెలుస్తోంది. నాగచైతన్య కెరీర్‌లో కొత్త మలుపు తీసుకురావగల చిత్రంగా అభిమానులు భారీగా ఎదురుచూస్తున్నారు.

## చీరలంటే ఎంతో ఇష్టం

'మజ్ను'తో తెలుగు తెరకు పరిచయమై తన అందంతో కుర్రాళ్లను కట్టిపడేసింది అను ఇమ్మాన్యుయేల్.. ఇప్పుడు 'గర్ల్‌ఫ్రెండ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆమే గురించి ఆసక్తికర విషయాలు. ఇటీవల విడుదలైన రష్మిక మందన, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రల్లో వచ్చిన 'గర్ల్‌ఫ్రెండ్' మూవీలో అను దుర్గగా కీలకపాత్రలో మెరిసింది. తెలుగులో 'కిట్టు ఉన్నాడు జాగ్రత్త', 'ఆక్సిజన్', 'అజ్ఞాతవాసి', 'నాపేరు సూర్య', 'గీత గోవిందం', 'శైలజా రెడ్డి అల్లుడు', 'అల్లుడు అదుర్స్', 'మహా సముద్రం', 'ఊర్వశివో రాక్షసివో', 'రావణాసుర' వంటి సినిమాల్లో నటించింది. 'మజ్ను'లో అను నటనకుగానూ ప్రొడ్యూసర్ గిల్డ్ ఫిల్మ్ అవార్డ్స్ నుంచి ఉత్తమ నటిగా అవార్డు అందుకుంది. ప్రయాణాలు, విహారయాత్రలను ఇష్టపడే అను.. ఎక్కడికి వెళ్లినా ఆ ప్రాంతాల్లో స్ట్రీట్ షాపింగ్ చేస్తుంది. అక్కడి నుంచి గుర్తుగా ఏదో ఒక వస్తువు తెచ్చుకుంటుం



ది. 'చీరలంటే ఎంతో ఇష్టం.. వాటిని కట్టుకుంటే గాల్లో తేలుతున్నట్టు ఉంటుంది' అంటూ ఏ అకేషన్ అయినా తరచూ చీరలు కడుతుంది. ఖాళీ సమయాల్లో మట్టితో పాత్రలు, రకరకాలు ఆకృతులు చేయడం అనుకి నచ్చుతుంది. దాని కోసం ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంది. 'జ్ఞాపకాలు విలువైనవే అయినా కొంతకాలానికి వాటిని మనం మర్చి పోతాం అని అంటారు. కానీ నేను నమ్మను.. ముఖ్యమైన జ్ఞాపకాలన్నింటినీ నేను గుర్తుపెట్టుకుంటాను' అని చెప్పింది. 'టీ అంటే పడి చచ్చిపోతాను. టీ తాగాలనిపిస్తే అసలు సమయం ఎంతైందని కూడా చూడను. అర్ధరాత్రి 2గంటలకు లేచి కూడా ఓ సిప్ వేస్తా' అని అంటోంది. పుస్తకాలు చదువుతుంది. ఇంగ్లీషు నవలలు చదవడం ఆసక్తి. తన గదినిండా పుస్తకాలతో నింపేస్తుంది. చాక్లెట్ కేక్ ఫేవరెట్ డిజర్ట్. కానీ.. 'ఫిట్‌గా ఉండాలంటే దాన్ని రోజూ తినకూడదు' అంటూ ఎప్పుడో ఓ సారి ఆస్వాదిస్తుంది. పెంపుడు జంతువులపై అనుకి ప్రేమ ఎక్కువ. తరచూ వాటి ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేసుకుంటుంది.

## సీఎంతో 'అఖండ-2'

### మూవీ టీమ్ సభ్యులు భేటీ



నంద మూరి బాల కృష్ణ హీరోగా వస్తున్న 'అఖండ–2' సినిమా షూటింగ్ దశ పూర్తయి, విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను లక్నోలో మర్యాదపూర్వకంగా కలిసి అభివాదం చేసింది. ఈ ప్రత్యేక భేటీలో హీరో బాలకృష్ణతో పాటు దర్శకుడు బోయపాటి శ్రీను, నిర్మాత మిర్యాల రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు. యోగికి అఖండ త్రిశూలాన్ని బహూకరించడం ఈ సమావేశంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.మునుపటి భాగం 'అఖండ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలవడంతో, సీక్వెల్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ ఏడాది జనవరిలో ప్రయాగ్ రాజ్‌లో జరిగిన మహాకుంభమేళా సందర్భంగా పలు కీలక యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించినట్టు టీమ్ వెల్లడించింది. ఆ ఘట్టాలు చిత్రానికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించనున్నాయని వారు తెలిపారు. డిసెంబర్ 5న 'అఖండ–2' ప్రేక్షకుల ముందుకు రానుంది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌లో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేస్తున్నారని సమాచారం. కొత్త తారాగణం, ఆకర్షణీయమైన సాంకేతిక విలువలతో ఈ చిత్రం బాలయ్య కెరీర్‌లో మరో మైలురాయి అవుతుందని చిత్రబృందం విశ్వాసం వ్యక్తం చేసింది.

## 'దాషమకాన్' పవర్ ఫుల్ పోస్టర్ విడుదల

వైవిధ్యమైన సినిమాలో ఆకట్టుకుంటోన్న యంగ్ హీరో హరీష్ కళ్యాణ్ కథానాయకుడుగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ 'దాషమకాన్'. ఐడీఏఏ ప్రొడక్షన్స్, థింక్ స్టూడియోస్ బ్యానర్స్‌పై ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను వినీత్ వరప్రసాద్ స్వీయ దర్శక నిర్మాణంలో రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో రాబోతున్న ఈ సినిమా టైటిల్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. టైటిల్ ప్రోమోను గమనిస్తే.. ఊర్లో పేరు మోసిన రౌడీకి చెందిన కిరాయి మనుషులు హీరోని వెతుక్కుంటూ.. ఎలాగైనా చంపాలని ఆయుధాలతో వెంబడిస్తుండగా.. హీరో బాత్రూమ్‌లో ఒకడ్ని వేసేసి తాపీగా బయటకు నడుచుకుని వస్తాడు. దీంతో రౌడీలు బిక్క చచ్చిపోతారు. ఈ సీన్స్‌తో టైటిల్ ప్రోమో ఇంట్రెస్టింగ్‌గా ఉంది. పక్కా మాస్ యాక్షన్ మూవీగా కనిపిస్తోంది. ఈ సినిమాలో హీరో పాత్రలో రెండు షేడ్స్ ఉంటాయనేది తెలుస్తోంది. ఓ షేడ్‌లో పాటలు పాడితే.. మరో షేడ్‌లో మాస్ అవతార్‌లో యాక్షన్‌తో దుమ్మురేపుతుంటాడని సమాచారం. హరీష్ కళ్యాణ్ సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తోన్న ఈ సినిమాలో సత్యరాజ్,సునీల్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. బ్రిట్టో మైకేల్ సంగీతాన్నిఅందిస్తుండగా కార్తీక్ అశోకన్ సినిమాటో గ్రఫీ అందిస్తున్నారు. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



## అంధ మహిళా టీ-20 క్రికెట్ తొలి ప్రపంచ కప్ గెలిచి దేశ గర్వాన్ని ప్రపంచానికి చాటారు

### టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్



విజయవాడ సోమవారం 24 (వుదయం ప్రతినిధి):- అంధ మహిళా టీ-20 క్రికెట్ తొలి ప్రపంచ కప్‌ను భారత జట్టు కైవసం చేసుకోవడం అభినందనీయమని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ నేడొక ప్రకటనలో తెలిపారు. ప్రతికూల పరిస్థితులను, ఎదురుదెబ్బలను ధైర్యంగా ఎదుర్కొని అద్భుత ఆత్మవిశ్వాసం, దృఢ సంకల్పంతో ప్రపంచ కప్‌ను గెలుచుకున్న భారత అంధ మహిళా క్రికెట్ జట్టు దేశ పౌరులకు మహత్తర స్ఫూర్తి అని జట్టు ప్రదర్శనను ఆయన కొనియాడారు. అంతర్జాతీయ వేదికపై దృఢమైన పోరాటపటిమను ప్రదర్శించి, దేశం గర్వించేలా నేపాల్‌పై విజయం సాధించి తొలి టీ-20 ప్రపంచ కప్ టైటిల్‌ను సొంతం చేసుకోవడం చరిత్రాత్మక ఘట్టమన్నారు. భవిష్యత్తులో కూడా భారత జట్టు దేశం తరఫున మరిన్ని విజయాలు సాధించి భారత క్రీడా ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నానని గద్దె క్రాంతి కుమార్ అభిప్రాయపడ్డారు. దేశానికి ప్రపంచం కప్ అందించిన అంధ మహిళా క్రికెట్ జట్టుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన తెలుగుతేజం పి. కరుణ కుమారుకి గద్దె క్రాంతి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రైతన్నా మీకోసం ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ

### నీటి సంఘం నాయకులతో సమావేశం

ఆత్మకూరు నవంబర్ 24 వుదయం ప్రతినిధి రైతన్న పండించే ప్రతీ గింజ,ప్రతీ పంట మన రాష్ట్రానికి బలమని నమ్మే మొదటి వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . అందుకే వారితో కలిసి నడవడానికి,రైతు సమస్యల పరిష్కారానికి నిరంతరం అందరూ తోడుగా ఉండాలని సంకల్పించారు. అన్నదాతకు భరోసా కల్పించే కార్యక్రమాల్లో భాగంగా. తేదీ 26.11.2025 బుధవారం ఉదయం 10.00 గంటలకు.ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో. నూతనంగా ఎంపికైన %నూవీజ% అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని వ్యవసాయ సహకార పరపతి సంఘాల అధ్యక్షులు. కార్యవర్గ సభ్యులు మరియు అన్ని సాగునీటి సంఘాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులతో. వ్యవసాయ,సాగునీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులతో. మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి సమక్షంలో. ప్రత్యేక సమావేశం నిర్వహించుటకు నిర్ణయించడమైనది. కావున సదరు ప్రత్యేక సమావేశంలో అందరూ రైతు ప్రతినిధులు, జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు తప్పక పాల్గొనవలసినదిగా ఆహ్వానించడమైనది.మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి క్యాంప్ కార్యాలయం. తెలియజేసింది.

## అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచారం చేజర్ల టిడిపి పార్టీ



ఆత్మకూరు రూరల్ చేజర్ల నవంబర్ 24 వుదయం ప్రతినిధి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గౌరవనీయులు ఆంధ్ర రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మరియు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు ఆత్మకూరు నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు తాళ్లూరి గిరినాయుడు సూచనలతో ఈ రోజు వ్యవసాయ అధికారులతో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు చేజర్ల మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రతి రైతును అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలోని ప్రతి గడపకు చేరుకుని రైతులకు కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం ముఖ్యంగా అన్నదాత సుఖీభవ రెండవ విడత ప్రయోజనాల గురించి వివరించి వారి అభిప్రాయాలను తెలుసుకోవటం ఈ డోర్ టు డోర్ ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశం.ఈ రోజు నుంచి ఈ కార్యక్రమం ఈ నెల 30 వరకు వ్యవసాయ అధికారులు,కూటమి నాయకులు ప్రతి రైతు ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి,సంక్షేమం కార్యక్రమాల గురించి రైతులకు వివరించి రైతులను ఎక్కువ లబ్ది చేకూర్చాలని ఉద్దేశంతో ఈ ప్రభుత్వం పనిచేస్తుంది.

## రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం

### - టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి
### - అన్నదాత సుఖిభవతో రైతులకు లబ్ధి.



వేంపల్లె, నవంబర్ 24,(వుదయం ప్రతినిధి) : రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని వేంపల్లె మండలం టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. సోమవారం మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ షబ్బీర్, ఇతరత్రా టిడిపి శ్రేణులతో కలిసి అన్నదాత సుఖిభవ పథకం అమలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖిభవ కింద రెండో విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయబడిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం కేవలం రైతులను పావులుగా వాడుకుని నమ్మించి మోసం చేసినట్లు ఆరోపించారు. సిఎం చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తోందన్నారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం గుర్తింపు సాధించిందని, రైతుల పట్ల చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణాధ్యక్షుడు వేమాకుమార్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్, నాయకులు డక్కారమేష్, జబిబుల్లా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై అవగాహన కు హెల్మెట్ , ఆటోల ర్యాలీని ప్రారంభించిన

- ❖ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్
- ❖ హెల్మెట్ ధరించి అవగాహన బైక్ ర్యాలీ లో పాల్గొన్న... జిల్లా ఎస్పీ.
- ❖ ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాల్సిందే.



కర్నూలు నవంబర్ 24 (వుదయం ప్రతినిధి): సోమవారం కర్నూలు జిల్లా కేంద్రంలో ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించేందుకు హెల్మెట్ , ఆటోల ర్యాలీ ని కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే విధంగా అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హెల్మెట్ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు.హెల్మెట్ ధరించి అవగాహన బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ అవగాహన ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రారంభమై కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్,కలెక్టరేట్ మీదుగా సి. క్యాంపు సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాతో మాట్లాడుతూ. సోమవారం ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా కర్నూలు ట్రాఫిక్ పోలీసులు రోడ్డు ప్రమాదాలు జరిగిన ఆడియోలను ఆవిష్కరించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ ధరించి ఉంటే చనిపోకుండా బతికి బయటపడే అవకాశం ఉండేదేమో అనే విధంగా భాధితుల కుటుంబాలు చెప్పడం జరిగిందని, ఆ రోడ్డు ప్రమాదాల విడియోలతో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ భాధ్యతగా హెల్మెట్ ధరించాల్సిందేన్నారు మొదటి సారిగా జరిమానాలు విధించకుండా హెల్మెట్ ధారణ పై అవగాహన కల్పిస్తామన్నారు. తర్వాత కౌన్సిలింగ్ చేస్తామన్నారు. రాబోయే రోజులలో ద్విచక్ర వాహనదారులు ఐ ఎస్ ఐ - మార్క్ ఉన్న హెల్మెట్లను ధరించాల్సిందేన్నారు. అందరూ హెల్మెట్లు కొనుగోలు చేసి బైకులు నడిపే విధంగా, హెల్మెట్లు వినియోగించే విధంగా సమయం ఇస్తామన్నారు. సాయంత్రం వేళల్లో పట్టణంలోని రద్దీ ప్రాంతాలు, ట్రాఫిక్ జంక్షన్ లలో రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన విడియోలతో పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. రోడ్డు ప్రమాదాల విడియోలను చూసి ఆ భయంతోనైనా ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లు ధరించి బైక్ లు నడిపేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గించేందుకు గట్టిగా కృషి చేస్తామన్నారు. రోడ్డు భద్రత పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు , అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పౌరుడు తన భద్రతకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు, ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు చేపడుతున్నారన్నారు. ఈ అవగాహన ర్యాలీ లో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, సిఐలు మన్సురుద్దీన్, విక్రమసింహా, తేజా మూర్తి, చంద్రబాబునాయుడు, మధుసుధన్ రావు, పార్థసారథి, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సై లు, ట్రాఫిక్ పోలీసులు, సివిల్, ఎఆర్, ఆయా షోరూం యువకులు, ఆటోల డ్రైవర్లు పాల్గొన్నారు.

# జి.జి.హెచ్ లో పేపర్ లెస్ సేవల కు ఏర్పాటు చేయండి

- ♦ వైద్య పరీక్షలు, మందుల కోరకు రోగులను బయటకు పంపరాదు
- ♦ రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలి
- ♦ పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్



కర్నూలు , నవంబర్ 24 వుదయం ప్రతినిధి :- కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పేపర్ లెస్ సేవలు అందుబాటులోకి తీసుకొని రావాలని , రోగులకు పరీక్షలు మరియు మందులకు బయటకు రెఫర్ చేయరాదని వారికి ఉత్తమ వైద్య సేవలు అందించాలని మంత్రి టి.జి. భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కర్నూలు సర్వజన ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీ అభివృద్ధి కమిటీ సమావేశాన్ని పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ మెడికల్ కాలేజ్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నెక్స్ట్ జెన్ సాఫ్ట్వేర్ ను వినియోగించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని సేవలు పేపర్ లెస్ గా వైద్య సేవలు అందించే చర్యలు తీసుకోవాలని , అందుకు అవసరమైన కంప్యూటర్లు , ప్రింటర్లు , నైపుణ్యం సమకూర్చుకోవడానికి మరియు సాఫ్ట్వేర్ పై అవగాహన కల్పించే చర్యలు తీసుకోవాలని ఎన్.ఐ.సి డి.ఐ.ఓ ప్రవీణ్ రెడ్డి ని మంత్రి ఆదేశించారు.ఎటువంటి పరిస్థితుల్లోనూ రోగులకు అన్ని పరీక్షలు , మందులు ఆసుపత్రిలోనే ఏర్పాటు చేయాలని వాటి కొరకు రోగులను బయటకు పంపే చర్యలు ఉండరాదని , రోగులకు ఉత్తమ వైద్య సేవలు పూర్తిగా అందే చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.విదేశాల్లో ఉన్న కర్నూలు కాలేజ్ లో చదివిన డాక్టర్లు 50 కోట్ల రూపాయలు వెచ్చించి నాలెడ్జ్ సెంటర్ ను స్థాపించడానికి ముందుకు వచ్చారని వారికి అనుకూలమైన ప్రదేశం లో స్థలాన్ని కేటాయించాలని అందుకు గాను మెడికల్ కాలేజీ యాజమాన్యం , సిబ్బంది మరియు విద్యార్థులు పూర్తిగా సహకరించాలని మంత్రి కోరారు. వేల మందికి వైద్య సేవలు అందిస్తున్న కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఒక ఎలక్ట్రికల్ ఇంజనీర్ ను కేటాయించవలసిందిగా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్ ను మంత్రి ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు జనరేటర్లు ఆటోమేటిగ్గా పనిచేసి విద్యుత్ అందించే చర్యలు సమర్థవంతంగా ఉండే చర్యలు తీసుకుంటూ ఉండాలని ఆదేశించారు. ఐసీయూలో ఉన్న ఎయిర్ కండిషన్ యూనిట్ల వివరాలు వాటి మెయింటినెన్స్ విషయాలు , ఆసుపత్రికి కావలసిన కంప్యూటర్లు , ప్రింటర్లు , కంటి ఆసుపత్రికి కావలసిన ఓటీఎస్ మిషిన్ , క్యాన్సర్ ఆసుపత్రికి రావలసిన 20 కోట్ల రూపాయల బడ్జెట్ , పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ద్వారా రోగుల సహాయకులకు నిర్మించ తలపెట్టిన విశ్రాంతి భవనం , అనస్తీషియా వర్క్ స్టేషన్ల ఏర్పాటు , రోస్టర్ పాయింట్ ల ప్రకారం చేస్తున్న నియామకాల విషయాలు నివేదిక రూపంలో సమర్పించవలసిందిగా ఆసుపత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ని ఆదేశించారు. సర్వజన ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు సర్వ జన ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తున్న వెహికల్ పార్కింగ్ , సీసీటీవీ కెమెరాలు , ఆక్సిజన్ సప్లై పైపులు ఏర్పాటు , ఆసుపత్రిలో జంగిల్ క్లియరెన్స్ పనులు , 50 పడకల క్రిటికల్ కేర్ వార్డ్ పనుల గురించి మంత్రికి వివరించారు. రెండు డయాలసిస్ మిషన్లు ఆసుపత్రికి వచ్చాయని , అన్న క్యాంటీన్ పరిశుభ్రంగా సజావుగా నడుస్తున్నదని, ఆర్వో ప్లాంట్లు పనిచేస్తున్నవని, జంతువులు రాకుండా సరైన చర్యలు తీసుకుంటున్నామని మొదలగు విషయాలు మంత్రికి తెలియజేశారు. ఈ సమావేశానికి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ చిట్టి నరసమ్మ , ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, క్యాన్సర్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రకాష్, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్, రఘునాథ్ రెడ్డి, జగదీష్, ప్రదీప్, ఏపీఎంఐడిసి సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్రనాయక్

మైదుకూరు, నవంబర్ 24, (వుదయం ప్రతినిధి) మైదుకూరు మండలం అన్నలూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్ పాల్గొన్నారు.కార్యక్రమంలో జేడీఏ మాట్లాడుతూ రైతును రాజును చేసేందుకు 5 విధానాలతో రాష్ట్ర ప్రభుత్వం వారు కార్యాచరణ అమలు చేపట్టారని అందులో 1. నీటి భద్రత (రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎగరాకు సాధ్యమైనంత వరకు సాగునీటిని అందించే దిశగా ప్రాజెక్టులు చేపడుతున్నామని) 2. డిమాండ్ ఆధారిత పంటలు (మారుతున్న కాలం కొద్ది మనం సాగు చేసే పంటలు కూడా మారాలని రాగులు ,జొన్నలు మరియు కొర్రలు వండి చిరుధాన్యాలకు డిమాండ్ బాగా ఉందని రైతులు వాటి సాగించే దిశలో కూడా ఆలోచించాలని సూచించారు ) 3.అగ్రిటెక్ (టెక్నాలజీ పరంగా ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి వచ్చే సేవలు అందించాలన్న ముఖ్య లక్ష్యంతో రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ పథకంలో భాగంగా యూనిక్ ఐడీలను నమోదు చేశారని ఎవరైనా చేయించుకోని వారు ఉంటే మీ సమీపం లోని రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి చేయించుకోగలరని ఇకనుంచి ప్రభుత్వం వారు చేపట్టే ఏ పథకం అయినా ఈ ఫార్మర్ మినిస్ట్రీ యూనిక్ ఐడి ల ద్వారానే చేస్తారని తెలియజేయడం జరిగింది) 4. ఫుడ్ ప్రాసెసింగ్ (రైతులకు సాగు చేసిన పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలని దీని కోసం ప్రభుత్వం వారు 13 వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఆమోదం కొరకు రెడీగా ఉన్నాయని తెలియజేశారు.5. ప్రభుత్వం నుంచి మద్దతు (ఇందులో భాగంగా రైతులకు పెట్టుబడి సాయంలా అన్నదాత సుఖీభవ



మరియు పీఎం కిసాన్ కింద రెండు విడుదల్లో ఒక్కొక్కరికి 14న 46 లక్షల 86వేల 838 మంది రైతు కుటుంబాలకు మొత్తం 6310 కోట్లు ఇచ్చామని అలాగే ప్రకృతి ద్వారా నష్టపోయిన రైతులకు ఉపశమనంగా ప్రధాన పంటలకు సుమారు 8000 వరకు నష్టపరిహాన్ని ప్రత్యేకంగా పెంచామని అలాగే అప్పటి మార్కెట్ ధరను బట్టి ప్రభుత్వం వారు ఎప్పటికప్పుడుకి తగు చర్యలు తీసుకుంటూ మద్దతు ధర గురించి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ ఎం కృష్ణమూర్తి, మైదుకూరు మండల వ్యవసాయ అధికారి ఈ బాల గంగాధర్ రెడ్డి, మైదుకూరు మండల తహసిల్దార్ మైదుకూరు రాజసింహ నరేంద్ర, సచివాలయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కూటమి కృషి ఎంపీ బస్తిపాటి నాగరాజు




కర్నూలు నవంబర్ 24 వుదయం ప్రతినిధి: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు...ఈ సందర్భంగా రైతుల ఇంటింటికి వెళ్లి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రసెసింగ్, ప్రభుత్వ మద్దతు గురించి వివరించారు... అనంతరం ఎంపీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు...కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేలా అనేక కార్యక్రమాలు చేపడుతూ రైతు ప్రభుత్వంగా మారిందన్నారు...ఈ కార్యక్రమంలో గ్రామం పంచాయతీ సెక్రటరీ గోవర్ధన్, గ్రామం టీడీపీ అధ్యక్షుడు వడ్ల శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## రేపు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

### ఆలయ ఛైర్మన్ పీవీ నారాయణ యాదవ్



చాపాడు, నవంబర్ 24 (వుదయం ప్రతిని): ధి జిల్లాలో ప్రసిద్ధి చెందిన అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో బుధవారం శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్, ఆలయ ఈవో సి.శంకర బాలాజీ పేర్కొన్నారు. సోమవారం వారు ఒక ప్రకటనలో పేర్కొంటూ ఆలయ ప్రాంగణంలో మార్గశిర శుద్ధ షష్టి (సుబ్రహ్మణ్య షష్టి) సందర్భంగా శ్రీ వీరభద్రస్వామి ఆలయ సన్నిధిలో శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కళ్యాణోత్సవంలో పాల్గొనడానికి దంపతులు రావాలని పిలుపునిచ్చారు. స్థానికులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి దేవుని కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు, నవంబర్ 24, (వుదయం ప్రతినిధి): ప్రొద్దుటూరులోని రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం ఆధ్వర్యంలో కొర్రపాడు రోడ్ లోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు రేనాటి సూర్య చంద్రుల సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ వైవీ స్వరూప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తక్కువ కాలమే పోరాటం చేసిన ఎంతో మంది స్ఫూర్తిగా తీసుకొని స్వాతంత్ర ఉద్యమంలో పోరాటం చేశారు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆ రోజుల్లో ఎవరూ సాహసించలేని చూపించలేని ధైర్యాన్ని ప్రదర్శించి భారతీయ స్వాతంత్ర పోరాటంలో ఒక మూర్తి భావించిన సమరయోధుడిగా ఎదిగి స్థిరచ్ఛాయిగా నిలిచారన్నారు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్. టి. డి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శక్తివంతమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదురించి పోరాడిన సమర శంఖం పూరించి తెలుగువారి పౌరుషాన్ని రుచి చూపించిన రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ఆయన కొనియాడారు రేనాటి సూర్య ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్పందన రాంప్రసాద్ రెడ్డి, టిటిడి మాజీ బోర్డు మెంబర్ మారుతి ప్రసాద్, కోట ఓబుల్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, రుక్మానందరెడ్డి, ఏరువా లక్ష్మిరెడ్డి, బద్వేలు నాగమణి రెడ్డి, పద్మా వీరన్న, గురు మోహన్ రెడ్డి, బూతురు వెంకటరామిరెడ్డి, కొండారెడ్డి, కే. మునిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి ఆవాస యోజన

ఆత్మకూరు నవంబరు 24 వుదయం ప్రతినిధిప్రధాన మంత్రి ఆవాస యోజన కింద, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలు మరియు తక్కువ ఆదాయ వర్గాలతో సహ పట్టణ పేదలకు 4 కోట్ల ఇళ్ళు నిర్మించాలని ప్రతిపాదించబడింది.కనుక, తేదీ 25.11.2025దీ లో గా స్వంత స్థలం ఉన్న వారు గానీ, స్వంత స్థలం లేని వారు గానీబీ మరియు బేస్ మెంట్ , లింటల్ లెవెల్ వరకు నిర్మితం అయి గానీ , కాక పోయిన గానీ ఇండ్ల కొరకు ధరఖాస్తు లను సంబంధిత సచివాలయం లో ఇంజనీరింగ్/వెల్ఫేర్ అసిస్టెంట్‌లి వద్ద ధరఖాస్తు చేసుకోవచ్చు.కావున ఇది గమనించి అర్హులైన వారు ధరఖాస్తులు పెట్టించ వచ్చు. సూచనలుజి1. ఇంత వరకు మీ రేషన్ కార్డు లో ఉన్న ఏఒక్కరికి ఇల్లు లేని యడల అప్లై చేసుకోవచ్చు. 2. కుటుంబ సంవత్సర ఆదాయం 18 లక్షలకు మించకూడదు.3. ఇంతకు ముందు అప్లై చేసి ఇల్లు రానివారు, వారి అప్లికేషన్ ప్రియారిటీ స్టేటస్ సచివాలయం లో చేసుకొని, వారి సూచన మేరకు అప్లై చేయగలరు.

# లేబర్ కోడులను రద్దు చేయాలని 26న దేశవ్యాప్త ఆందోళన విజయవంతం చేయండి



కర్నూలు ,నవంబర్ 24 (వుదయం ప్రతినిధి): బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్లను రద్దు చేయాలని, బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి నూతన శ్రమ శక్తి నీతి విధానాన్ని వెనక్కి తీసుకోవాలని,44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పరాదని, రైతాంగ ఉద్యమ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ చెప్పి రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టం చేస్తామని, ఉద్యమంలో మరణించినటువంటి వందలాది మంది రైతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లిస్తామని, అన్యాయంగా రైతులని చంపినటువంటి బిజెపి ఎంపీ కుమారుడుఅజయ్ కుమార్ ని అరెస్టు చేసి చట్టపరంగా శిక్షిస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాల నే ప్రధాన డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాలు కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 26న జరుగు ఆందోళనలు విజయవంతం చేయాలని నేడు కర్నూల్ సిఆర్ భవన్ లో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ము నెప్ప సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి.అంజిబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ప్రపంచ కార్పొరేట్ శక్తుల లాభాల కొరకు బ్రిటిష్ కాలం నుండి భారతదేశం కార్మిక వర్గం త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలమైనటువంటి నాలుగు లేబర్ కోర్లను నవంబర్ 21 వ తేదీ నుండి అమలు చేయాలనిగజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం చాలా దుర్మార్గమైన విషయమని ఇది భారతదేశ చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుందని తక్షణమే లేబరు కోడులను వెనక్కి తీసుకొని 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే ఢిల్లీ సరిహద్దుల్లో ఒకటిన్నర సంవత్సరం పాటు జరిగినటువంటి రైతాంగ ఉద్యమంలో వందల మంది ప్రాణ త్యాగాలు చేసి నా సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి ఈ దేశంలో ఉన్నటువంటి రైతాంగానికి స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తానని రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడని అందుకే ఈనెల 26వ తేదీన కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గ మండల కేంద్రాల్లో కార్మికులు రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కోనుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రైతు సంఘం నాయకులు రామాంజనేయులు, సిపిఐ రైతు సంఘం నాయకులు సురేంద్ర,కృష్ణా నాయక్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎన్ లెనిన్ బాబు, నగర అధ్యక్షులు బి.వెంకటేష్, నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్ , నగర ఉప ప్రధాన కార్యదర్శి టి. రామాంజనేయులు, ఎం.బీసన్న,, సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.విజయ్ సిఐటియు న్యూ సిటీ కార్యదర్శి నరసింహులు.ఆర్టీసీ నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే విద్యా సంవత్సరానికి ఒకేషనల్ కోర్సుల అడ్మిషన్ల పై అవగాహన కార్యక్రమం




కర్నూలు, ,నవంబర్ 24 (వుదయం ప్రతినిధి):కర్నూలు బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో 2026 2027 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఎస్ఏపీ క్యాంపులోని కట్టమంచి రామలింగారెడ్డి మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టమంచి రామలింగారెడ్డి మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ,పదో తరగతి పాసైన తర్వాత విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ విద్య ఎంతో కీలకమైందని, ప్రత్యేకంగా వొకేషనల్ కోర్సులు ఎంచుకుంటే త్వరితంగా ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ మాట్లాడుతూ,వృత్తి విద్యా కోర్సులకు భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఈ కోర్సులు విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని , అందువల్ల విద్యార్థులు తమకు అనుకూలమైన, భవిష్యత్తులో ఉపాధి కలిగించే మంచి కోర్సులు ఎంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ ప్రసన్నకుమార్, విజయశేఖర్, సుజాత, గిరిజారాణి, లక్ష్మి, చిన్న మల్లేశ్వరుడు, ఉల్గోజీ రావు మరియు పాఠశాల పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కూటమి కృషి ఎంపీ బస్తిపాటి నాగరాజు




కర్నూలు ,నవంబర్ 24 (వుదయం ప్రతినిధి): రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిబద్ధతతో కృషి చేస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో జరిగిన 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతుల ఇంటింటికీ వెళ్లి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి అంశాల గురించి వివరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ, గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అయితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేలా అనేక కార్యక్రమాలు చేపడుతూ, రైతు ప్రభుత్వంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ గోవర్ధన్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు వడ్ల శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## నోడల్ అధికారి డాక్టర్ రఘు కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సంచార చికిత్స కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.



కర్నూలు ,నవంబర్ 24 (వుదయం ప్రతినిధి): :కల్లూరు మండలం ఏ. గోకులపాడు గ్రామం లో అనంతరం మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులే రక్తపోటు కారణమని. సరైన ఆహారపు అలవాట్లు. వ్యాయమంతో రక్తపోటు దూరంగా ఆరోగ్యంగా జీవించవచ్చునని అన్నారు. రక్తపోటును ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలన్నారు. రక్తపోటు పెరుగుతే పక్షవాతం గుండెపోటు వచ్చే అవకాశం ఉందన్నారు. మద్యపానం ధూమపానం కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని అన్నారు. ఉప్పు తక్కువగా ఉండే ఆహార పదార్థాలు వినియోగించుకోవాలని. పాలు గుడ్లు పండ్లు పొడి ధాన్యాలు ఆకుకూరలు మొదలైన పోషక విలువలు కలిగిన ఆహారాలు తీసుకోవాలని తెలిపారు. రక్తపోటు నివారణ లక్షణాలు చికిత్స తదితర అంశాలపై అవగాహన కల్పించినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో . సామాజిక ఆరోగ్య అధికారి చందన మగ ఆరోగ్య కార్యకర్త హీరాలల్, ఆశా కార్యకర్తలు మరియు ఖలీల్ పాల్గొన్నారు.

# తండ్రి కోరిక మేరకు కాటన్ విగ్రహం నెలకొల్పిన కొడుకు

కోనసీమ జిల్లా ,నవంబర్ 24 (వుదయం ప్రతినిధి): లక్షలాది రూపాయలు వ్యయంతో కాటన్ దొర విగ్రహాన్ని నెలకొల్పి తల్లిదండ్రుల సంకల్పాన్ని నెరవేర్చిన సామాన్య కుటుంబీకుడు దొడ్డా సత్తిపండుని బాధ్యతా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గిరజాల బాబు ఘనంగా సత్కరించారు. ఆలమూరు మండలం సంధిపూడి గ్రామానికి చెందిన నిరుపేద కూలి వెంకయ్యకు పూర్వం నుంచి కాటన్ విగ్రహాన్ని నెలకొల్పాలనే కోరిక. అది తీరకుండానే ఆయన గతించారు.దీంతో ఆయన కుమారుడు సత్తిపండు డబ్బులు కూడ పెట్టుకుని దాదాపు 5 లక్షల రూపాయలు వ్యయంతో ఊరిలో కాటన్ దొర విగ్రహాన్ని, దానికి ఆనుకొని రైతులు సేదతీరే వేదికను మూడు సెంట్లు స్థలంలో శోభాయ మాన కట్టడాన్ని ఏర్పాటు చేశారు.

# యువత ఆధ్వర్యంలో చందు రెడ్డి జన్మదిన వేడుక

## - రక్తదానం, అన్నదానంతో యూత్ ఆర్భాటం






కావలి, ,నవంబర్ 24 (వుదయం ప్రతినిధి): కావలి వైసీపీ యువనాయకుడు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డికి అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న ఈతముక్కల చంద్రశేఖర్ రెడ్డి అలియాస్ చందు రెడ్డి 25వ జన్మదిన వేడుక సోమవారం ఘనంగా చేపట్టారు. కావలి పట్టణం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఈతముక్కల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి.

ఈ కార్యక్రమం వైకాపా కావలి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు సమాధి చైతన్య యాదవ్, నియోజకవర్గం విద్యార్ధి విభాగం అధ్యక్షుడు పామంజి శ్యామ్ ల ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. కావలి ఏరియా వైద్యశాల లోని రక్తనిధి కేంద్రం వైద్య బృందం, కావలి రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రం వైద్య బృందం వారిచే ఏర్పాటు చేసిన రక్తం సేకరణలో భాగంగా 45 మంది రక్తం దానం చేయడం జరిగింది. అనంతరం పేద ప్రజలకు అన్నదానం చేపట్టారు. ముందుగా చందు రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సందర్భంగా సమాధి చైతన్య యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి లను ఆదర్శంగా తీసుకుని పేదలకు సహాయం చేయాలని, డబ్బును వృధా చేయకుండా సమాజానికి పనికొచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, విజయ్, శ్రీకాంత్ సునీల్ గవాస్కర్ మొదలగు మిత్రబృందంతో, యువకులతో కలిసి రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు అదేవిధంగా హాస్పిటల్ లోనే రోగులకు, పేద ప్రజలకు దాదాపు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, వైకాపా యువజన విభాగ నాయకుడు సమాధి చైతన్య యాదవ్ వారి మిత్ర బృందం మహేష్, శ్రీకాంత్, విజయ్, సునీల్, గవాస్కర్ తదితరులు పాల్గొని దిగ్విజయంగా నిర్వహించారు.

# అర్జీల పరిష్కారంలో వేగం పెంచాలి

- ◆ నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- ◆ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 23 అర్జీలు



కర్నూలు ,నవంబర్ 24 (వుదయం ప్రతినిధి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్‌యస్) లో వస్తున్న అర్జీల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పీజిఆర్‌యస్‌కి 23 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి క్రిష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఇంచార్జీ ఎస్‌ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్‌ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీల్లో కొన్ని.1. జొహరపురం రామ్ నగర్ నందు రహదారి అధ్వానంగా తయారైందని, సిసి రహదారి నిర్మించాలని స్థానికులు కే.చంద్రశేఖర్ అర్జీ ఇచ్చారు.2. రాజా నగర్ నందు పబ్లిక్ తాగునీటి కొళాయి కనెక్షన్ పునరుద్ధరణ చేయాలని స్థానికులు హబీబ్ బాష కోరారు.3. బాలాజీ నగర్ నందు టెండర్ ప్రక్రియ పూర్తి అయిన రహదారి పనులను చేపట్టాలని స్థానికులు అబ్రహాం లింకన్, చంద్రశేఖర్, మధుసూదన్, తదితరులు విన్నవించారు.
4. 27వ వార్డు కృష్ణ నగర్ డ్రైనేజీ కాలువ విస్తరించాలని స్థానికులు లక్ష్మయ్య, అక్బర్ బాష, సుధాకర్ రెడ్డి, తదితరులు కోరారు.5. ముజఫర్ నగర్ నందు సచివాలయాలను ఖాళీ చేసి కమ్యూనిటీ హాల్‌గా వాడుకొనుటకు అవకాశం ఇవ్వాలని సిపిఎం నాయకులు సుధాకర్, లక్ష్మయ్య, తదితరులు విన్నవించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.